# వెలుతురు

తెలుగు దినపత్రిక




**ఇల్లు లేక బాధపడుతున్న నిరుపేదలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఇల్లు అందించడానికి కృషి చేస్తాను**

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

## యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం





**న్యూఢిల్లీ,జూలై11( వెలుతురు):** హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శు క్రవారం నాడు దిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ- యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ- వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని

## టీటీడీలో అన్యమతస్తులకు ఉద్యోగాలెలా ఇస్తారు?



- ప్రభుత్వాలు, పాలకులు మారినా వాళ్లను ఇంకా కొనసాగించడమేంటి?
- టీటీడీలో వెయ్యి మంది అన్యమతస్తులు ఉద్యోగాలు చేస్తుంటే ఏం చేస్తున్నారు?
- మసీదు, చర్చిలల్లో హిందువులకు ఉద్యోగాలిస్తారా?
- తక్షణమే వాళ్లను తొలగించాలి
- ధూపదీప నైవేద్యాలకు నోచుకుని ఆలయాలను, పురాతన దేవాలయాలను టీటీడీ ఆదుకోవాలి
- కరీంనగర్ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించాలి
- ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్
- కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బండి సంజయ్
- బండికి బర్త్ డే శుభాకాంక్షలు తెలిపిన ఉపరాష్ట్రపతి, అమిత్ షా, సీఎంసహా పలువురు ప్రముఖులు

**తిరుపతి వెలుతురు జూలై 11:** తిరుమల తిరుపతి దేవస్థానంలో వెయ్యి మందికిపైగా అన్యమతస్తులకు ఏ విధంగా ఉద్యోగాలిచ్చారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మసీదులు, చర్చిల్లో బొట్టుపెట్టుకునే హిందువులకు ఉద్యోగాలిస్తారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ అనవాయితీని ఎందుకు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే వాళ్లను ఉద్యోగాలనుండి తొలగించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ లో భూమిపూజ చేసిన శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని వెంటనే నిర్మించాలని కోరారు. ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి

## ప్రతి మండలానికి 4-6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు

- ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవో
- ఈనెల 27వ తేదీన అర్హత పరీక్ష
- ఐదు నక్షా గ్రామాల్లో రీసర్వే పూర్తి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ వెలుతురు జూలై 11:** రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసి భూ సమస్యలపై సామాన్యులకు మెరుగైన సేవలందించడానికి వీలుగా గౌరవ

## ప్రశాంతవాతావరణంలో బోనాలు

- ఉజ్జయిని బోనాలపై తలసాని సమీక్ష
- 3న సిఎం రేంవత్ రెడ్డి ప్రత్యేక పూజలు



**హైదరాబాద్,జులై 11( వెలుతురు):** ఆదివారం జరిగే ఉజ్జయిని మహంకాళి బోనాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ మంత్రి,

## బిసి రిజర్వేషన్లతో నీకేం సంబంధం

- నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు
- కవిత ప్రకటనలపై పిసిసి చీఫ్ ఎద్దేవా



**హైదరాబాద్,జులై 11( వెలుతురు):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్

## కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడిగా రాజకీయాలను మొదలుపెట్టింది..!

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, కుల గణన అంశాలలో కాంగ్రెస్ అబాసు పాలయింది..
- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు...



**హైదరాబాద్ వెలుతురు జూలై 11:** కాంగ్రెస్ ప్రభుత్వం హడావిడిగా రాజకీయాలు మొదలుపెట్టిందని, 18 నెలల తర్వాత ఇప్పుడు ఇచ్చిన హామీ గుర్తుకు వచ్చిందని, ప్రస్తుతం బీసీలకు రిజర్వేషన్ల అంశంతో హడావిడి ప్రారంభించిందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కాసం వెంకటేశ్వర్లు మాట్లాడారు.

## కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడి ఉన్నాం

- బీసీలకు రాజకీయ విద్యా ఉద్యోగాలు 42 శాతం రిజర్వేషన్లు...
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ కేబినెట్ లో తీసుకున్న నిర్ణయం పై గాంధీ భవన్ లో సంబరాలు
- టపాసులు పేల్చి శుభాకాంక్షలు చెప్పిన మంత్రి పొన్నం ప్రభాకర్





**హైదరాబాద్ వెలుతురు జూలై 11:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి ఉందని, ఆ దిశలోనే బీసీలకు రాజకీయ విద్యా ఉద్యోగాలు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి గవర్నర్కు పంపడం జరిగిందని రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం రోజున గాంధీ భవన్లో ప్రభుత్వ సలహాదారు కేశవరావు, మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ,మెట్టు సాయికుమార్ లతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశంలో మాట్లాడారు.

## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు

- కేబినేట్ నిర్ణయాలు..అసెంబ్లీ ఆమోదించిన వివరాలు అందచేత
- కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పలతడక
- విమర్శలు గుప్పించిన మాజీమంత్రి



**హైదరాబాద్,జూలై11( వెలుతురు):** కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై

## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

- హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు
- హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పవన్




## అత్యధిక జనాభా మనకో అసెట్

- మానవ వనరులను వినియోగించుకోవాలి
- జనాభా దినోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



**అమరావతి,జూలై11( వెలుతురు):** జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని వ్యాఖ్యానించారు. జనాభా భారం కాదు.. జనమే ఆస్తి.. అదే అతి పెద్ద పెట్టుబడిగా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు .. మొదటి సారి ఆంధ్రప్రదేశ్

(మొదటి పేజీ తరువాయి..)

## యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణిచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ- సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు-ంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ- నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుషీల్ కుమార్కు డిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్విచారణకు కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు- అయన వ్యాఖ్యానించారు.

## ఇల్లు లేక బాధపడుతున్న నిరుపేదలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఇల్లు అందించడానికి కృషి చేస్తాను

**ఆదిలాబాద్ వెలుతురు జూలై 11:**

ఇల్లు లేక బాధపడుతున్న నిరుపేదలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఇల్లు అందించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు, శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని శ్రీరామ్ కాలనీలో ఇంద్రమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేసి.. ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో దాదాపు 4800 మందికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా, పార్టీలకతీతంగా ఎవరైతే పేద వాళ్ళు ఉన్నారో వారికి పథకాలు ఉందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధ్యమైనంత తొందరగా మంజూరైన ఇళ్లను పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ధోని జ్యోతి. జోగు రవి. ప్రశాంత్. నరేష్ రాజేందర్ తదితరులు ఉన్నారు

## బిసి రిజర్వేషన్లతో నీకేం సంబంధం

పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. అయితే బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు కవితకు రాజకీయంగా ఎక్కడా చోటు లేకపోవడంతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేలు చేస్తే కవిత ఎందుకు రంగులు పులుముకుంటుందని ప్రశ్నించారు. కవితకు, భవితకు సంబంధం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను వంచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కేసీఆర్ దని అన్నార. కేసీఆర్ కూతురైన కవిత పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టు-కుందని చెప్పారు. బీసీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నట్టు- చెప్పారు.

## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు

ఆరుసార్లు కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీ-ఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్లు పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీ-ఎంసీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీ-ఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు. సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీనీ కలిశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణానదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. 573 టీ-ఎంసీలు చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానమని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. 00 ఏళ్ల కింద కాకతీయులు, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్ట్‌లని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు కట్టిన ప్రాజెక్ట్‌లను కూడా ఆయన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే...బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. తుమ్మడిహెట్టి నుంచి బ్యారేజ్ మార్పుపై సీఎం రేవంత్‌రెడ్డి కేంద‌ప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో ప్రశ్నించండి. 160 టీ-ఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. రేవంత్ 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ అయినా కట్టించారా.?. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయనిది నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు... 6శాతం నీళ్లను తక్కువగా వాడారని హరీష్‌రావు విమర్శించారు.

## ప్రశాంతవాతావరణంలో బోనాలు

సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. భక్తులు కూడా సహకరించి బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. శుక్రవారం మహంకాళి ఆలయ పరిసరాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. అమ్మవారికి ఒడి బియ్యం పోసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మీడియాతో మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలు మన అందరి పండుగ. గొప్పగా చేసుకుందాం. బోనాల సందర్భంగా ఎంతో చరిత్ర కలిగిన మహంకాళి అమ్మవారి దర్శనం, బోనాలు సమర్పించేందుకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటు-న్నాం. 13న తెల్లవారుమున 3 గంటల నుంచే బోనాలు సమర్పించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు- చేశాం. భక్తులు క్యూ లైన్‌లలో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నాం. శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు- చేయడమే కాకుండా, వివిధ ప్రాంతాల నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పిస్తున్నాం. భక్తులకు తాగునీరు అందించేందుకు జీహెచ్ఎంసీ వాటర్ వర్క్స్ అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారని చెప్పారు. ఉజ్జయిని మహంకాళి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. బోనాల ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన తలసాని.. మాజీ ఎమ్మెల్యే ప్రసూనతో మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కాసేపు సరదాగా మాట్లాడారు. సికింద్రాబాద్ మహంకాళి బోనాల జాతరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ మహంకాళి ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వాహనదారులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు ట్రాఫిక్ పోలీసులు. ట్రాఫిక్ పోలీసులు సూచించిన మార్గంలోనే వాహనదారులు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు పోలీసులు. జులై 13న సీఎం రేవంత్ రెడ్డి మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వం పక్షాన జిల్లా కలెక్టర్,దేవాదాయ శాఖ,పోలీస్ , జీహెచ్ ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు- చేసిన ప్రజల సహకారం అవసరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తులకు ఏర్పాట్లు- చేశామన్నారు. లష్కర్ బోనాలు చారిత్రాత్మక మైనవని చెప్పారు. ప్రజల మంచికొరకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బోనాల పండగ సందడి కొనసాగుతోంది..రాష్ట్ర వ్యాప్తంగా బోనాల పండుగ వైభవంగా జరుపుకుంటారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో బోనాల పండగ తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా జరుపుకుంటారు. నెలరోజుల పాటు-జరిగే ఈ ఉత్సవాలతో నగరంలో అధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంటు-ంది. గోల్కొండ, లాల్ దర్వాజ, ఉజ్జయిని అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఆదివారం జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలతో పాటు- వైన్స్ లు కూడా క్లోజ్ చేయాలని ఆదేశించారు.

## ప్రతి మండలానికి 4-6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి జీపీవో, ప్రతి మండలానికి భూ విస్తీర్ణాన్ని బట్టి నాలుగు నుంచి ఆరుమంది వరకు లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రిగారు మాట్లాడారు.

ఇందుకు సంబంధించి ఈనెల 27వ తేదీన శిక్షణ పొందిన లైసెన్స్‌డ్ సర్వేయర్లకు తుది పరీక్ష నిర్వహిస్తామని ఆ తర్వాత 28, 29 తేదీల్లో జెఎన్‌టియు ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహిస్తామని, ఆగస్టు 12వ తేదీన ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు. తుది పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్దులకు 40 రోజుల పాటు అప్రెంటిస్ శిక్షణ ఉంటుందని తెలిపారు.

భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపధ్యంలో ఇందుకు అవసరమైన సర్వేయర్లను అందుబాటులోకి తీసుకురావలన్న లక్ష్యంతో లైసెన్స్‌డ్ సర్వేయర్ల కోసం దరఖాస్తులను ఆహ్వానించగా 10 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని ఇందులో తొలివిడతలో 7వేల మందికి 33 కేంద్రాల్లో మే 26వ తేదీనుంచి శిక్షణ ప్రారంభించామని ఈనెల 26తో 50 రోజుల శిక్షణ పూర్తవుతుందని తెలిపారు. మిగిలిన 3వేల మందికి ఆగస్టు 2వ వారం నుంచి శిక్షణ ప్రారంభిస్తామని తెలిపారు.

రెవెన్యూ, సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని సర్వే విభాగం బలోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలుగుతామని దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వేవిభాగాన్ని బలోపేతం చేస్తున్నామని గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు.

రెవెన్యూ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంలో భాగంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవోను నియమిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం విఆర్వో, వి ఆర్ ఎలకు అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో అర్హత పరీక్ష నిర్వహించగా

3554 మంది ఎంపికయ్యారని తెలిపారు. మరోసారి అవకాశం కల్పించాలన్న రెవెన్యూ సంఘాల అభ్యర్ధన మేరకు ఈనెల 27న మరోసారి వీరికి అర్హత పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఐదు నక్షా గ్రామాల్లో రీసర్వే పూర్తి

గత ప్రభుత్వం నక్షా లేని గ్రామాలను గాలికి వదిలేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను 5 గ్రామాలలో ప్రయోగాత్మకంగా రీ సర్వేను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు.

పైలెట్ గ్రామాలైన మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్‌లో 422 ఎకరాలు, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) గ్రామంలో 626 ఎకరాలు, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ లోని 845 ఎకరాలు ,ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురులో 502 ఎకరాలు, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ లో 593 ఎకరాలలో మొత్తం ఐదు గ్రామాలలోని 2988 ఎకరాలలో చిన్న వివాదాలకు తావులేకుండా రైతుల సమక్షంలోనే క్షేత్రస్ధాయిలో భౌతికంగా ఈసర్వే పూర్తిచేయడం జరిగిందన్నారు.

దీని వల్ల భూమి సమాచారం, పారదర్శకత, వివాద పరిష్కారం, భూ యాజమాన్యంలో స్పష్టత వస్తుందని ఫలితంగా రైతులు, గ్రామీణ భూ యజమానులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ సర్వే ఫలితాలను పరిగణనలోకి తీసుకొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు

## కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడి ఉన్నాం

మీడియా సమావేశంలో పొన్నం మాట్లాడిన విశేషాలు...

తెలంగాణ కాంగ్రెస్ రాహుల్ గాంధీ ఆలోచన మేరకు పీసీసీ అధ్యక్షుడు గా రేవంత్ రెడ్డి,కార్యనిర్వహక అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ కామారెడ్డి డిక్లరేషన్ పై తీర్మానం చేశాం

డిసెంబర్ 7 న ఏర్పడిన ప్రభుత్వం

ఫిబ్రవరి 4 ,2024 న శాసన సభలో కుల గణన పై తీర్మానం చేసుకున్నాం

పార్లమెంట్ ఎన్నికల కారణంగా కొంత ఆలస్యం అయింది

ఫిబ్రవరి 4,2025 న శాసన సభలో నివేదిక ఆమోదించుకున్నాం..నిర్ణయం నుండి నివేదిక వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు అంత కలిసి చట్ట రూపంలో శాసనం చేయడం జరిగింది

బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి గవర్నర్ కి పంపడం జరిగింది.

అక్కడి నుండి రాష్ట్రపతి కి పంపడం జరిగింది

బీజేపీ నేతలు ప్రధాన మంత్రి దగ్గరకు తీసుకెళ్లండి..దానిని ఆమోదించండి..

ఢిల్లీ వెళ్లి ముఖ్యమంత్రి తో సహా అందరం కేంద్ర ప్రభుత్వం ను కోరాం..

42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని లక్ష్యంలో డెడికెట్ కమిషన్ ఏర్పాటు చేసుకొని.. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది

బీజేపీ ముఖ్యమంత్రి పదవి బీసీ లకు ఇస్తామని చెప్పి కీలక సమయంలో బీసీ నేత బండి సంజయ్ ను తొలగించరు

నలుగురు పార్లమెంట్ సభ్యులు బీసీ నేతలున్న ,రాజసింగ్ లాంటి వాళ్లు ఉన్న వారిని కాదని వేరే వాళ్ళకి ఇచ్చారు..రాజసింగ్ రాజీనామా ను అందించారు..

బీజేపీ బలహీన వర్గాలకు వ్యతిరేకంగా పని చేస్తుంది..

కేశవరావు తో సహా అందరం రెండు చేతులు జోడించి దండం పెడుతున్నాం..మద్దతు ఇవ్వండి

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ లకు రిజర్వేషన్లు ఇస్తే నోటి కాడి ముద్దను లాకోక్కండి..

మీ పార్టీలో మీకే వ్యతిరేకత తెచ్చుకోకోండి.

కామారెడ్డి డిక్లరేషన్ నుండి 42 శాతం రిజర్వేషన్లు వరకు ఎక్కడ కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గలేదు

మా ఒత్తిడి కి తలొగ్గి కేబినెట్ నిర్ణయం తీసుకుంది

మీ పార్టీలో దయ్యాలు ఉన్నాయని మీరే అన్నారు.. దానిపై మీ పార్టీలో చర్చ చేయండి కానీ బలహీన వర్గాల బిల్లుకు మద్దతు ఇవ్వండి

మా పార్టీలో ముఖ్యమంత్రి రెడ్డి అయితే అధ్యక్షుడు బలహీన వర్గాల బిడ్డ ఉన్నారు..సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

కేశవరావు లాంటి పెద్ద మనిషి గాంధీ భవన్ వచ్చి రెండు చేతులు జోడించి రిజర్వేషన్లు కు మద్దతు ఇవ్వండి తప్పుడు ఆలోచనలతో ముందుకు తీసుకోవద్దు అని వేడుకుంటన్నారు.. ఇప్పటికే పంచాయతీ రాజ్ ఎన్నికలు 18 నెలల ఆలస్యం అయింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో కుల సంఘాల పేరు మీద ,జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పడి తెలంగాణ ఉద్యమంలో ఎలా ఉన్నారో... ఇప్పుడు ఉక్కు కవచం లాగ కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాల నేతలు ,కుల సంఘాల నేతలు ముందుకు పోవాలి

మాకు మార్గదర్శి రాహుల్ గాంధీ, ఈ కార్యక్రమం జరగడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సామాజిక న్యాయం చేయడానికి ముందున్నారు సామాజిక న్యాయానికి చాంపియన్ కాంగ్రెస్ పార్టీ .. రాహుల్ గాంధీ గారి సారధ్యంలో సామాజిక న్యాయం చేయడానికి కుల గణన చేసి ,రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతు ంది..

# కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడిగా రాజకీయాలను మొదలుపెట్టింది..!

మీడియాతో ఆయన మాట్లాడిన విశేషాలు ఏంటంటే... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తవుతోంది. మేము మొదటి నుంచీ చెబుతున్నాం.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నెరవేర్చాలని. అయితే, ఇప్పటివరకు హామీల అమలులో కొంతమేరకు మాత్రమే చేసినట్లు చూపిస్తూ.. పూర్తిస్థాయి అమలు తీరును వదిలేయడం%ొ% ఇదంతా కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి అలవాటుగా మారింది. కొన్ని హామీల అమలును మొదలుపెట్టి మిగతావన్నీ నిర్లక్ష్యం చేయడం కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలవాటైపోయిన వ్యవహారంగా మారిపోయింది. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించి.. “బీసీలను ఉద్ధరిస్తాం, న్యాయం చేస్తాం, ప్రతి బడ్జెట్‌లో రూ.20,000 కోట్లు కేటాయిస్తాం” అంటూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ని ప్రత్యేకంగా ఆహ్వానించి, గొప్ప మాటలు చెప్పారు. అలాగే, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ఘనంగా హామీ ఇచ్చారు. తెలంగాణను దేశానికి ఒక ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, రాజకీయ ప్రయోగశాలగా అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ చర్చల్లోకి తెచ్చింది. ఈ నమ్మకంతో బీసీ వర్గాలన్నీ విశ్వాసపూర్వకంగా ఓటేసి కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అప్పగించాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం గత 18 నెలలుగా స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేస్తూనే వస్తోంది.. బీసీ వర్గీకరణ, కుల గణన అంశాల్లో మేమే ముందు చేస్తున్నామంటూ గొప్పలు చెప్పుకున్నారు. కర్ణాటకలో కులగణన చేసి అబాసుపాలయ్యారు. కాంగ్రెస్ కేంద్ర పార్టీ మళ్లీ కులగణన చేయాలంటూ ఆదేశాలు ఇచ్చేంతవరకు అక్కడ రాజకీయం ఆగలేదు. ప్రజలను నట్టేట ముంచేసారు. ఇప్పుడు తెలంగాణలో కూడా కోర్టు మొట్టికాయలు వేస్తే తప్ప స్థానిక సంస్థల ఎన్నికలు జరుగని పరిస్థితి. హైకోర్టు స్వయంగా సెప్టెంబర్ 30వ తేదీలోపు ఖచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటూ హెచ్చరికగా చెప్పింది. అయినా కూడా రేవంత్ ప్రభుత్వం ఎన్నికల నిర్వహణలో తాత్సారం చేస్తోంది. బీసీలకు సంబంధించిన 42 శాతం రిజర్వేషన్‌ను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖచ్చితంగా అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ మొదటి నుంచే డిమాండ్ చేస్తోంది. ఇప్పుడు కూడా అదే డిమాండ్‌ను పునరుద్ఘాటిస్తోంది. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు ముందే%ొ% ఉదయపూర్ డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ.. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో బీసీలకు కనీసం రెండు అసెంబ్లీ సీట్లు ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి “మాకు గెలుపే ముఖ్యంబీ గెలిచిన తర్వాత నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అమలు చేస్తాం” అని చెప్పింది. అలా బీసీలకు ఇచ్చిన హామీలను తుంచేసి, అసెంబ్లీ అభ్యర్థుల ఎంపికలో కేవలం 34 సీట్లు ఇస్తామని చెప్పి, చివరికి 22 సీట్లకే పరిమితమయ్యారు. అవి కూడా %వీ×వీ% ప్రభావం ఉన్న ప్రాంతాల్లోనే ఇచ్చారు. ఎన్నికల తర్వాత వచ్చిన నామినేటెడ్ పోస్టుల్లో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే వర్గానికి అధికంగా స్థానాలు కేటాయించి, మిగతా బీసీలను నట్టేట ముంచారు. అందుకే కాంగ్రెస్ పార్టీ హామీల అమలు తీరుపై బలమైన అనుమానాలు మనకు కలుగుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే విషయంలో భారతీయ జనతా పార్టీ ఒత్తిడితోనే కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించింది. ఆర్. కృష్ణయ్య ముందుగా కులగణన చేసేటప్పుడు ఇది కేవలం సర్వేలా ఉందని, డెడికేటెడ్ కమిషన్ లేకపోతే ఈ ప్రక్రియకు శాంటిటీ ఉండదని హైకోర్టులో కేసు వేశారు. ఆ కేసు తర్వాతే రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి బీసీ గణన చేపట్టింది. అయితే ఆ గణనలోనూ అనేక తప్పులున్నాయని వివిధ బీసీ కుల సంఘాలు, రాజకీయ పక్షాలు, కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ నాయకులే స్వయంగా ప్రశ్నించారు. ముస్లిం మైనారిటీలను 10 శాతం మేరకు బీసీలలో కలిపి గణన చేశారన్న విషయంపై కూడా బీసీ సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ అంశంపై ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ఎటువంటి స్పష్టత ఇవ్వలేదంటే%ొ% వారి వైఖరిపై మాకు మరింత అనుమానాలు కలుగుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలంటూ నిన్న కేబినెట్ సమావేశంలో చెప్పింది. అయితే ఈ విషయంలో అసెంబ్లీలో చట్టం చేస్తే బాగుండేది. కానీ అసెంబ్లీని ప్రోరోగ్ చేసి, ఆర్డినెన్స్ తీసుకురావడం వల్లే మాకు అనుమానాలు కలుగుతున్నాయి. ఎందుకంటే బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ వైఖరి గతంలోనూ అనుకూలంగా లేకపోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు ఒక్క బీసీని కూడా ముఖ్యమంత్రిగా నియమించలేదు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో చట్టం చేసి రాష్ట్రపతికి పంపామని చెబుతున్నారు. కానీ ఆ తీర్మానంలో 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ఎక్కడా పేర్కొనలేదు. కేంద్ర ప్రభుత్వానికి పంపకుండా నేరుగా రాష్ట్రపతికి పంపడం ద్వారా దాగుడు మూతలు ఆడుతున్నారు. కానీ బయటకు మాత్రం “కేంద్ర ప్రభుత్వమే చట్టం చేయాలి” అంటూ బిజెపి ని విమర్శించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఆర్డినెన్స్‌ను మూడు నెలల కిందటే తీసుకురాగలిగితే, ఇప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యేవి. ప్రజా ప్రతినిధులు పాలనలో ఉండేవారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వేల కోట్ల రూపాయల నిధులు కూడా రాష్ట్రానికి వచ్చేవి. ఇప్పుడు మాత్రం ఆలస్యం వల్ల రాష్ట్రానికి ఆ అవకాశాలు కోల్పోతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈరోజు ఒక్కసారిగా ఆర్డినెన్స్ తీసుకురావడంలో అసలైన ఉద్దేశం ఏంటో ప్రజలకు కూడా అర్థం కాని పరిస్థితి కనిపిస్తోంది. ఎప్పటినుంచో మేము చెబుతున్న విషయం ఇదే. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లకు సంబంధించిన అంశం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశం కాదు. ఇది పూర్తిగా రాష్ట్ర పరిధిలోని అంశం. రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయ దృక్పథంతో చట్టం చేస్తే బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయడం సాధ్యమవుతుంది. అందుకే మేము ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని, రాష్ట్ర ప్రభుత్వం.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే భారతీయ జనతా పార్టీ ఊరుకోదని గట్టిగా హెచ్చరిస్తున్నాం. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు తీసుకొస్తున్న ఆర్డినెన్స్‌ను మేము స్వాగతిస్తున్నాం. కానీ ఈ ఆర్డినెన్స్‌ను ఎలాంటి ఆలస్యం లేకుండా, ఎటువంటి తాత్సారం చేయకుండా, చట్టపరంగా, న్యాయపరంగా ఎటువంటి అడ్డంకులు లేకుండా%ొ% బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బిజెపి డిమాండ్ చేస్తోంది. హైకోర్టు తీర్పు మేరకు వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిందే. సెప్టెంబర్ 30లోపు ఈ ఎన్నికలు పూర్తవ్వాలని మేము బలంగా డిమాండ్ చేస్తున్నాం. అలాగే, ఆర్డినెన్స్ విషయంలో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాం. అన్ని స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేలా చూడాలి. అందులో 42 శాతం రిజర్వేషన్ ఖచ్చితంగా అమలయ్యేలా చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని భారతీయ జనతా పార్టీ కోరుతోంది. రాజాసింగ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసినపుడు ప్రజలకు వివరణ ఇచ్చాం. రాజీనామా అంశం పూర్తిగా కేంద్ర పార్టీ పరిధిలోకి వస్తుంది. రాష్ట్ర పార్టీకి దీనికి సంబంధం లేదు. ఆయన్నుంచి వచ్చిన లేఖను నేరుగా జాతీయ అధ్యక్షుడికి, జాతీయ నాయకత్వానికి పంపించడం జరిగింది. రాజాసింగ్ రాజీనామా విషయంలో కేంద్రం నుంచి పూర్తి వివరాలు రావాల్సి ఉంది కానీ, ప్రాథమిక సమాచారం ప్రకారం రాజీనామా ఆమోదించినట్టు తెలుస్తోంది. రాజాసింగ్ స్వచ్ఛందంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం పూర్తి స్థాయిలో ఆయన వ్యక్తిగతంగా తీసుకున్నదే. ఇది ఏమైనా కేంద్ర పార్టీ నిర్ణయానికి లోబడి ఉంటుంది. జాతీయ పార్టీ నుండి ఏమైనా మార్గదర్శకాలు వస్తే, రాష్ట్ర పార్టీ ఆ దిశగా ముందుకు వెళ్తుంది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంఘాల కృతజ్ఞతలు



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బీసీ సంఘాల నాయకులు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేసిన బీసీ సంఘం నాయకులు
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపిన ఆర్. కృష్ణయ్య, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, బీసీ సంఘం నాయకులు.

**హైదరాబాద్ వెలుతురు జూలై 11:**

# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

**హైదరాబాద్,జులై 11( వెలుతురు):**

విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు- చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందని ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ వివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష.. రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతున్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం‘ అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ- చైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక జనాభా మనకో అసెట్

లో జనాభా దినోత్సవం ఫోకస్ తో జరుగుతోంది.. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. అని గురజాడ అప్పారావు చెప్పారు. దేశమంటే మనుషులు.. కష్టాలు.. సమస్యలు.. పరిష్కారం అన్నీ ఉంటాయి.. గురజాడ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి.. ఇద్దరు పిల్లలు ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అని నేనే చట్టం తీసుకొచ్చా.. కానీ, ఒక్కోసారి పాలసీలు మార్చుకోవాల్సిన పరిస్థితి వస్తుంది.. ఇప్పుడు జనాభా భారం కాదు.. జనమే ఆస్తి అని చంద్రబాబు అన్నారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివృద్ధి కూడా తగ్గిపోతోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్ధకత చేకూరాలని సీఎం అన్నారు. గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ- చేయడానికి అర్హత లేదని గతంలో నేనే చట్టం తీసుకొచ్చా. జనాభా నియంత్రణ కాదు.. జనాభా నిర్వహణ చేయాలి. దీనిపై సూచనలు ఇవ్వాలని కోరుతున్నామంటే అదీ మార్పు. పరిస్థితులకు అనుగుణంగా పాలసీలు మార్చుకోకపోతే చాలా సమస్యలు వస్తాయి. మంచి పాలసీ ఏవిధంగా తేవాలని ఇక్కడ మనం కూర్చొని ఆలోచిస్తున్నాం. ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా 1985 జులై 11న మొదటిసారి ఐరాస ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించింది. గతంలో జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవాళ్లు. ఇప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. జనమే ప్రధాన ఆస్తిగా భావించే రోజులు వచ్చాయి. ప్రత్యుత్పత్తి రేటు- 2.1గా ఉంటే జనాభా పెరుగుదల స్థిరంగా ఉంటు-ంది. మన రాష్ట్రంలో ప్రత్యుత్పత్తి రేటు- 1.8గా ఉంది.. ఇది మెరుగుపడాలని సీఎం అన్నారు. జనాభా తక్కువుంటే అవసరాల నిమిత్తం ఇతర రాష్ట్రాలకి తరలి వెళ్తారు.. జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ స్థానాలు ఉంటాయి.. జనాభా పెరిగితే పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి, అవకాశాలు ఉంటాయి అన్నారు సీఎం చంద్రబాబు.. ఇక, నేనెప్పుడూ మహిళా పక్షపాతిని.. ఆస్తిలో మహిళలకి సమానహక్కు కలిపించి ఎన్టీఆర్ మహిళల పక్షాన నిలబడ్డారు.. జనాభా నిర్వహణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.. త్వరలో జనాభా నిర్వహణపై డ్రాఫ్ట్ పాలసీ తీసుకొస్తామని వెల్లడించారు.. అయితే, మితి మీరిన నియంత్రణ చర్యలు వల్ల చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు చంద్రబాబు.. ఇప్పుడు ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తాం అని చెప్పి 15 వేలు ఇస్తున్నాం అన్నారు.. జనాభా పెరుగుదల కోసం అందరు కృషి చేయాలి.. చైనా జనాభా నియంత్రణ వలన చాలా నష్ట పోయింది.. జనాభా పెరుగుదల కోసం అందరం మాట్లాడాలని సూచించారు. దక్షిణ భారత దేశంలో నియోజక వర్గాల సీట్లు- తగ్గుతాయని ఆందోళన చెందుతున్నాయి.. దానికి కారణం జనాభా నియంత్రణ చర్యలు... ఉమ్మడి కుటు-ంబాలను ప్రోత్సహించే పథకాలు అమలు చేయాలన్నారు సీఎం చంద్రబాబు.. నా తల్లి క-÷-టటె-ల పొయ్యి మీద అన్నం వండి ఇబ్బంది పడింది.. అందుకే నా ఆడపడుచులకు ఉచిత గ్యాస్ సిలిండర్ లు ఇచ్చాను.. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు.. శక్తి సామర్థ్యాల్లో మహిళలలు తక్కువ కాదు.. జనాభా లో 50 శాతం మహిళలు ఉన్నారు.. మహిళలకు గతంలో కూలీ తక్కువగా ఇచ్చే వారు.. ఆర్టీసీ బస్సులో కండక్టర్లు గా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాను అని గుర్తుచేశారు.. ఒకప్పుడు జనాభా నియంత్రణ అన్నాం.. కానీ ఇప్పుడు జనాభా నిర్వహణ అంటు-న్నాం.. తిరిగి ఉమ్మడి కుటుంబాలు రావాలి.. దాని కోసం ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి.. పెద్ద కుటు-ంబాలను ప్రోత్సహించే విధంగా పథకాలు తీసుకువస్తాం.. పాపులేషనే మనకు ఒక పెద్ద ఆస్తి.. జనాభా నే మనకు అతి పెద్ద పెట్టు-బడి.. ఇప్పుడు చాలా దేశాల్లో వయసు మళ్లిన వారే అధికంగా ఉన్నారు.. ఇప్పటి నుంచి భావి తరాల భవిష్యత్ కోసం జనాభా నిర్వహణ కోసం అందరు సహకరించాలి.. మొన్నటి వరకు ఫ్యామిలీ ఎ÷-లానింగ్ కోసం పని చేశాం.. ఇక పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం పని చేయాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు ..

# జూబ్లీహిల్స్ నియోజక వర్గం లో 5.12 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ప్రజా పాలన ప్రభుత్వం లో హైదరాబాద్ లోని అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి పై ప్రణాళిక..
- జూబ్లిహిల్స్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో ముందుంచుతాం.
- ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఆస్వాదించండి, అండగా ఉండండి
- జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్ వెలుతురు జూలై 11:**



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 5.15 కోట్ల రూపాయల తో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రులు పొన్నం ప్రభాకర్,



వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. షేక్ పేట్ వార్డులో 315.90 లక్షల వ్యయం తో చేపట్టనున్న ఫ్లైఓవర్ క్రింద స్పోర్ట్స్ పార్క్ కి, కమ్యూనిటీ డెవలప్మెంట్ , ఫుట్ పాత్ తో పాటు హరిజన బస్తీ వద్ద సి సి రోడ్లు నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఇక వెంగల్ రావు నగర్ వార్డు లో గురుద్వార్ కమాన్ వద్ద 100 .5 లక్షల వ్యయం తో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం యూసఫ్ గూడ వార్డులో రూ.95.75 లక్షల వ్యయం తో కమలాపురి అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ పక్కన చేపట్ట నున్న సీసీ రోడ్ల నిర్మాణలకు శంకుస్థాపన చేశారు.

సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో శుక్రవారం రోజున 5 కోట్ల రూపాయలకు పైగా నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని జూబ్లిహిల్స్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో ముందుంచుతామని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని సమస్యలు తొలగిస్తున్నామన్నాడు. గత 10 సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో బస్తీలు ,కాలనీలు అభివృద్ధి జరగలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహించిన వారిలో వారికి సన్నిహిత ఉన్నవారి నియోజకవర్గాలు మాత్రమే అభివృద్ధి జరిగాయని వివక్షపూర్తితంగా వ్యవహరించారని పేర్కొన్నారు. హైదరాబాద్ ల తాగునీరు ,రోడ్లు ,డ్రైనేజీ సమస్యలు లేకుండా పరిష్కారం చేస్తున్నామని నగరంలో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రత్యేక ప్రణాళికలు వేస్తున్నామన్నారు. నగర ప్రజలు ఎక్కడైనా ప్రజా సమస్యలు ఉంటే స్థానిక అధికారి ,ప్రజా ప్రతినిధుల దృష్టి కి లేదంటే మంత్రుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని,సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో పాటు మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, తమ ప్రభుత్వం ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి అండగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

మంత్రులు వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తాము ఎక్కడికి వెళ్లిన ప్రజలు నాళాలు, సీసీ రోడ్లు, డ్రింకింగ్ వాటర్ సమస్యలను తీర్చమని పబ్లిక్ కోరుతున్నారని ప్రజా సమస్యలన్నింటినీ తీరుస్తామన్నారు.స్థానికంగా ఉన్న సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే స్పెషల్ శాంక్షన్ చేయించి అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కమిషనర్ ఆర్వీ కర్ణన్,కలెక్టర్ దాసరి హరిచందన, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు ,అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించండి

- ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించండి
- టీటీడీ బోర్డు చైర్మన్ నాయుడును కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- సానుకూలంగా స్పందించిన టీటీడీ చైర్మన్
- అతి త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ

**తిరుపతి వెలుతురు జూలై 11:**



కరీంనగర్ లో టీటీడీ ఆధ్వర్యంలో భూమిపూజ చేసిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్.నాయుడుని కోరారు. శుక్రవారం రోజున బండి సంజయ్ తిరుమలలో టీటీడీ చైర్మన్ నాయుడును కలిశారు. గతంలోనూ బండి సంజయ్ టీటీడీ చైర్మన్ ను కలిసి ఈ అంశాన్ని ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మళ్లీ కరీంనగర్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన నిర్మాణ అంశాన్ని లేవనెత్తారు. భూమిపూజకే పరిమితమయ్యారని, ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని వివరించారు. కరీంనగర్ లో శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం కోసం లక్షలాది మంది భక్తులు ఎదురు చూస్తున్నారని, వారి ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. దీంతోపాటు హుజూరాబాద్ నియోజకవర్గంలోని పురాతన ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాల చరిత్రను బండి సంజయ్ వివరించారు. నిధుల్లేక ఈ చారిత్రక ఆలయాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీటీడీ ఆధ్వర్యంలో ఆయా ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి సమగ్ర అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. తక్షణమే టీటీడీ తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన టీటీడీ చైర్మన్ నాయుడు అతి త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### టీటీడీలో అన్యమతస్తులకు
## ఉద్యోగాలెలా ఇస్తారు?



చేయాలన్నారు. పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం రోజున కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వచ్చిన బండి సంజయ్ కుమార్ శ్రీవారిని దర్శించుకున్నారు. బండి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఉపరాష్ట్రపతి జగదీశ్ ధన్కడ్, హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపారు. అమిత్ షా కొద్దిసేపటి క్రితం బండి సంజయ్ కు ఫోన్ చేసి బర్త్ డే విషేశ్ తెలిపారు. మరోవైపు శ్రీవారిని దర్శించుకున్న అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే.... శుక్రవారం రోజున జన్మదినం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలి. ప్రశాంత వాతావరణంలో జీవించాలి. ఈ దేశం కోసం, సనాతన ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా ఉంటూ చేదోడు వాదోడుగా ఉండాలి. శక్తివంతమైన భారత్ నిర్మాణం కోసం, దేశాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం అహర్నిశలు పనిచేస్తున్న ప్రధాని మోదీకి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించేలా శక్తి సామర్థ్యాలు కల్పించాలని స్వామి వారిని వేడుకున్నా.

తెలుగు రాష్ట్రాల్లో కనీసం ధూపదీప నైవేద్యాలకు నోచుకోని దేవాలయాలను, అభివృద్ధికి నోచుకోని పురాతన దేవాలయాలను గుర్తించి టీటీడీ నిధులను కేటాయించి యుద్ధ ప్రాతిపదికన ప్రణాళిక రూపొందించి అభివృద్ధి చేయాలని కోరుతున్నా. కరీంనగర్ లో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. వెంటనే నిర్మించాలి. ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి.

హిందువుల ఆస్తి తిరుమల. విదేశీయులు, అన్యమతస్తులు స్వామివారిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ తప్పనిసరి. దురదృష్టమేమిటంటే టీటీడీలో వెయ్యి మందికిపైగా ఇతర మతస్తులు ఉద్యోగాలు చేస్తున్నారు. వారికి హిందు మతంపై, దేవుడిపై నమ్మకం లేదు. అట్లాంటోళ్లకు ఉద్యోగాలివ్వమేంటి? వాళ్లను కొనసాగించడమేంటి? ఇట్లాంటి పద్దతి మంచిది కాదు. ఇతర మతస్తులు టీటీడీలో పనిచేస్తున్నందున ఆచార వ్యవహారాల్లో తేడా వస్తోంది. స్వామివారిపై నమ్మకంలేని వ్యక్తులకు జీతాలిచ్చి ఎందుకు పోషిస్తున్నారు. హిందువులంతా దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఎప్పుడో వాళ్లను నియమించారని చెప్పి తప్పించుకోవడం సరికాదు. తక్షణమే వాళ్లను తొలగించాలి. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న వాళ్లను కొనసాగించడం కరెక్ట్ కాదు. ఓటు బ్యాంకు రాజకీయాలు సరికాదు. ఇది హిందువుల ఆస్తి. నేనడుగుతున్నా. మసీదులు, చర్చిల్లో బొట్టుపెట్టుకుని హిందువులు వెళితే ఉద్యోగాలిస్తారా? ఇవ్వరు కదా? అట్లాంటప్పుడు టీటీడీలో అన్యమతస్తులకు ఉద్యోగాలెలా ఇస్తారు? ప్రభుత్వాలు, పాలకులు మారినా ఇంకా ఈ ఆనవాయితీని కొనసాగించడం మంచి పద్దతి కాదు. తక్షణమే వాళ్లను తొలగించాలని కోరుతున్నా.

# మాదంతా టీమ్ వర్క్

**- అంతా కలసి ముందుకు సాగుతున్నాం: భట్టి**

**న్యూఢిల్లీ,జులై 11( వెలుతురు):**

తెలంగాణలో సమర్థంగా ప్రభుత్వ పనితీరు ఉందని, పథకాల అమలు సాగుతోందని తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సిఎం రేవంత్ సహా మంత్రులంతా టీమ్ వర్క్ చేస్తున్నారని అన్నారు. కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ అంటూ ఏమీ లేదని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసి టీం వర్క్ చేస్తున్నామని చెప్పారు. దిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి నేతల మాటలు మితిమీరి పోయాయి. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు.. జనాల్లోకి వెళ్లడం లేదు. రూ. రెండు లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది మా ప్రభుత్వ విధాన నిర్ణయం. రేషన్‌కార్డు ఆధారంగానే రుణమాఫీ చేశాం. సన్నం బియ్యం సక్సెస్ అయ్యింది. గతంలా పక్కదారి పట్టడం లేదు. ఉచిత బస్సుకు మహిళల నుంచి మంచి స్పందన ఉంది.

మరో 3వేల బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఫోర్త్ సిటీ- పనులు జరుగుతున్నాయి.

మూసీ సుందరీకరణ ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తవుతుంది. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ జరిగి తీరుతుంది. దీనికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తుంది. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశం లేదు. సిగాచీ ప్రమాదంపై విచారణకు ఆదేశించాం. ఇటీ-వల జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ తీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు‘ అని భట్టి విక్రమార్క తెలిపారు.

వెలుతురు EDITORIAL https://epaper.velthuru.com

## సంపాదకీయం..

# మానవ వనరుల వినియోగంలో వైఫల్యం !

జనాభా పెరుగుదల అన్నది అభివృద్ధికి సూచిక కానేకాదు. జనాభా వల్ల వనరులు తగ్గుతాయి. ఆర్థిక భారం పడుతుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో జనాభా వల్ల ఖజానాపై అత్యధిక భారం పడుతుంది. ఎందుకంటే వీరందరికి పెన్షన్లు ఇవ్వాలి.కిలోరూపాయి బియ్యం పథకం అమలు చేయాలి. ఇంట్లో ఎందరు ఉంటే అంతమందికి బియ్యం ఇవ్వాలి. ఎందరుంటే అంతమందికి పెన్షన్లు ఇవ్వాలి. వీరుమాత్రం దర్జాగా ప్రభుత్వ పథకాలతో కాలక్షేపం చేస్తూ బలాదూర్‌గా తిరుగుతున్నారు. ఇప్పటికే ఏ రంగంలోనయినా కూలీల కొరత తీవ్రంగా ఉంది. జనాభా ఉన్నాకూలీలు దొరకని దేశం ఒక్క భారత్ మాత్రమే అయివుంటుంది. జనాభాను ఉపయోగించి వస్తూత్పత్తి చేసి, ఎగుమతులు చేయడం ద్వారా పటిష్ట ఆర్థిక విధానాలు అమలు చేసే ప్రణాళికలు భారత దేశంలోని ప్రభుత్వాల వద్ద లేవు. చైనాలాంటి దేశాలు అధిక జనాభాను కూడా ఆర్థిక ఉత్పత్తికి కేంద్రాలుగా ఉపయోగించుకుంటున్నాయి. ప్రజలందరికి పని కల్పించి, వారితో వస్తూత్పత్తిని ప్రోత్సహిస్తున్నారు. దాంతో విదేశాలకు ఎగుమతులు పెంచి ఆర్థికంగా బలపడుతున్నారు. కానీ భారత్‌లో అది సాధ్యం కావడం లేదు. ఇప్పటికే వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. పనులు చేసేందుకు ఎవ్వరూ ముందుకురావడంలేదు. పనిచేయకున్నా పస్తులుండే పరిస్థితులు లేవు. ఎందుకంటే ప్రభుత్వం ఏదోరకంగా ఏదో ఒక పథకంతో ఆదుకుంటోంది. లేదా రాజకీయ పార్టీల జెండాలు మోస్తే వారే మందు, బిర్యానీలు సరఫరా చేస్తుంటారు. ఇలా మానవవనరులను వృధా చేసుకుంటున్న ఏకైక దేశం భారత్ మాత్రమేనని చెప్పడంలో వెనకాడాల్సిన పనిలేదు. దీనికంతటికీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణం. ఉచిత పథకాలతో ప్రజలను సోమరులుగా తయారు చేస్తున్నారు. అందువల్ల వారు పనిచయదానికి ఇష్టపడడం లేదు. ప్రభుత్వ పథకాలు ఏవేవి వస్తున్నాయో లెక్కలు కట్టి మరీ రాబట్టు కుంటున్నారు. దీంతో వారు కాయకష్టం చేయడానికి ఇష్టపడడం లేదు. భారతదేశంలో 140 కోట్ల జనాభా ఉన్నా ప్రతిరంగంలోనూ కార్మికుల కొరత ఉంది. అందరూ వైట్ కాలర్జాబ్‌లే చేయాలనుకుంటున్నారు. స్వయం ఉపాధి రంగాలపై శ్రద్ద చూపడం లేదు. ఆయా రంగాలకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానాలు ఉండడం లేదు. ఉదాహరణకు కోళ్ల పెంపకానికి డిమాండ్ ఉంది. అలాగే పాడిపరిశ్రమకునిత్యం డిమాండ్ ఉంది. గొర్రెలు, చేపల పెంపకానికి కూడా డిమాండం ఉంది. ఈ రంగాల్లో స్వయం సమృద్ధితో ఉపాధి పొందవచ్చు. కానీ యువత అందుకు సిద్దంగా లేదు. ఈ క్రమంలో జనాభా పెరగాలని రష్యా లాంటి దేశాలు ఆరాటపడు తున్నాయి. భారత్ లాంటి దేశాలు వద్దు బాబోయం అంటున్నాయి. కొన్ని దేశాలు ఇప్పటికే అధిక జనాభాతో సతమతమవుతూ..జనాభా నియంత్రణ చర్యలు పాటిస్తున్నాయి. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణను కఠినంగా అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు ఆ నిబంధనను సడలిస్తున్నాయి. భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల పరిస్థితులు కూడా ఇలాగే ఉన్నాయి. జనాభా పెరగాలని ఎపి సిఎం చంద్రబాబు లాంటి వారు కోరుకుంటున్నారు. యూపీ, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ఇప్పటికీ జనాభా నియంత్రణకు ప్రాధాన్యమిస్తుండగా, దక్షిణాదికి చెందిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు జనాభా పెరుగుదలను ప్రోత్సహించే దిశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో జనాభా అనేది ప్రధాన సమస్య కాదని, ప్రభుత్వాల వద్ద సరైన ప్రణాళికలు లేకపోవడమే అసలు కారణమని తెలుస్తున్నది. జనాభా పెరగాలంటున్న చంద్రబాబు లాంటి వారివద్ద సరైన ప్రణాళికలు లేవు. ఉన్న జనాభాను ఎలా వినియోగిం చుకోవాలో తెలియదు. ఇప్పటికే ఖజానా భారంగా మారినా ఊరూరా పెన్షన్ల పంపిణీని జాతరలా కొనసాగి స్తున్నారు. ఇదంతా కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేస్తున్నదే తప్ప మరోటి కాదు. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకొని, సరైన ప్రణాళికలతో జనాభాను వినియోగించుకుంటే దేశంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు. వస్తూత్పత్తిని పెంచవచ్చు. వ్యవసాయక దేశమైన భారత్‌లో తిండిగింజలను పండించవచ్చు. వనరులను ఉపయోగించుకుని వ్యవసాయంలో ఆర్థిక విప్లవం తీసుకుని రావచ్చు. కానీ ఇలా ఆలోచన చేసే నేతలు దేశంలో లేరు.140 కోట్ల జనాభాతో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానంలో ఉండగా, చైనా రెండో స్థానంలో ఉన్నది. జనాభా పెరుగుదల సమస్యలు దేశాల ఆర్థిక, సామాజిక, పర్యావరణంపై ఆధారపడి ఉంటాయి. సరైన ప్రణాళిక లేనప్పుడు జనాభా పెరుగుదల ఒత్తిడిని సృష్టిస్తుంది. వనరులను దెబ్బతీస్తుంది. పర్యావరణ విధ్వంసానికి కారణం అవుతుంది. అయితే సమర్థవంత మైన విధానాలతో ఈ సవాళ్లను అధిగమించవచ్చు. జనాభాను ఉపయోగించుకోవడం అన్నది నేతల సమర్థతకు పరీక్ష లాంటిది. అధిక జనాభా ఉన్నా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో అభివృద్ధిపథంలో దూసుకు పోతున్నాయి. అందుకు చైనా మన కళ్లముందు కనిపిస్తున్న ఉదాహరణ. అధిక జనసాంద్రత ఉన్నప్పటికీ సింగపూర్ సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించింది. ప్రపంచంలో జనసాంద్రత పరంగా సింగపూర్ మూడో స్థానంలో ఉంది. ఈ దేశ వైశాల్యం 719.9 చదరపు కిలోమీటర్లు కాగా, చదరపు కిలోమీటర్‌కు 8,595 మంది నివసిస్తున్నారు. అధిక ఆర్థిక వృద్ధి, అత్యుత్తమ గృహనిర్మాణం, ఆరోగ్య సేవలతో ప్రపంచంలోనే ఈ దేశం అగ్రగామిగా ఉంది. జనసాంద్రత పరంగా చైనా ప్రపంచవ్యాప్తంగా 83వ స్థానంలో ఉంది. 1980 నుంచి 2015 వరకు చైనా వన్ చైల్డ్ పాలసీని అమలు చేసి, దాదాపు 40 కోట్ల జనాభాను నియంత్రించింది. ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన ఆ దేశం జనాభా వనరులను సమర్థవంతం గా ఉపయోగించింది. ఫలితంగా చైనా రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగింది. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే భారతదేశంలో 35 ఏళ్లలోపు యువ జనాభా 65 శాతం ఉంది. ఈ జనాభాను పనివిధానంలోకి మారిస్తే అద్భుతాలు సాధించవచ్చు. ఇది సరైన ప్రణాళికతో ఆర్థిక వృద్ధికి దోహదపడు తుంది. ఎగుమతి ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చవచ్చు. అయితే ఇప్పటి వరకు ఏ రాష్ట్రం లేదా కేంద్రం ఇలాంటి ఆలోచనలు చేయలేదు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధానం కనుక అటువైపే ప్రణాళికలు ఉంటున్నాయి. ఈ దుస్థితి పోవాలంటే జనాభాను తగ్గించుకోక తప్పదు.

# ప్రజాపాలనలో ప్రజల వద్దకు అధికారులు పోలేరా..?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయ్యాయి. రాష్ట్ర ఏర్పాటు సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆశలు, కలలు వేరు. కానీ వాస్తవిక పాలన మరోలా ఉంది. పాలనా వ్యవస్థ ప్రజలకు అందుబాటులో ఉండాలని భావించి కొత్త జిల్లా కేంద్రాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు ఏర్పాటు చేశారు. కానీ అసలు లక్ష్యం అయిన ప్రజల సమస్యలు



తెలుసుకోవడం, వాటిని పరిష్కరించడం అనే ప్రధాన అంశం మాత్రం అధికార యంత్రాంగానికి మరచిపోయిన పని అయింది.ఇప్పటి పరిపాలన వ్యవస్థలో అనేక మంది తహసీల్దార్లు, ఆర్డీవోలు, కలెక్టర్లు వాస్తవంగా ప్రజల అవసరాలను ఎదుర్కొనాల్సిన బాధ్యతలు ఉన్నప్పటికీ, వారు కార్యాలయాల్లోనే పరిమితం అవుతూ ప్రజలకు అందుబాటులో లేకపోవడం గమనార్హం. ప్రజా సమస్యలు తెలుసుకోవాలంటే తాము గ్రామాల్లోకి, బస్తీల్లోకి వెళ్లి పరిశీలించాల్సిన అవసరం ఉంది. కానీ చాలా మంది అధికారులు ఫీల్డ్ విసిట్‌లు చేయకుండా, ఎయిర్ కండీషన్ గదుల్లోంచే పరిపాలన నిర్వహిస్తున్న పరిస్థితి ఏర్పడింది.తహసీల్దార్ స్థాయి నుంచీ కలెక్టర్ స్థాయి వరకు ఉన్న అధికారులలో కొందరు తప్ప మిగతావారంతా దాదాపు ఆఫీసులో పనులకే పరిమితం అవుతున్నారు. ఫలితంగా గ్రామాల్లో భూమి సమస్యలు, రేషన్ కార్డుల తడబాటు, సంక్షేమ పథకాల అమలులో తలెత్తుతున్న లోపాలు అధికారుల దృష్టికి రాకుండానే ఉంటున్నాయి. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినా, వాటిని కేవలం ఫైల్ నిప్పులు పేర్చే స్థాయిలో పరిష్కరించే ప్రయత్నమే జరుగుతోంది.

ఇతరంగా చూస్తే, ప్రజలపై ప్రత్యక్ష నిఘా లేకపోవడం వల్ల స్థానిక అధికారులు, విలేజ్ సెక్రటరీలు, రెవెన్యూ సిబ్బంది తాము అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. అవినీతి పెరుగుతోంది. పై స్థాయి అధికారులు ప్రజల మధ్యకి వస్తేనే అటువంటి లోపాలు వెలుగులోకి వస్తాయి. కానీ అధికారులు తమ భద్రత, కార్యాచరణలు, "ప్రోటోకాల్"ల పేరిట బయటకు వెళ్లడం మానేయడం వల్ల ప్రజాస్వామ్య సంబంధ పరిపాలన దెబ్బతింటోంది. పదవుల్లో ఉండే ప్రతి అధికారికి ప్రజల పట్ల నైతిక బాధ్యత ఉంటుంది. కార్యాలయంలో కూర్చొని కాకుండా, వారంలో కనీసం రెండు రోజులు గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలు స్వయంగా విన్నప్పుడే పరిపాలనలో నైతిక బలం ఏర్పడుతుంది. ప్రజలపై నేరుగా గమనిక పెడితేనే అర్థవంతమైన పాలన సాధ్యమవుతుంది. అధికారులు ఆఫీసుల్లో నుంచే పరిమితమైతే, పాలన అర్థాంతరంగా మారుతుంది.

అధికారాల కొరత, స్టాఫ్ లేమి అనేది గ్రామీణ పాలనలో ఒక పెద్ద సమస్యగా మారుతోంది. ముఖ్యంగా రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల వల్ల ప్రజలకు అవసరమైన సేవలు ఆలస్యమవుతున్నాయి. పటేల్స్, వెఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులు లేకపోవడం వల్ల నిత్య సేవలు నిలిచిపోతున్నాయి. వ్యవసాయ శాఖలో వ్యవసాయ అధికారుల కొరత రైతులకు సలహాలు, సహాయం అందే విధానాన్ని తగ్గిస్తోంది. ఈ ఖాళీలు వెంటనే నింపకపోతే, ప్రజల పనులు పెండింగ్ అయ్యి, పాలనపై నమ్మకం తక్కువవుతుంది. ప్రభుత్వం దీన్ని అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

**మన్నారం నాగరాజు**
తెలంగాణ లోక్సత్తా పార్టీ
రాష్ట్ర అధ్యక్షుడు
95508 44433

### గ్రామీణ ప్రజలకు 'డిజిటల్ పాలన' అందుబాటులో ఉందా?

ప్రభుత్వాలు 'డిజిటల్ ఇండియా', 'ఈ-గవర్నెన్స్' వంటి కార్యక్రమాల ద్వారా పౌరులకు సేవలు వేగంగా, పారదర్శకంగా అందించాలన్న ఆశయంతో ముందుకొస్తు న్నాయి. రేషన్, పెన్షన్, విద్య, ఆరోగ్య సేవలు ఇలా అన్నింటికీ సంబంధించి మొబైల్ యాప్‌లు, పోర్టల్స్ అందుబాటులోకి తీసుకువచ్చాయి. కానీ ఇవి నిజంగా గ్రామీణ ప్రజలకు ఉపయోగపడుతున్నాయా? గ్రామాల్లో ఇప్పటికీ అనేక చోట్ల స్థిరమైన విద్యుత్ సరఫరా లేదు. మొబైల్ సిగ్నల్ బలహీనంగా ఉండటం, ఇంటర్నెట్ వేగం తక్కువగా ఉండటం వల్ల, ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి రావడం లేదు. ఒక వృద్ధుడు పెన్షన్ కోసం అప్లై చేయాలన్నా, ఓ మహిళ రేషన్‌లో సమస్యకు ఫిర్యాదు చేయాలన్నా - అంగలార్చాల్సిందే. యాప్ లలో లోడవ్వకపోవడం, OTP రాకపోవడం, CAPTCHA ఫెయిల్ అవ్వడం వంటి సాంకేతిక సమస్యలు సాధారణమే. పైగా, చాలామంది గ్రామస్తులకు యాప్‌లు ఎలా వాడాలో తెలీదు.ఈ నేపథ్యంలో, అధికారులు గ్రామాల్లోకి వచ్చి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినాల్సిన అవసరం ఉంది. కానీ ఇప్పుడు మొబైల్ యాప్ లేదా పోర్టల్ వాడలేకపోయినా, సమస్య ఎక్కడ చెప్పాలో గ్రామస్థులకు స్పష్టత లేదు. అధికారుల డిజిటల్ మాయాజాలం ప్రజలకు పరవశాన్ని కాక, నిరాశను మిగలుస్తోంది. గ్రామీణ ప్రజల డిజిటల్ సౌకర్యాలపై నిజమైన అధ్యయనం లేకుండా, కేవలం గణాంకాల కోసం ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నట్టుగా చూపించడం ప్రమాదకరం.ప్రజలు తమ సమస్యల పరిష్కారాల కోసం అధికార కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే, అక్కడ వారిని ఎదుర్కొనే విధానం మాత్రం నిరాశ కలిగించేలా మారుతోంది. "నాకు టైం లేదు", "ఇది మీ పని కాదు", "దాన్ని ఆన్లైన్‌లో పెడితే చూడండి" వంటి మాటలతో ప్రజలను వెనక్కి నెట్టడం పరిపాటి అయిపోయింది. ఈ ధోరణి ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల నమ్మకాన్ని క్రమంగా తగ్గిస్తోంది. అధికారుల తీరులో ప్రజల పట్ల గౌరవం కాకుండా, అధికారపు అహంకారం నిండిపోయినట్టుగా అనిపిస్తోంది. సమస్యలతో వచ్చిన పౌరులకు సరైన సమాధానం చెప్పకుండా, వారికి ఏకపక్షంగా తలుపులు మూసే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపోటు వలె మారుతోంది. ప్రజల సేవకులుగా ఉండాల్సిన వారు అధికార ధోరణితో ప్రవర్తించడం అసహనానికి దారితీస్తోంది. ఈ పరిస్థితిని మారాల్సిన అవసరం అత్యవసరం.

### సర్పంచ్‌లు, స్థానిక నేతల వినతులు పట్టించుకోకపోవడం:

గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులుగా సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మండల స్థాయి నాయకులు పనిచేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అధికారులకు వినతుల రూపంలో అందజేస్తుంటారు. కానీ చాలా సందర్భాల్లో అధికారులు ఆ వినతులను పట్టించుకోవడం లేదు. ఇది ప్రజాప్రతినిధుల సామర్థ్యాన్ని ప్రశ్నించేలా చేస్తోంది. స్థానికంగా ఉండే సమస్యలు - మంచినీటి కొరత, డ్రైనేజీ సమస్య, రహదారి మరమ్మతులు వంటి వాటికి సత్వర పరిష్కారం లభించకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించే స్థానిక నేతల వినతులను అధికారులు గౌరవించకపోతే ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుంది. అందుకే అధికార యంత్రాంగం స్థానిక ప్రజాప్రతినిధుల ప్రతిపాదనలను సమర్థవంతంగా పరిశీలించి, వాటిపై స్పందించాల్సిన అవసరం ఉంది.

అధికారులు ప్రజల వద్దకు రాకపోవడంతో, గ్రామాలు మరియు పట్టణాల స్థాయిలో నీటి కొరత, డ్రైనేజ్ సమస్యలు, రోడ్ల ఘోర స్థితిగతులు వంటి ప్రాథమిక సమస్యలే కలెక్టర్ దృష్టికి రాకుండా మిగిలిపోతున్నాయి. ఫీల్డ్‌లోకి వెళ్లి ప్రజల అభిప్రాయాలు తెలుసుకునే విధానం లేకపోవడం, మధ్యస్థాధికారుల నివేదికలపై మాత్రమే ఆధారపడటం వల్ల సమస్యలు అసలు రూపంలో తెలియకపోతున్నాయి. దీనివల్ల ప్రజల బతుకు లోపలే ఇబ్బందులు పెరిగిపోతుండగా, పాలన మాత్రం ఫైలులపైనే నడుస్తోంది. ఇకధాన్యం కొనుగోలు కేంద్రాల సమస్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమవుతున్నాయి. రైతులు అనేక కష్టాలతో పండించిన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకొచ్చినా, కొనుగోలు కేంద్రాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు వారి ఆర్థిక పరిస్థితిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా, తడిసిన ధాన్యం తిరస్కరణ: వర్షాల కారణంగా ధాన్యం కొంత మేర తడిసిపోవడం సహజం. కానీ, అధికారులు సడలింపులు లేకుండా కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు మూడో పార్టీ వ్యాపారుల వద్ద కనీస ధరకు తగ్గదానికి విక్రయించాల్సిన పరిస్థితిలో ఉన్నారు. పీఎంఎస్‌సీ (PMC) లేదా వ్యవసాయ మార్కెట్ కార్యాలయాలు ప్రకటించిన మద్దతు ధరలు వాస్తవంగా రైతులకు అందటం లేదు. మిల్లర్లు మానవీయతను పక్కన పెట్టి తమ లాభాల కోసం రైతులను వంచిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద బాధ్యత వహించాల్సిన అధికారులు ఫీల్డ్‌కి రావడం లేదు. దీంతో రైతులు అక్కడ గంటల తరబడి నిలబడాల్సిన, వారి సమస్యలు వినడానికి ఎవరూ లేకపోవడం గమనార్హం.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అధికారులను వెంటనే రంగంలోకి దింపి, తడిసిన ధాన్యంపై సహానుభూతితో నిర్ణయాలు తీసుకోవాలి. మద్దతు ధరలు ఖచ్చితంగా అమలయ్యేలా పర్యవేక్షణ మెరుగుపరచాలి. లేకపోతే రైతుల్లో పెరుగుతున్న అసహనం, నమ్మకం కోల్పోవడం ప్రభుత్వాలే భరించాల్సి ఉంటుంది."స్పందన లేకపోవడం ప్రభుత్వ వ్యవస్థలో సాధారణంగా మారింది. ప్రజలు తమ సమస్యలు తెలియజేశాక వాటిపై తక్షణ చర్యలు తీసుకోవడం కంటే, ఆ ఫిర్యాదులు ఫైళ్లలో నానుతూ అనేక నెలలు గడిచిపోతుండటం ఎక్కువగా కనిపిస్తోంది."

### ఇంకొన్ని తరహాలుగా ఇలా కూడా చెప్పొచ్చు:

"ప్రజలు సమస్యలు చెప్పినా అధికారుల స్పందన లేదు. ఫిర్యాదులు తక్షణం పరిష్కరించాల్సిందిగా ఉన్నా, అవి కార్యాలయాల్లో ఫైళ్ల ఊబిలో కూరుకుపోతున్నాయి. "సమస్యను తెలియజేసిన పౌరునికి పరిష్కారం అందించడానికి యంత్రాంగం ఆలస్యం చేస్తోంది. ఫైళ్ల ఊబిలో ప్రతి ఫిర్యాదు మూలుగుతూ, స్పందన లేక ప్రజలు నిస్సహాయంగా మారుతున్నారు."రెవెన్యూ సమస్యను పంచాయతీకి తిప్పడం, నీటి సమస్యను RWS డిపార్ట్‌మెంట్‌కి పంపించడం వంటి బాధ్యతా దూరంగా ఉండే నైజం పెరుగుతోంది. కొన్ని జిల్లాల్లో కలెక్టర్స్ గ్రామాల్లో నిద్రిస్తూ ప్రజలతో సమావేశాలు జరిపి మాదిరిగా ఉన్నా, రాష్ట్రవ్యాప్తంగా ఇది ప్రామాణికంగా లేదు.

వికాసం నిలిచిపోవడం, గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, మిషన్ భగీరథ పనులు, హౌసింగ్ ప్రాజెక్టులు అధికారులు పరిశీలించకపోవడం వల్ల వాయిదా పడుతున్నాయి. దళితులు, గిరిజనులు, బీసీలు అందించే సమస్యలను ఎవరూ వినడం లేదు. వృద్ధాప్య పెన్షన్, అర్హత కలిగిన పత్రాలు ఉన్నా వారు లబ్ధి పొందలేకపోతున్నారు. సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గ్రామాల నుంచి వలసలు పెరుగుతున్నాయి. ఇది గ్రామీణ నిర్మాణాన్ని నాశనం చేస్తోంది."ఒక్కసారి అధికారులు మా ఊరికి వచ్చి మాకు ఏమవుతున్నదో చూస్తే సరిపోతుంది" అని పలువురు గ్రామస్తులు చెప్పే మాటల్లో గుండె చప్పుడు వినిపిస్తుంది."వీళ్లు ఎన్నికలప్పుడు మాత్రమే వస్తారు. మిగిలిన సమయాల్లో వారి పని మాకు కనపడదు" అనే నిరాశ, విరక్తి ప్రజల్లో పెరిగిపోతోంది.వృద్ధులు, గర్భిణులు, దివ్యాంగులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఇది అధికార యంత్రాంగ వైఫల్యం.గ్రామ దర్శన ప్రోగ్రామ్‌లను బలోపేతం చేయాలి: ప్రతి నెల ఒక్కరోజు అయినా అధికారులు ప్రతి మండలంలో ఒక గ్రామంలో తాత్కాలిక క్యాంప్ నిర్వహించి ప్రజల సమస్యలు అడగాలి.

### జిల్లా కలెక్టర్లకు నిర్దిష్ట టార్గెట్లు:

వారు ఏ గ్రామాలకు వెళ్లారు, ఎన్ని సమస్యలు పరిష్కరించారు అనే వివరాలు త్రైమాసికంగా ప్రజలకు వెల్లడించాలి. ప్రజలు ఇవ్వనున్న ఫిర్యాదులకు 15 రోజుల్లోగా స్పందించాల్సిందే అన్న నియమాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి. అధికారులు స్వయంగా సోషల్ మీడియాలో ప్రజల ఫిర్యాదులను చూచి స్పందించే విధంగా వ్యవస్థలు బలోపేతం చేయాలి.ఒక ప్రజాస్వామ్యంలో అధికారి పదవిలో ఉండడం మానవ సేవకే నిదర్శనం. ప్రజల కష్టాలు, అవసరాలు తెలుసుకొని వాటిని పరిష్కరించడమే అసలైన పబ్లిక్ సర్వీస్. నేరుగా ప్రజలను కలిసే అధికారులే నమ్మకాన్ని కలిగిస్తారు. వారి మాటలకు బలం వస్తుంది. వారు తీసుకునే చర్యలకు ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. ఇక భారతదేశంలో కేరళ రాష్ట్ర పాలన ప్రజల నమ్మకాన్ని పొందిన నమూనా ప్రభుత్వంగా దేశమంతటా పేరు తెచ్చుకుంది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలో అక్కడి పాలనా వ్యవస్థ అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తోంది. సమస్యల పరిష్కారంలో వేగం, ప్రజలతో ప్రత్యక్షంగా సంప్రదించడంలో పాలకుల ప్రాముఖ్యత, అధికారులు తీసుకునే శ్రద్ధ వల్లే ఈ రాష్ట్రం పాలనలో నెంబర్ వన్‌గా నిలిచింది.కేరళలో ఒక వ్యక్తి ప్రభుత్వానికి తన సమస్యను సమాచారం ఇచ్చిన వెంటనే, సంబంధిత శాఖలు దానిని 15 రోజులలోపే పరిష్కరించే విధానాన్ని పాటిస్తున్నాయి. ఇది ప్రజల్లో ప్రభుత్వం మీద నమ్మకాన్ని పెంచుతోంది. ముఖ్యమంత్రి స్వయంగా ప్రజల ఫిర్యాదులను పరిశీలిస్తూ, వారిని నేరుగా కలుస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. ప్రతి జిల్లా కలెక్టర్ కూడా వారంలో ఒక్కసారి ప్రజల కోసం "పబ్లిక్ డే" నిర్వహిస్తూ, ప్రత్యక్షంగా ఫిర్యాదులు స్వీకరిస్తూ వెంటనే చర్యలు తీసుకుంటున్నారు."CM Complaint Cell" వంటి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థలు ద్వారా ప్రజల ఫిర్యాదుల పరిష్కారాన్ని ట్రాక్ చేస్తూ, సమయానికి పరిష్కారం జరిగిందా లేదా అన్నదాని మీద నిరంతరంగా పర్యవేక్షణ ఉంటుంది. ఇది ప్రభుత్వంపై బాధ్యతను పెంచుతుంది. డిజిటల్ టెక్నాలజీని సమర్థంగా వినియోగిస్తూ, గ్రామస్థాయిలో సమస్యలు వేగంగా గుర్తించి, అధికారులు స్పందించేలా వ్యవస్థలు ఏర్పాటయ్యాయి.అలాగే, స్థానిక ప్రభుత్వాలు (పంచాయతీ రాజ్ వ్యవస్థ) కేరళలో బలంగా ఉన్నాయి. వాటికి అధిక అధికారాలు ఇవ్వడం వల్ల గ్రామస్థాయిలోనే సమస్యలుపరిష్కారమవుతున్నాయి. విద్య, ఆరోగ్యం, గ్రామీణ అభివృద్ధి రంగాలలో ఈ పాలనా మోడల్ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. ఇలాంటి ప్రజాకేంద్ర పాలన దేశంలోని ఇతర రాష్ట్రాలకూ మార్గదర్శకంగా నిలుస్తోంది. పాలకుల నిబద్ధత, అధికారుల కట్టుబాటు, పౌరుల పట్ల గౌరవం ఉన్నప్పుడు మాత్రమే ప్రజలు ప్రభుత్వాన్ని విశ్వసిస్తారు. కేరళ అందుకు జీవంత ఉదాహరణ. ఇక తెలంగాణలో ప్రజలు ప్రజా పాలన ఆశిస్తూ 2014లో కొత్త రాష్ట్రాన్ని కోరుకున్నారు. గత పాలకుల సమయంలో రాజకీయ నాయకులు మంత్రులు అధికారులు తమ ఇష్టారాజ్యంగా రాజుల పాలన కొనసాగించారు.కానీ ఇప్పటికీ అధిక సంఖ్యలో గ్రామాలు, మండలాలు అధికారుల స్వయంగా చూడని సమస్యలతో బాధపడుతున్నాయి. ప్రజలకు దగ్గరగా ఉండే విధానాలు, బాధ్యతాయుత పాలన లేకుంటే ప్రజాస్వామ్యమే ఖాళీ నినాదంగా మిగులుతుంది. అధికారులు కార్యాలయాల్లోనే కాకుండా ప్రజల మధ్యకు వెళ్లి, వారి బాధలు తెలుసుకొని, తక్షణమే స్పందించగలగాలి. అప్పుడే నిజమైన ప్రజాపాలన సాధ్యమవుతుంది.

## మూడు సంవత్సరాలు పోరాటం చేసి కబ్జాలో ఉన్న చెరువును కాపాడిన దాసరాజు శ్రీనివాస్ ను అభినందించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్



**మిర్యాలగూడ వెలుతురు జూలై 11:** యువత పట్టుదలతో కృషి చేస్తే సాధించలేనిది ఏమీ లేదని మరోసారి దాసరాజు శ్రీనివాస్ నిరూపించాడని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. మూడు సంవత్సరాలు పోరాటం చేసి ఆక్రమణకు గురైన చెరువును కాపాడిన దాసరాజు శ్రీనివాస్ ను శాలువా కప్పి అభినందించిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ వందలాది మంది రైతుల పంట సాగుకు అనుకూలంగా ఉన్న మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం కానుగ కుంట చెరువు 16 ఎకరాలు ఆక్రమణకు గురికాగా అదే గ్రామానికి చెందినటువంటి శ్రీనివాస్ మూడు సంవత్సరాలుగా 2022 నుంచి దశలవారీగా తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తూనే ఆ తర్వాత లోకాయుక్తకు సమగ్ర వివరాలతో ఫిర్యాదు చేయడంతో చివరకు నీటిపారుదల శాఖ అధికారులు సర్వే చేయగా అది ఆక్రమణ అని తేలడం జరిగిందన్నారు. యువత అన్యాయాన్ని,అక్రమాలను ప్రశ్నించడంలో ముందుండాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సామాజిక సేవ చేయాలని యువతకు లింగంగౌడ్ పిలుపునిచ్చారు.

## బీసీ రిజర్వేషన్లను స్వాగతిస్తున్నాం - జన సమితి



**హైదరాబాద్ వెలుతురు జూలై 11:**
స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ జన సమితి స్వాగతిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ అన్నారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నర్సయ్యతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పల్లె వినయ్ మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం 32 నుంచి 18 శాతానికి రిజర్వేషన్లను తగ్గిస్తే రేవంత్ రెడ్డి సర్కారు ఏకంగా 42 శాతం పెంచడాన్ని హర్శిస్తున్నామని అన్నారు. ఈ రిజర్వేషన్ల అమలు ద్వారా తెలంగాణ ప్రాంతంలో సామాజిక న్యాయం జరుగుతుందని, సామాజిక తెలంగాణ దిశగా కొనసాగడానికి అవకాశం ఉంటుందన్నారు . ఈ రిజర్వేషన్లు అమలు కోసం తెలంగాణ జన సమితి తో పాటు పలు సంఘాలు, బీసీ సంఘాలు అలుపెరగని పోరాటం చేశాయని, ఈ పోరాట ఫలితమే రిజర్వేషన్ల అమలు అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ధారసత్యం, ఆఫీస్ ఇన్చార్జి హనుమంత్ రెడ్డి, నగర నాయకులు హనుమంతు గౌడ్ ,లక్ష్మణ్, జైపాల్ రెడ్డి ,మాణిక్యం ,సురేష్, సుధాకర్, గోవింద్ ,రాజు, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ తీసుకొస్తామన్న రాష్ట్ర కాబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూలై 11:**
రాష్ట్ర కాబినెట్ సమావేశంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించి 2018 లో తీసుకు వచ్చిన పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి ఆర్డినెన్స్ తీసుకొచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాబినేట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే అన్ని రాజకీయ పార్టీలు 42 శాతం రిజర్వేషన్లకు మద్దతు పలకాలని పార్టీలకు అతీతంగా రెండు కోట్ల మంది బీసీల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నట్లు లింగంగౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ ఉన్నారు

## ఫ్రైడే డ్రైడే భాగంగా పాపేస్ట్ హైస్కూల్ అవేర్నెస్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్




**హైదరాబాద్ వెలుతురు జూలై 11:**
ఫ్రైడే Dry day కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లో మీ బాప్టిస్ట్ హై స్కూల్ లో నిర్వహించిన డెంగు అవేర్నెస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, DMC మారుతి దివాకర్ మరియు అసిస్టెంట్ మె ఈ సందర్భంగా విద్యార్థులకు నీళ్లు ఎక్కడ నిల్వ ఉండకుండా ఉండకుండా చూడాలని మీరితే నిలువతోనే దోమలు ఎక్కువ వ్యాపించి డెంగు మలేరియా లాంటి ప్రాణవ్యాపమైన వ్యాధులు వ్యాపిస్తాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటైజేషన్ అంబికా మరియు ఇంచార్జ్ నరేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు మహేష్, సందీప్, శేఖర్, హితేష్, తదితరులు పాల్గొన్నారు

# నిరాహార దీక్షకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ

- **కల్లు గీత వృత్తి లో ప్రమాదానికి గురైన వారికి ఎక్స్గ్రేషియా ఇవ్వాలని జూలై 14న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరాహార దీక్షలు**
- **ఎక్స్గ్రేషియా ఇవ్వడానికి ఇంకెన్నాళ్లు**
- **సిఎం స్వయంగా ఇస్తామని చెప్పి ఏడాది గడిచింది**




**హైదరాబాద్ వెలుతురు జూలై 11:**
కల్లుగీత వృత్తిలో ప్రమాదాలు జరిగిన 710 మందికి 12 కోట్ల 96 లక్షలు ఎక్స్గ్రేషియా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంది కానీ తీవ్ర జాప్యం చేస్తుంది. వీరిలో 130 మంది చనిపోయారు.120 మంది శాశ్వత వికలాంగులయ్యారు.460 మంది వికలాంగులయ్యారు. వీరికి వెంటనే డబ్బులు విడుదల చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిరాహార దీక్షకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్స్గ్రేషియా గురించి అనేకసార్లు అధికారులకు, మంత్రులకు తెలియజేసినప్పటికీ ఎలాంటి స్పందన కనిపించలేదు అన్నారు. 2024 జూలై 14 న లస్కర్ గూడ లో జరిగిన కాటమయ్య రక్షణ కవచం పథకం ప్రారంభ సభలో ఎక్స్గ్రేషియా విషయం సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లగా అదే సభలో వారు ఇప్పుడే ఈ రోజే డబ్బులు విడుదల చేస్తామని చెప్పారు. వారి పక్కనే బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు ఉన్నారు కానీ ఇంతవరకు ఇవ్వలేదు. చెప్పి సంవత్సరం అయినందున అదే రోజు జూలై 14 వ తేదీన (2025) ప్రమాద బాధితులతో అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరాహార దీక్ష చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. మరియు గత ప్రభుత్వ హయాంలో ప్రమాదం జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుండి తక్షణ సహాయం చనిపోయిన వారి కుటుంబాలకు 25,000 , దెబ్బలు తగిలిన వారికి 15,000 చొప్పున 2021 అక్టోబర్ నుండి ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ఈ స్కీం నిలిపివేశారు. 400 కేసులు పెండింగ్ లో ఉన్నాయి. దీనిని కూడా కొనసాగించాలని డిమాండ్ చేశారు. వీటి పరిష్కారం కోసం జరిగే ఈ దీక్షలో బాధితులంతా పాల్గొని ప్రభుత్వానికి కనువిప్పు కలిగించండి. అయినా ప్రభుత్వం ఇవ్వకపోతే చలో అసెంబ్లీ కార్యక్రమం కార్యక్రమానికి సిద్ధం కండి అని వారు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. వెంకట నరసయ్య, హైదరాబాద్ నగర నాయకులు %ా%. రాఘవేంద్ర, పొన్నం రాజయ్య, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి కప్పల లింగం గౌడ్, దొంతి ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నృత్య గురువుల సమస్యలు పరిష్కరించండి




**హైదరాబాద్ వెలుతురు జూలై 11:**
భారతదేశంలో గురువుకి విశేషమైన స్థానం ఉంది సమాజ క్షేమాన్ని కోరే ఉత్తమ గురువులు తాము శ్రమపడి సంపాదించిన జ్ఞానాన్ని అర్హత గల వారికి అందిస్తూ తనతో సమానమైన ఎందరినో శిష్యులను తీర్చిదిద్దుతూ సమాజానికి ఉపకారం చేస్తున్నారు అలాంటి గురువులకు మరేవ్వరూ సాటి లేరు ఏదీ సాటి రాదు ప్రతి గురువు తమ విద్యార్థి ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానానికి చేర్చే బాధ్యతలు స్వీకరించి శాస్త్రీయ,అభ్యుదయ భావ బీజాలు నైతిక విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే విద్యార్థి ఉత్తమ పౌరుడుగా తయారవుతాడు ఆ బాధ్యత గురువులతో పాటు తల్లిదండ్రుల పైన కూడా ఉంది విజయం సాధించాలనే పట్టుదల తోటి వారికి తోడ్పడాలనే ధ్యాస ,దేశభక్తి కలిగిన యువకులను తయారు చేయవలసిన బాధ్యత నేటి ఆధునిక గురువులపై ఉంది నృత్యానికి గురువులుగా నృత్య శిక్షణ ప్రాణంగా తమ నాట్య ప్రతిభా సౌజన్యంతో బాలబాలికల ప్రతిభా పాటవాలను వివిధ వేదికలపై ప్రదర్శిస్తూ నచ్చిన దారిలో వచ్చిన అవార్డు లెన్నో స్వీకరిస్తూ..కళా సాధనలోనే అనందం పొందుతూ... ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నృత్య గురువులు ఎంతో మంది ఉన్నారు వాళ్ళ కళ్ళల్లో కనిపించని కన్నీళ్లున్నాయి సవాలక్ష సమస్యలున్నాయి కలిసి కలగలిసి ఆలోచన చేయడానికి జూలై 15 న నృత్య గురువులను ఆహ్వానిస్తున్నాము పండిత ప్రతిభావంతులైన నృత్య గురువులకు ఉచితంగా వేదికలపై అవకాశం కల్పించాలని వీరికి ఆర్థిక ప్రోత్సాహకం అత్యంత అవసరం ఐక్యంగా కదిలి ప్రభుత్వాలను అడుగటానికి ఇదే అనుకులమైన సమయం అందుకే సమాలోచన సభ మన అభిప్రాయాలు వ్యక్తం చేయటానికి సమావేశం నాట్యమే వృత్తి గా.. జీవించడం అంత సులభమైన విషయమేమీ కాదు అందుకు ఎంతో కృషి నిత్యం జరగాలి ఏళ్ళ తరబడి సాధనలో మునిగితే గాని జీవితములో నాలుగు పద నర్తనలు అబ్బవు భారతీయ నాట్య కళలకున్న బిగువు అంత గొప్పది ఏదైనా నాట్యకళను నేర్చుకోవాలనుకుంటే అందులో పెద్దగా పరిణతి దక్కదు మనసు నిండా కళను ఆహ్వానించుకుంటూ అందుకు తగ్గ సాధన చేస్తేనే... అంతో



ఎంతో ..రాణించగలం అంతటి పట్టుదల నియమ నిబద్ధతగల సాధన ఉద్దండ గురువుల పర్యవేక్షణలో నాట్య కళలు తెలంగాణ లో రాణిస్తున్నారు ఆసక్తి ,అనురక్తి, ఆదరణ పోషణ ,వేదికలు ఇవన్నీ పరిమితంగానే ఉన్నాయి పాలకుల ప్రోత్సాహము తగినట్టుగా లేదు కావ్యేఘ నాటకం రమ్యం కావ్యేషు నాట్యం రమ్యం అన్నట్లుగా రసజ్ఞులను సైతం ఆకట్టుకునే విధంగా లలిత కళల ఉంటున్నాయి పట్టు బిగువుగల నర్తన సాధన బట్టే సాధకుల నాట్య ప్రమాణాలు ఉంటున్నాయి సంగీతం సాహిత్యానికి తగ్గట్టుగా అభినయాన్ని సమపాళ్లల్లో పండిస్తూ దిగువైన చురుకైన పాదముద్రలు నాట్య గణాంకాలకు తగ్గట్టుగా శరీరాభినయం పదపుష్టితో నర్తకి నాట్య ప్రదర్శనలు కళా విమర్శకులు సైతం మనకు జేజేలు పలుకుతున్నాయి పిల్లలు తల్లిదండ్రులు ఈ కళలు నేర్చుకోవడానికి అసక్తి చూపుతున్నారు ప్రజల ఆసక్తి కనుగుణంగా ప్రభుత్వాలు నిరంతరం శిక్షణ శిబిరాలు నిర్వహించాలి ఎప్పుడికప్పుడు వస్తున్న మార్పుల్ని గమనిస్తూ మార్పులు చేర్పులు ఉండాలి మొదట కళాకారులం అని ప్రభుత్వ గుర్తించి ,గుర్తింపు కార్డులు, పింఛన్లు ,ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చెయ్యాలి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, టూరిజానికి సంబంధించిన కళాక్షేత్రాలు ఉచితం ఇవ్వాలి ఇక్కడి కళారూపాలు ఇతర రాష్ట్రాల్లో ప్రదర్శనలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు నృత్య పాఠశాలలకు అద్దె తదితర ఖర్చులు సర్కారు భరించాలి ఇంకా నృత్య గురువుల సమస్యలు చర్చించేందుకు ప్రభుత్వం ముందు రావాలి ఆడి పాడిన గురువులకు మర్యాదలుండాలి అందుకు నృత్య గురుజీలు కల్సి జూలై 15 న ఉదయం 10 గంటల నుండి ప్రారంభమవుతుంది మధ్యాహ్నం భోజనం కూడా ఉంటుంది సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాద్ సకాలంలో తప్పకుండా రాగలరు

**ఆహ్వానించువారు**



భూపతి వెంకటేశ్వర్లు

# ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించిన జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారి హైదరాబాద్

- **దంపతులు కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలి.**
- **కాన్పు, కాన్పుకు మధ్య వ్యవధి పాటించాలి**
- **తాత్కాలిక పద్ధతులపై అవగాహన కల్పించాలి**
- **పురుషుల స్టెరిలైజేషన్ ప్రోత్సహించాలి.**
- **శారీరకంగా, మానసికంగా సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడం ఉత్తమము అని తెలియజేశారు.**
- **డాక్టర్ వెంకటి, జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ, అధికారి, హైదరాబాద్**




**హైదరాబాద్ వెలుతురు జూలై 11:**
శుక్రవారం రోజున ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని కిమ్స్ హాస్పిటల్, సికింద్రాబాద్ ఆడిటోరియంలో ప్రపంచ దినోత్సవ వేడుక జరిగింది. ఈ వేడుకలో కుటుంబ సంక్షేమ , మరియు ఇతర ఆరోగ్య కార్యక్రమాల పై ఉత్తమ సేవలందించిన వైద్యాధికారులకు, సిబ్బందికి అవార్డ్స్ ప్రధానం, మరియు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి పాల్గొని చిన్న కుటుంబం ప్రతి ఒక్క దంపతుల




బాధ్యత అని అందుకోసం శాశ్వత, తాత్కాలిక పద్ధతులు దంపతులుపాటించి ఆరోగ్యకరమైన, సుఖమైన జీవనం సాగించాలని, పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని ఈ సందర్భంగా తెలియజేశారు. హైదరాబాద్ జిల్లాలో మహిళలు విద్య, ఉపాధి, ఉద్యోగము, ఆరోగ్యపరంగా ప్రగతి సాధించడం వలన చిన్న కుటుంబాలపై దృష్టి పెరిగింది. హైదరాబాదు జిల్లాలో సంతాన ఉత్పత్తి రేటు తగ్గినదని తెలియజేశారు. ఆరోగ్య సిబ్బంది హైదరాబాద్ జిల్లాలో కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పిస్తున్నారని తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు జరిగే విధంగా ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు యువతకు కుటుంబ సంక్షేమం, ఆరోగ్య కార్యక్రమాలు, సంతాన సంతానోత్పత్తికి సంబంధించి ఆరోగ్య సమాచారాన్ని అందించేందుకు హైదరాబాద్ జిల్లాలోని వైద్యులు, సిబ్బంది కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో Dr జయమాలిని, అడిషనల్ DM&HO మాట్లాడుతూ విద్యార్థులు, యువత ఆరోగ్యము, సంతాన ఉత్పత్తి విషయాలపట్ల అవగాహన కలిగి ఉండడం ఎంత అవసరము తెలియజేశారు. మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు గృహ సందర్శన చేసి కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులపై అవగాహన కల్పించి వాడే విధంగా సిబ్బంది కృషి చేయాలని తెలియజేశారు. నర్సింగ్ స్టూడెంట్స్ కుటుంబ సంక్షేమ, మరి ఇతర ఆరోగ్య కార్యక్రమాలు , సంతాన ఉత్పత్తి సంబంధించిన విషయాలు తెలుసుకొని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో Dr. తుకారం DMHO , ఖైరతాబాద్, Dr శ్రీధర్, DIO, ప్రోగ్రాం ఆఫీసర్స్, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్, జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు, వైద్యులు, ఒమర్ అలీ గణాంక అధికారి, అంజయ్య గౌడ్, నరసింహ డిప్యూటీ డెమో లు , కృష్ణ కుమార్, ఆంజనేయులు SUO ఆరోగ్య సిబ్బంది ,ఆశా కార్యకర్తలు , కిమ్స్ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు మరియు ఈశ్వరి బాయి కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు ముందస్తు ఏర్పాట్లు చేయాలి

**- కమిషనర్‌కు బీఆర్ఎస్ పార్టీ వినతి.**





**మేడిపల్లి వెలుతురు జూలై 11:**
బోనాల పండుగను పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న దేవాలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున మున్సిపల్ కమిషనర్ గారికి విజ్ఞప్తి చేశారు.ఈ నెల 20వ తేదీన బోనాల పండుగ జరగనున్న నేపథ్యంలో,ప్రజల ఆత్మీయతకు అద్దంపట్టే విధంగా ఆలయాల వద్ద పూల అలంకరణ,రంగుల వెలిగింపులు,విద్యుత్ దీపాలు,శబ్ద వ్యవస్థల ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులు కోరారు.ముఖ్యంగా మహిళలు,భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగలో పాల్గొనే విధంగా ఆలయాల వద్ద పారిశుద్ధ్యం,తాగునీటి సదుపాయాలు,తాత్కాలిక శౌచాలయాలు ఏర్పాటు చేయాలని,దేవాలయాలకు వెళ్లే రహదారులపై గుంతలు పూడ్చి,స్ట్రీట్ లైట్లను పునరుద్ధరించాలంటూ నగర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొల్తూరిమహేష్,దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,లేతకుల మాధవి రఘుపతి రెడ్డితో కలిసి మున్సిపల్ కమీషనర్ త్రిళేశ్వర్ రావుకు వినతిపత్రం అందచేశారు.గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన తీరును గుర్తుచేసిన బీఆర్ఎస్ నాయకులు,ఈ ఏడాది కూడా అదే ఉత్సాహంతో,ప్రజల మనోభావాలకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల,యూత్ అధ్యక్షులు ప్రభు,జావీద్ ఖాన్,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, బాలరాజు, యాసారం శ్రీనివాస్,కోనేటి వెంకట్,పింగళి జోగిరెడ్డి,గడీల జగన్ రెడ్డి,శ్యామల నరసింహ,అశోక్,సతీష్,మల్లం వెంకటేష్ గౌడ్,ఉపేందర్,కిరణ్ నాయక్,శంకర్ రావు,పాశంనరేందర్,కిరణ్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల జోలికొస్తే కఠిన చర్యలు తప్పవు

అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి



**మేడిపల్లి వెలుతురు జూలై:**
ప్రభుత్వ భూముల జోలికొస్తే కఠిన చర్యలుంటాయని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మేడిపల్లి మండలం బోడుప్పల్ లోని సర్వే నంబరు 63 లో గల ప్రభుత్వ భూమి,అసైన్డ్ ల్యాండ్ ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి,కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి,తహసీల్దార్ హసీనా లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ సర్వే నంబరు 63 లో గల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతుందని,ఆక్రమణకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మేడిపల్లి ఎంఆర్ఓను ఆదేశించారు.అదే సర్వే నంబరులో గల అసైన్డ్ ల్యాండ్ ను కూడా అదనపు కలెక్టరు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి సర్వేయర్ భవాని,ఆర్ఐ చంద్రకళ,రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధికి వినతి.



**మేడిపల్లి వెలుతురు జూలై 11:**
వివరాల్లోకి వెళ్తే బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ టు లో సమస్యలపై డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జెన్న రాజు ఆధ్వర్యంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కు దేవేందర్ నగర్ కాలనీ పేస్ టు వాసులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే అధికారులతో మాట్లాడి మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవేందర్ నగర్ కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్,బైరుగొండ భూపాల్,బైరు మధు,బడిక సోములు,కర్రె బీరప్ప, సాయి, నాగరాజు, మాచర్ల రాజు, రాములు, హరిబాబు, సైదులు, రాజేష్, అనిల్, సోమయ్య, ఐలయ్య జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ నిర్మాణాల కూల్చివేత..

**మేడిపల్లి వెలుతురు జూలై 11:**
మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబర్ 63/26 నుండి సర్వేనెంబర్ 63/39 గౌతమ్ నగర్ లో గల ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని మేడిపల్లి తాసిల్దార్ హసీనా ఆదేశాల మేరకు మేడిపల్లి రెవెన్యూ అధికారులు కూల్చివేశారు.



## బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు...

**కరీంనగర్ వెలుతురు జూలై 11:**
బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరీంనగర్లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల ఈద్గా వద్ద కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ మాట్లాడుతూ కార్పొరేటర్ నుండి కేంద్రమంత్రి స్థాయి వరకు బండి సంజయ్ కుమార్ అంచెలంచలుగా ఎదిగారని , ఆయన రాణించిన విధానం ప్రతి ఒక్కరికి మార్గ నిర్దేశనం లాంటిదన్నారు.క్రమశిక్షణ, పట్టుదల తో కరీంనగర్లో పార్టీ బలోపేతం కోసం బండి సంజయ్ కుమార్ అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజల ఆశీస్సులతో రెండు పర్యాయాలు ఎంపీగా గెలుపొంది , నేడు కేంద్రమంత్రి



హోదాలో బండి సంజయ్ పార్లమెంటు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి సమీపర్వేజ్ ,



బషీరోద్దీన్, తాజ్, బల్వీర్ సింగ్ , సాబీర్, సయ్యద్ చిస్తీ , సమీ ఉల్లా అహ్మద్ , సోనూ , ఫసి , ఆమీర్ , మహిళా మోర్చా నాయకురాలు ఫిర్దోస్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్దారులను వికలాంగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

పోషబోయిన మల్లేశం బిఆర్ఎస్ పార్టీ రామన్నపేట మండల అధ్యక్షుడు

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూలై 11**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన మొదటి నెల డిసెంబర్ నుంచే అన్ని రకాల ఆసరాపింఛన్దారులకు 2016 నుండి 4000 వేలు పెంచుతామని,దివ్యాంగులకు ఇచ్చే 4016 పింఛను 6000 పెంచుతామని, ఒక



కుటుంబంలో వృద్ధాప్య పింఛను ఒక్కరికే కాకుండా భార్యా భర్తలకు ఇద్దరికీ ఇస్తామని, అలాగే వివిధ రకాల వ్యాధిగ్రస్తులు అందరికీ పింఛన్లు ఇస్తామని, మాయ మాటలు చెప్పి అబద్ధపు హామీలతో, అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న ఇప్పటివరకు పింఛను పెంచింది లేదు. కొత్త పెన్షన్ సాంక్షన్ ఇచ్చింది. లేదు స్పోసు తప్ప భర్తలు చనిపోయిన మహిళలు నెలలకొద్దీ వితంతు పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారు. అలాగే అన్ని రకాల పింఛన్దారులకు తక్షణమే కొత్త పింఛన్లు సాంక్షన్ చేసి పింఛన్దారులకు ఎన్నికల సమయంలో ఏ హామీలు అయితే ఇచ్చిందో అవన్నీ నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది.




మంచితనానికి నిలువెత్తు రూపం మానవత్వానికి చిరునామా.. సకల జన శ్రేయోభిలాషి ప్రియా మిత్రుడు **యుగంధర్ రెడ్డి** నీవు లేని లోటు మాకెంతో ఎడబాటు నీ జ్ఞాపకాలే మాకిక తీపి గుర్తులు..

**- జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ , రంగారెడ్డి జిల్లా**

# రామన్నపేట ను నియోజకవర్గ కేంద్రం గా ప్రకటించాలి

**- యువజన సంఘాల నాయకుడు జెట్టి శివ ప్రసాద్ యాదవ్.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 11**
దేశ తొలి సార్వత్రిక ఎన్నికల నాటి నుండి 52ఏళ్ల పాటు అసెంబ్లీ నియోజకవర్గంగా కొనసాగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని రామన్నపేట నియోజకవర్గం 2009 నియోజకవర్గాల పునర్విభజనతో రద్దయి చరిత్రలో కలిసిపోయింది. 1952లో తొలిసారిగా అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పడిన రామన్నపేట నియోజకవర్గానికి 2004 వరకు 13 సార్లు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏడుసార్లు, కమ్యూనిస్టులు ఆరుసార్లు విజయం సాధించడం గమనార్హం. 2004 వరకు రామన్నపేట, మోత్కూర్, గుండాల, ఆత్మకూర్(ఎం), వలిగొండ మండలాలతో, నియోజకవర్గంగా ఉన్న రామన్నపేట. 2009లో పునర్విభజనతో నాలుగు ముక్కలై రద్దయ్యింది. వలిగొండ మండలం భువనగిరి నియోజకవర్గంలో, రామన్నపేట నకిరేకల్ (ఎస్సీ) నియోజకవర్గంలో, మోత్కూర్ తుంగతుర్తి (ఎస్సీ)లో, గుండాల, ఆత్మకూర్ (ఎం)లు ఆలేరు (జనరల్) నియోజకవర్గంలో కలువడంతో, కనుమరుగైన రామన్నపేట కేంద్రం తాలుకాగా, మున్సిపాల్టీగా, గ్రేడ్-1పంచాయతీగా, మండల కేంద్రంగా ప్రస్థానం సాగించింది. కాబట్టి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సదుపాయాలు ఉన్న రామన్నపేట నియోజకవర్గ కేంద్రం గా ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. చేయని యెడల రామన్నపేట లోని సబ్బండ వర్గాల ఆధ్వర్యంలో ఉవ్వెత్తున ఉద్యమాలు చేసి యువకులను ఉద్యోగులను మేధావులను అందరిని ఏకం చేసి తెలంగాణ కోసం ఏ విధంగా ఐతే ఉద్యమం చేసామో, అంతకు రెట్టింపు ఉత్సహం తో ,రామన్నపేట గడ్డ పై ఉద్యమాలు చేస్తాం అని తెలియజేసారు.



## కొత్తగా ఎంపీడీవోగా ఏ. రాములు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 11**

# ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజా రక్షణకు ముందస్తు చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 11**
ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల రక్షణకు ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున ప్రజల సౌకర్యార్థం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాలు సంభవించినప్పుడు ఏర్పడే వరదలు, విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేందుకు, ఆస్తులు నష్టపోకుండా సత్వరమే సేవలు అందించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వరదలు, విపత్తులు సంభవించినప్పుడు సహాయం కోసం ప్రజలు కంట్రోల్ రూమ్ నం.08736- 250501 లో సంప్రదించవచ్చని, విద్యుత్ బిల్లులకు సంబంధించిన సమస్యలు సైతం వినియోగదారులు ఈ నెంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. విద్యుత్ బిల్లుకు సంబంధించిన డాక్యుమెంట్లను వాట్సాప్ నం.9492120078 కు పంపించాలని తెలిపారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా అధికార యంత్రాంగం ఎల్లప్పుడు అందుబాటులో ఉండి అవసరమైన సేవలు అందిస్తుందని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.

# నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి శిక్షణ

- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 11**
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ వారి ద్వారా స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు ఉచితంగా అందించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. ఎకౌంట్స్ అసిస్టెంట్ (ట్యాలీ)లో బి.కామ్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మూడున్నర నెలలు, గ్రాఫిక్ డిజైనింగ్ / డి.టి.పి.లో, కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్లో ఇంటర్మీడియట్ ఉ త్తీర్ణులైన వారికి మూడున్నర నెలలు, ఆటో మొబైల్ - 2, 3 వీలర్ సర్వీసింగ్లో 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి మూడున్నర నెలలు, ఎలక్ట్రిషియన్ (డొమెస్టిక్)లో 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి 4 నెలలు, సోలార్ సిస్టమ్ ఇన్స్టలేషన్-సర్వీస్ లో ఐ.టి.ఐ./ఇంటర్ ఉత్తీర్ణులైన వారికి 4 నెలలు, ఎలక్ట్రిషియన్ (డొమెస్టిక్) %ు% సోలార్ సిస్టమ్ ఇన్స్టలేషన్-సర్వీస్ లో ఐ.టి.ఐ./డిప్లొమా ఉత్తీర్ణులైన వారికి 6 నెలలు, కంప్యూటర్ హార్డ్వేర్, సెల్ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్, సి.సి. టివి టెక్నీషియన్ లో 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి 6 నెలలు, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జరోజి, క్విల్ట్స్, బ్యాగ్స్ మేకింగ్ లో 8వ తరగతి ఉ ఉత్తీర్ణులైన వారికి 6 నెలలు, బేసిక్/ అడ్వాన్స్డ్ బ్యూటీషియన్ లో 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి 2/3 నెలలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9133908000, 9133908222, 9133908111 లలో సంప్రదించవచ్చని, జిల్లాలోని గ్రామీణ పేద నిరుద్యోగ యువతకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అదాని లాజిస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దు

## కాలుష్య కంపెనీ ఏర్పాటుకు ప్రయత్నిస్తే సహించేది లేదు.



**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 11**
ఆదాని లాజిస్టిక్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ వారికి రామన్నపేట మండల కేంద్రంతోపాటు కొమ్మాయిగూడెం మరియు సిరిపురం గ్రామాల మధ్య గల సర్వే నెంబర్లలలో 575,619, 593, 594,592, 728,585,586,587,588, 589,590, 108,131,132,130,135, 448,449,450,451, 452,453,447, 446,443,442,441,444, 445, ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని, కాలుష్య కంపెనీ ఏర్పాటుకు ప్రయత్నిస్తే సహించేది లేదని, రామన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో అదాని లాజిస్టిక్ కంపెనీ లిమిటెడ్ వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని, మండల కేంద్రంలో వేయి సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. అనంతరం సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్, ఎంపీడీవో, రామన్నపేట గ్రామపంచాయతీ కార్యదర్శి కు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ఎంపిటిసీ, పర్యావరణ పరిరక్షణ వేదిక కోకన్వీనర్ ఎండి రెహాన్ మాట్లాడుతూ అదాని లాజిస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఆన్లైన్లో కంపెనీ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. కానీ వారు ఎలాంటి కంపెనీ పెడుతున్నారో, స్పష్టంగా దరఖాస్తులో పేర్కొనలేదు. అదాని గ్రూప్ వారు గతంలో కూడా డిపిండిషియా ఇన్ఫ్రస్ట్రక్చర్ కంపెనీతో లీజ్ తీసుకున్నారు. అలా లీజు తీసుకున్న స్థలంలో అదాని గ్రూప్ వారు అంబుజా సిమెంట్ కంపెనీ పెడతామని కాలుష్య మండలితో గత సంవత్సరం 2024 అక్టోబర్ 23న ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరిగింది. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో రామన్నపేట మండల ప్రజలు పాల్గొని అధాని గ్రూప్ వారికి అంబుజా సిమెంట్ కంపెనీ పెట్టవద్దని మా కుమ్మడిగా వ్యతిరేకించడం జరిగింది. ఇప్పుడు తిరిగి అధాని గ్రూప్ వారు లాజిస్టిక్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ పేరుతో ఆన్లైన్ లో దరఖాస్తు చేయడం జరిగింది. కానీ ఏ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారన్నది. తెలియపరచలేదు. అదాని గ్రూప్ కంపెనీ వారు ఏ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారో ప్రజలకు గ్రామసభ, ఏర్పాటుచేసి, తెలియపరచాలని డిమాండ్ చేశారు. కాలుష్యకారక కంపెనీలకు ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. కాబట్టి కాలుష్య కారక ఎలాంటి కంపెనీలకు మండలంలో అనుమతులు ఇవ్వవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జింకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, జెల్లవెంకటేశం, వనం చంద్రశేఖర్, ఎండి జమీరొద్దీన్, ఎండి అక్రమ్, పెద్ద గోని వెంకటేశం, బొడ్డు సాలయ్య, ఎండి నాసర్, కోట సుధాకర్, కూనూరు కృష్ణ, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, లెంకల ప్రవీణ్, డేవిడ్ శేఖర్, మోటె రమేష్, ఎండి మన్సూర్, నోముల ప్రవీణ్, మిర్జా ఇనాయత్ బేగ్, మినుముల సందీప్, అస్లం బేగ్, మోటె మహేష్, ఎండి కరీం, గురుకు శివ, అజర్, లవణం సాయి, నిజామొద్దీన్, గంగాపురం శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి.**

**- రామన్నపేటలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా.**




**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 11**
విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలు, బోధనారుసుములు విడుదల చేయకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్య దూరమవుతుందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాల నుండి కళాశాల విద్యార్థులకు రావాల్సిన ఉపకారవేతనాలు, బోధనా రుసులు సకాలంలో రాకపోవడంతో సుమారుగా 8500 కోట్ల రూపాయలు బకాయిలు పడడం జరిగింది. దీని మూలంగా అనేకమంది విద్యార్థులు విద్యకు దూరము అవుతున్నారు. ప్రైవేటు కళాశాలలో చదువు ముగించుకున్న విద్యార్థులకు టీసీలు,సర్టిఫికెట్లు ఇవ్వకుండా డబ్బుల కోసం వేధింపులకు గురి చేస్తున్నారని, దీని మూలంగా అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వాపోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అందాల పోటీలకు వందల కోట్లు ఖర్చు చేయడానికి ఉంటాయి గాని పేద విద్యార్థులకు చదువుకు పెట్టడానికి ఉండదని ప్రశ్నించారు. ఇప్పటివరకు కనీసం విద్యాశాఖ మంత్రిని నియమించలేని ప్రభుత్వం విద్యాశాఖను ఏం బాగు చేస్తుందని ప్రశ్నించారు. వెంటనే పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలు బోధన రుసుములు విడుదల చేయకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని,హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు తెగుళ్ల శ్రీనివాస్,సాయికుమార్ ,కొండగడప వందన,కొండగడప చరణ్,శివ,నవదీప్ ,విష్ణువర్ధన్ ,తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 11**
భారీ వర్షాలతో ఏర్పడే వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శు క్రవారం జిల్లాలోని కోటపల్లి మండలం సర్వా, వేమనపల్లి మండలం రాచర్ల గ్రామాలలో ప్రాణహిత నది తీరంలో వరద నీరు పంట చేలలోకి రావడంతో కోటపల్లి మండల తహశిల్దార్ రాఘవేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మయ్య, సి.ఐ. బన్సీలాల్ లతో కలిసి వరద పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరద కారణంగా నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున చేపలు పట్టేందుకు, వాగులు, నదులు దాటేందుకు ఎవరు వెళ్ళకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలందరికీ తెలిసే విధంగా గ్రామాలలో టాం-టాం వేయించాలని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. వరద విపత్తి సమయంలో ప్రజల సహాయార్థం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యుత్ బిల్లుల సంబంధిత సమస్యలపై సైతం ఈ నంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని, పాఠశాలలో కొనసాగుతున్న మూత్రశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చేలా చూడాలని, విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎ.ఓ., సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# మంచిర్యాల జిల్లా కు 13 న ఉపముఖ్యమంత్రి

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 11**
ఈ నెల 13వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆబ్కారీ- మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి-జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాలో పర్యటించనున్నందున అధికారులు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో నిర్వహించనున్న కార్యక్రమాల సంబంధిత ఏర్పాట్లను డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావు, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, దండేపల్లి, మంచిర్యాల, హాజీపూర్ మండలాల తహశిల్దార్లు రోహిత్ దేశ్ పాండే, రఫతుల్లా, శ్రీనివాసరావు దేశ్పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, పంచాయతీరాజ్ ఇంజనీర్ రామ్మోహన్రావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఈ నెల 13వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటించనున్నారని, అధికారులు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 13వ తేదీన మధ్యాహ్నం 12 గం॥లకు జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో అధికారులు, అనధికారులతో సమావేశమై 12.10 గం?లకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారితో కలిసి భోజనం చేస్తారని, మధ్యాహ్నం 2 గం॥లకు దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సోలార్ ప్రాజెక్టు (పైలెట్ ప్రాజెక్టు)కు శంఖుస్థాపన చేసి, బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం 4 గం?లకు హాజీపూర్ మండలం వేంపల్లిలో ఇండస్ట్రియల్ పార్క్ శంఖుస్థాపన చేసి ప్రజలతో మాట్లాడతారని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలను లక్షెట్టిపేట మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, మండల తహశిల్దార్ దిలీప్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ లతో కలిసి పరిశీలించారు. ప్రముఖుల పర్యటన ఉన్నందున పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**వెలుతురు నారాయణఖేడ్ జూలై 11 :**
కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్ల పంపిణి చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏబీవీపీ సాధారణ కార్యకర్తగా మొదలైన బండి సంజయ్ కార్పొరేటర్, బ్యాంకు డైరెక్టర్ గా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గా పార్లమెంట్ సభ్యులుగా ప్రస్తుతం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా, కేంద్ర హోం సహాయ శాఖ మంత్రిగా అంచాలంచాలుగా ఏదిగారు అని అన్నారు. పార్టీ అభివృధికి కూడా ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా బీజేపీ పార్టీ ఎదుగుదలకు బండి సంజయ్ కృషి చేశారాని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్, సీనియర్ నాయకులు మేకల జ్ఞానేశ్వర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గౌడ దశరథ్, యువ మోర్చా భూంరాజ్, లోకేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ సేవలు సద్వినియోగం చేసుకోండి

- సన్ రోహి ఆసుపత్రి ప్రముఖ వైద్యులు, ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంజీవ్ కుమార్






**జహీరాబాద్ వెలుతురు జూలై 11:**
రాష్ట్ర ప్రభుత్వం పేద, బలహీన వర్గాల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సన్ రోహి ఆసుపత్రి ప్రముఖ వైద్యులు, ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంజీవ్ కుమార్ సూచించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని సన్ రోహి ఆసుపత్రికి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా సేవలు అందించేందుకు అనుమతి ఇచ్చిన సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు తమ వైద్య బృందతో మీడియా సమావేశం నిర్వహించి తమ సేవలను వివరించారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఉన్న రోగాలనిటికి ఫ్రీగా సన్ రోహి హాస్పిటల్ లో నాణ్యమైన చికిత్సలు అందిస్తామన్నారు. త్వరలో తమ ఆసుపత్రికి కేంద్ర ఆరోగ్య శాఖ నుండి ఎన్ఏబీఎస్ గుర్తింపు కూడా లభించనుందన్నారు. సంగారెడ్డి జిల్లాలోనే ఏకైక గుర్తింపు ఉన్న ఆసుపత్రి సన్ రోహి మాత్రమే ఉంటుందన్నారు. న్యూరో, కార్డియాక్, ఆర్తో, గయినొకాలజీతో పాటు అత్యవసర చికిత్సలు అనుభవం గల వైద్యులు చికితలు అందిస్తారన్నారు. 24 గంటలు ఆసుపత్రిలో మెరుగైన పర్యవేక్షణ నిర్వహిస్తూ రోగులకు ఏ ఇబ్బంది లేకుండా ఆసుపత్రి సిబ్బంది సేవలు అందిస్తుందన్నారు. హార్ట్, బ్రెయిన్, ఫిజియోథెరపీ, ఎంజియోగ్రామ్, టుడికో వంటి ఎమర్జెన్సీ కేసులలో హైదరాబాద్ హాస్పిటల్స్ తో సమానంగా సర్జరీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హార్ట్ వచ్చిన వారికీ మొదటి నిమిషం గోల్డెన్ పీరియడ్ అని తొందరగా ఆసుపత్రికి తీసుకువస్తే ప్రాణాలు దక్కించుకోవచ్చున్నారు. దూరంలో ఉన్న ఆసుపత్రులకు వెళ్ళి సమయాన్ని వృధా చేయకుండా సమీపంలో ఉన్న సన్ రోహి ఆసుపత్రికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్లు రవీంద్ర పాటిల్, శైలజ వాసు రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ కుమార్, ప్రవీణ్, ఉమారాణితో పాటు పర్యవేక్షకులు మహమ్మద్ నసిర్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన నెలకి సేవ చేసే భాగ్యం కొందరికి మాత్రమే దక్కుతుంది

- మాజీ కౌన్సిలర్ అరూర్ రత్నం





**జహీరాబాద్ వెలుతురు జూలై 11:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్ వార్డులో గల పచ్చతోరణం రెస్టారెంట్ లో శుక్రవారం నాడు పలు గ్రామాలకు చెందిన చర్చి పెద్దలకు చర్చిల అభివృద్ధి కోసం మాజీ కౌన్సిలర్ రత్నం తనవంతు సాయంగా సుమారు 5 లక్షల రూపాయలను పలు చర్చిలకు ఇచ్చారు. చర్చిల బాద్యులు వారికి పూలమాల శాలువకప్పి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి కం కౌన్సిలర్ రత్నం మాట్లాడుతూ తన సంపదనలో కొద్దీ మొత్తాన్ని సమజాభివృద్ధికి వెచ్చిస్తూ రాబోయే రోజుల్లో విస్తృత సేవ కార్యక్రమాలు చేపడతామని, జహీరాబాద్ లో కృష్ణపూర్ గ్రామానికి చెందిన తమ తల్లితండ్రులు అరూర్ యేసయ్య, అరూర్ మణిక్యమ్మ దంపతుల జ్ఞపకార్థం మరిన్ని కార్యక్రమాలు చేపడుతూ నిరుపేదలకు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో నాగన్ గారి వరాలు, రాయిపల్లీ రామచందర్, డాక్టర్ శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి సంపత్ కుమార్ నాగన్ గారి కోహిర్, మున్న పిచారేగడి, రాయికోటి నర్సింలు, రమేష్, నాయకులు, ఫాస్టర్ మధుకర్, ఫాస్టర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భ్రాద్రి ఇవోపై దాడి దుర్మార్గం

- ఘటనపై బిజెపి స్పందించకపోవడం దారుణం: కెటిఆర్

**హైదరాబాద్,జులై11( వెలుతురు):**
భద్రాద్రి ఇవోపై దాడిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఖండించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పురుషోత్తపట్నంలో ఉన్న భద్రాద్రి దేవస్థాన భూముల్లో జరుగుతున్న ఆక్రమణలను, పక్కా భవన నిర్మాణాలను అడ్డుకునేందుకు వెళ్లిన ఆలయ కార్యనిర్వహణ అధికారిణి పైనా, 30 మంది సిబ్బందిపైనా ఆ గ్రామస్తులు మంగళవారం కర్రలతో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. భద్రాద్రి ఆలయ ఈవోపై దాడి జరిగిన ఘటనపై బీజేపీ రాచమంద్రా నోరు తెరవరేం..? అని కేటీఆర్ ప్రశ్నించారు. రాములోరి భూములను ఆక్రమించుకుంటోంటే మాటైనా మాట్లాడరేం? మీ భాగస్వామి ప్రభుత్వం చెరలో ఉన్నాయని వదిలేస్తున్నారా? లేక ఈసారి మొత్తం భద్రాద్రినే గంపగుత్తగా వారి చేతిలో పెడదామనుకుంటున్నారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఓట్ల కోసమే చేసే మీ రామజపాలను, సీట్ల కోసమే వేసే మీ దొంగ నాటకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. మోదీతో మాట్లాడతారో, మీ దోస్తు దగ్గర మోకరిల్లుతారో మీ ఇష్టం.. భద్రాద్రిని కాపాడండి.. ఆక్రమణల చెర నుంచి విడిపించండి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలనుకోవడం హర్షణీయం

- బీసీ బిడ్డగా కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు
- ఊర్లో పెళ్లికి కవిత హడావుడి ఎందుకో అర్థం కావట్లేదు
- కాంగ్రెస్‌ను ప్రశ్నించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు
- ఇందిరా శోభన్, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు



**హైదరాబాద్ వెలుతురు జూలై 11:**
కేంద్రం మోకాలడ్డుతున్నా ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఆర్డినెన్స్ ద్వారా అమలు చేయాలని నిర్ణయించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సభ్యులకు, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరాశోభన్. 2018 పంచాయతీరాజ్ యాక్ట్‌లోని 285ఏ ను సవరించి 50% స్లాబ్‌ను ఎత్తివేయొచ్చని, ఎవరూ కోర్టును ఆశ్రయించకుండా సుప్రీంకోర్టులో కేవీటీ వేయవచ్చని అడ్వకేట్ జనరల్ ముఖ్యమంత్రికి సూచించినట్లు ఆమె తెలిపారు. దీనివల్ల సామాజిక తెలంగాణ కోసం సోనియాగాంధీ బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నవారమవుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు పేదింట్లో పండుగ మాత్రమే కాదు ప్రతిపక్షాలను సైతం సంబురాల్లో ముంచెత్తుతాయని.. ఇది బీసీల పట్ల కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధి అన్నారు ఇందిరా శోభన్. ఊర్లో వాళ్ల పెళ్లికి అదేదో హడావుడి అన్నట్లు.. అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ బీసీల ఊసెత్తని ఎమ్మెల్సీ కవిత, కాంగ్రెస్ సర్కార్ క్రెడిట్‌ను ఆమె ఖాతాలో వేసుకోవాలనుకోవడం హాస్యాస్పదమన్నారు. సంబరాలు ఎందుకు జరుపుకుంటుందో కవిత ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఆమెకు నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ఎన్నికల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే.. తెలంగాణ వచ్చాక కేసీఆర్ హయాంలో రిజర్వేషన్ల అంశం కోర్టు పరిధిలో ఉండగానే 22 శాతానికి బీసీ రిజర్వేషన్లు తగ్గించి నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు ఎందుకు నోరుమెదపలేదో కవిత సమాధానం చెప్పాలన్నారు. తొమ్మిదిన్నరేళ్లు బడుగు, బలహీన వర్గాలను విస్మరించిన మీరు.. మా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రశ్నించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని ఇందిరాశోభన్ మండిపడ్డారు. అప్పుడైనా, ఇప్పుడైనా, ఇకముందైనా పేదల సంక్షేమం కోసం పాటు పడేది కాంగ్రెస్ మాత్రమేనన్నారు.

# సోషల్ మీడియా పోస్టులపై కన్ను

- తప్పుడు పోస్టులకు శిక్షలు తప్పవు
- గంజాయితో పట్టుబడితే సంక్షేమం రద్దు
- హోంమంత్రి అనిత హెచ్చరిక



**అనకాపల్లి,జులై 11( వెలుతురు):**
సోషల్ మీడియాలో అభ్యంతరకర, తప్పుడు పోస్టులు పెడితే, చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. గత జగన్ పాలనలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా ఏరులై పారేదని హోంమంత్రి అనిత ఆరోపించారు. గంజాయి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలు రద్దు చేస్తున్నామని ఉద్ఘాటించారు. గంజాయి రహిత ఆంధప్రదేశ్‌గా మార్చుదామని దిశానిర్దేశర చేశారు. పిల్లలు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. ఆడ, మగ అని తేడా ఉండకూడదని.. తల్లిదండ్రులు ఇద్దరిని సమానంగా చూడాలని సూచించారు. తాను ఒకప్పుడు టీచర్‌ని అని చెప్పడానికి గర్వంగా ఉంటుందని హోంమంత్రి అనిత ఉద్ఘాటించారు. మా నాన్న నాకు ఇచ్చిన ఆస్తి చదువు అని చెప్పుకొచ్చారు. శుక్రవారం నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హోం మంత్రి అనిత సన్మానించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత ప్రసంగించారు. కనిపించే దేవత అమ్మ.. అమ్మను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యను మించిన ఆస్తి లేదని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు తమ ప్రభుత్వం లో ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని హోంమంత్రి అనిత తెలిపారు. ఒకప్పుడు ప్రైవేట్ స్కూల్‌లో మాత్రమే పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ జరిగేవని వెల్లడించారు. ఇప్పుడు ఏపీ వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ జరుగుతున్నాయని తెలిపారు. విద్యకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్‌లో సన్నబియ్యం ఉపయోగిస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. విద్యని తమ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని చెప్పుకొచ్చారు. ఆ చదువే తనకు రాజకీయాల్లో పెట్టు-బడి అయిందని వెల్లడించారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలన్ని అమలు చేస్తున్నామని హోం మంత్రి అనిత ఉద్ఘాటించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. పాడేరులో హోంమంత్రికి ఎన్డీఏ కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. పాడేరులో శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించికొని, ప్రత్యేక పూజులు చేశారు. ఆలయ మర్యాదలతో అధికారులు హోం మంత్రికి స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనితకు అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అధికారులు అందజేశారు.

# హామీని నిలబెట్టుకున్న నేత రేవంత్ రెడ్డి

- 42శాతం బిసి రిజర్వేషన్లతో సామాజనిక న్యాయం
- దేశంలో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది
- రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి ప్రశంసలు



**ఖమ్మం,జులై 11( వెలుతురు):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకున్న నాయకుడిగా నిలిచాడని రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి అన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని ప్రశంసలతో ముంచెత్తారు. ఇది రాజకీయ నిర్ణయం కాదని, సామాజికంగా గొప్ప మార్పునకు నాంది అని అభివర్ణించారు. అలాగే, ఇవ్వాళ నాకు చాలా గర్వంగా ఉంది. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోంది. రాష్ట్ర ప్రజలందరికీ గర్వపడే రోజులు ఇవని రేణుక పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో సామాజిక న్యాయం సాధ్యమవుతోందని తెలిపారు. ఎవరెవరో మాటలు చెప్పారు కానీ.. చేసి చూపించింది మాత్రం సీఎం రేవంత్ రెడ్డి అంటూ ఆమె స్పష్టం చేశారు. గురువారం జరిగిన కేబినెట్ తీసుకున్న 42శాతం బీసీ రిజర్వేషన్ నిర్ణయం వల్ల వారికి రాజకీయాల్లోనే కాదు.. ఉద్యోగాల్లోనూ మెరుగైన అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఒక్క సంతకంతో మహిళల జీవితాలను మార్చారు. ఆయన తీసుకున్న నిర్ణయాలతో భర్తలు కూడా గౌరవం చూపించారు. ఇప్పుడు రాహుల్ గాంధీ హయంలో బీసీలకు చరిత్ర సృష్టించే నిర్ణయం తీసుకున్నారు. 42 శాతం రిజర్వేషన్ దేశానికే మార్గదర్శిగా నిలుస్తుందని ఆమె అన్నారు. ఈ నిర్ణయం జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. నాకు దేశవ్యాప్తంగా మెసేజ్‌లు వస్తున్నాయి. ప్రజలు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు. న్యాయం చేయగలిగే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని రేణుకా చౌదరి అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీపై ఆమె విమర్శలు గుప్పించారు. వాళ్లు పూటకోసారి పార్టీ పేరు మారుస్తుంటారు. కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలి.. ఎందుకంటే వాళ్లు అలాగే ఉన్నప్పుడు మేము అధికారంలో ఉంటాం. బీఆర్ఎస్‌లో గ్రూపులు ఉన్నాయి. ఎమ్మెల్సీ కవిత గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అని వ్యాఖ్యానించారు. ఇన్ని సంవత్సరాలు నాయకులు చెప్పినవి సొల్లు కబుర్లే.. కానీ ఇప్పుడు రాష్ట్రానికి అసలైన సీఎం లభించడమే గొప్ప విషయం. రేవంత్ రెడ్డి చేసిన నిర్ణయం దేశానికి మార్గం చూపుతుంది. చేతి గుర్తు అన్నది దేశాన్ని ముందుకు నడిపే సత్తా ఉన్న చిహ్నం అని అన్నారు.

## జూబ్లీహిల్స్‌లో 5ఓట్లతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రులు పొన్నం, వివేక్, తుమ్మల

**హైదరాబాద్,జులై 11( వెలుతురు):**
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో శుక్రవారం రూ. 5 కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లోని వెంగళ్‌రావు నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రులు వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ నగరంలో బస్తీలు, కాలనీల అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నేతలు తాము ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గాల్లో మాత్రమే వివక్షపూరితంగా అభివృద్ధి చేసుకున్నారని విమర్శించారు. హైదరాబాద్ పరిధిలోని నియోజకవర్గాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించినట్టు- తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే స్థానిక అధికారి, ప్రజాప్రతినిధులు, మంత్రుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కొంత మంది ఉప ఎన్నికల సమయంలోనే ఇక్కడికి వస్తున్నారని పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదం

- పార్టీకి రాజీనామాను ఆమోదిస్తూ నడ్డా ఆదేశాలు



**హైదరాబాద్,జులై 11( వెలుతురు):**
గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భాజపా అధిష్ఠానం ఆమోదించింది. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల చేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక విషయంలో అలిగిన రాజాసింగ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ అందజేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు తనను అనుమతించలేదని, అందుకే రాజీనామా చేసినట్టు పేర్కొన్నారు. తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామాను తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి సంబంధించిన విషయంలో నొచ్చుకున్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఆ సమయంలో రాజాసింగ్ తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందజేశారు. లేఖను స్పీకర్ కు పంపించాలని కూడా సూచించారు. తెలంగాణ బీజేపీలో చాలా లోపాలు ఉన్నాయని.. కొంతమంది పార్టీలో ఎదగకుండా చేస్తున్నారని ఆయన ఆ సమయంలో వ్యాఖ్యానించారు. అలాగే కొందరు పార్టీ ప్రగతికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తనకు మద్దతు ప్రకటించిన ముగ్గురు కౌన్సిల్ మెంబర్స్‌ను బెదిరించారని ఆయన అప్పట్లో ఆరోపించారు. తనను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేట్ చేయనివ్వలేదని.. ప్రెసిడెంట్ ను ఎవరిని చేయాలో ముందే నిర్ణయించుకున్నప్పుడు ఎన్నికలు ఎందుకు..? అని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు.


## హిందుత్వ రక్షణకే బిజెపిలో చేరా

- పదవి ఆశించి రాజీనానామా చేయలేదు
- చివరి శ్వాస వరకు హిందుత్వ కోసం పోరాడుతా
- ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పష్టీకరణ



**హైదరాబాద్,జులై 11( వెలుతురు):**
గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పందించారు. హిందుత్వాన్ని రక్షించాలనే లక్ష్యంతో బీజేపీలో చేరానని.. ఏ పదవి, అధికారం ఆశించి రాజీనామా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. చివరి శ్వాస వరకు హిందూ సమాజ హక్కుల కోసం తన గళం వినిపిస్తూనే ఉంటానని రాజాసింగ్ ట్వీట్ చేశారు. సరిగ్గా 11 సంవత్సరాల క్రితం నేను భారతీయ జనతా పార్టీలో చేరాను. ప్రజలకు సేవ చేయడం, దేశానికి సేవ చేయడం, హిందుత్వాన్ని రక్షించడం అనే లక్ష్యంతో నేను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నాను. బీజేపీ నన్ను నమ్మి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గోషామహల్ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. ఇందుకు బీజేపీ నాయకత్వానికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నా రాజీనామాను ఆమోదించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు-చేయాలనే కలతో పగలు, రాత్రి పని చేస్తున్న లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల బాధను నేను ఢిల్లీకి తెలియజేయలేకపోవచ్చు. నేను ఈ నిర్ణయం ఏ పదవి, అధికారం లేదా వ్యక్తిగత ఆసక్తి కారణంగా తీసుకోలేదని స్పష్టం చేయాలనుకుంటు-న్నాను. నేను హిందుత్వానికి సేవ చేయడానికి పుట్టాను. నా చివరి శ్వాస వరకు హిందుత్వం కోసం పని చేస్తూనే ఉంటాను. హిందుత్వం, జాతీయత, సనాతన ధర్మాన్ని రక్షించడానికి నేను ఎల్లప్పుడూ పూర్తి భక్తి, నిజాయితీతో పని చేస్తాను. నా చివరి శ్వాస వరకు సమాజ సేవ, హిందూ సమాజ హక్కుల కోసం నా గొంతుకను వినిపిస్తూనే ఉంటాను. జై శ్రీ రామ్' అంటూ రాజాసింగ్ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు.

## సర్పంచ్ ఎన్నికలకు కసరత్తు షురూ




**హైదరాబాద్, జూలై 11, ( వెలుతురు)**

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపింది, దీంతో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ షురూ అయింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే సిబ్బంది శిక్షణ, పోలింగ్ కేంద్రాల ఎంపిక పూర్తి చేసింది. ప్రతి మండలంలో ఐదు ఎంపీటీసీ స్థానాల పునర్విభజన గురువారంతో ముగిసింది. 12,777 గ్రామ పంచాయతీలు, 5,982 ఎంపీటీసీ, 585 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. కొత్త పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు, అలాగే మండల పరిషత్‌లలో ఎంపీటీసీ స్థానాలకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి. ఈ నిర్ణయంతో గ్రామీణ స్థానిక సంస్థల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం లభించనుందని ప్రభుత్వం పేర్కొంది. గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉండగా.. ఈ పెంపు బీసీల ఆశయాలకు అనుగుణంగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఇక రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన కసరత్తు వేగవంతమైంది. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్ జారీకి నిర్ణయించడంతో ఎన్నికల ప్రక్రియకు మార్గం సుగమమైంది. ఈ ఆర్డినెన్స్ ఆధారంగా పంచాయతీరాజ్ శాఖ త్వరలో రిజర్వేషన్లపై ఉత్తర్వులు జారీ చేయనుంది. ఆ తర్వాత గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు, పోలింగ్ కేంద్రాలను కూడా ఎంపిక చేసింది.ప్రతి మండలంలో అయిదేసి ఎంపీటీసీ స్థానాలు ఉండేలా పునర్విభజన ప్రక్రియ గురువారంతో ముగిసింది. ప్రస్తుతం ఉన్న గణాంకాల ప్రకారం.. రాష్ట్రంలో 12,777 గ్రామ పంచాయతీలు, 5,982 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ స్థానాలు), 585 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ప్రభుత్వం ప్రస్తుతానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ముందుగా నిర్వహించి.. ఆ తర్వాత గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఈ వ్యూహాత్మక నిర్ణయం ఎన్నికల ప్రక్రియను సులభతరం చేస్తుందని భావిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు, ఈ ఎన్నికలు స్థానిక స్థాయిలో రాజకీయ ప్రాతినిధ్యాన్ని మరింత సమతుల్యం చేయనున్నాయి.పంచాయతీ ఎన్నికల అంశంపై హైకోర్టు నెలాఖరులోపు రిజర్వేషన్స్ ఖరారు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటన్నింటినీ చర్చించిన మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే బీసీ డెడికేటెడ్ కమిషన్ నియమించింది. రాష్ట్ర ప్రణాళిక విభాగం అధ్వర్యంలో కుల గణన చేపట్టింది. వీటి ఆధారంగానే అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదం చేసుకుంది. అందుబాటులో ఉన్న ఎంపిరికల్ డేటా ఆధారంగా, జనాభా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు తదుపరి చర్యలు చేపట్టాలని తీర్మానించింది. బీసీల రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీలకు మండలం యూనిట్‌గా, ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా యూనిట్‌గా, జడ్పీ ఛైర్మన్లకు రాష్ట్రం యూనిట్‌గా పరిగణిస్తారు.బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుగుణంగా రాష్ట్రంలో అమల్లో ఉన్న పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. త్వరలోనే ఈ చట్టంలో చేయాల్సిన సవరణలకు అవసరమైన చర్యలు చేపడుతుంది ప్రభుత్వం.

## టీచర్లకు రేవంత్ ఫేస్ చెక్...

**కరీంనగర్, జూలై 11, ( వెలుతురు)**



ప్రభుత్వ ఉద్యోగం అంటేనే ఆడుతూ పాడుతూ చేస్తారు.. సక్రమంగా విధులు నిర్వహించను అన్న అపవాదు ఉంది. ఇక ప్రభుత్వ ఉపాధ్యాయులు అయితే బోధనకన్నా.. తమ వ్యక్తిగత పనులకే ఎక్కువ ప్రాధాన్యమిస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంగానే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతంప దృష్టిపెట్టిన తెలంగాణ సీఎం సంస్కరణలు మొదలు పెట్టారు. టీచర్లతోనే ప్రక్షాళన షురూ చేశారు.తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల హాజరును ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా ట్రాక్ చేయాలనే ప్రతిపాదనను క్యాబినెట్ ముందు ఉంచింది. పెద్దపల్లి జిల్లాలో ఈ విధానం విజయవంతంగా అమలవుతోంది. ఈ నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా దీన్ని విస్తరించే అవకాశం ఉంది. దీంతో టీచర్లు 'స్కూల్‌కు సమయానికి రాకపోతే ఫేస్ స్కాన్ చెబుతుంది!'పెద్దపల్లి జిల్లాలో ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానం సత్ఫలితాలనిచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. టీచర్లు సమయపాలన పాటించడం, బోధనలో క్రమశిక్షణ పెరగడం వంటి ప్రయోజనాలు కనిపించాయి. 'ఇప్పుడు టీచర్లు స్కూల్‌కి లేట్ కాకుండా, ఫేస్ స్కానర్ ఏర్పాటు చేశారు. టీచర్లు కూడా సమయానికి వచ్చేలా చేయాలని రేవంత్ సర్కార్ ఫేషియల్ రికగ్నిషన్ ఆలోచన చేస్తోంది. ఈ విధానంతో ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెరుగుతుందని విద్యాశాఖ ఆశిస్తోంది. టీచర్లు క్రమం తప్పకుండా హాజరవుతూ, నాణ్యమైన బోధన అందిస్తే, ప్రభుత్వ బడులు ప్రైవేట్ స్కూళ్లకు పోటీగా నిలుస్తాయి.ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలు చేయడానికి ఖర్చు, సాంకేతిక సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సౌకర్యం, టీచర్ల నుంచి వ్యతిరేకత వంటి సవాళ్లు ఉన్నాయి. 'స్కూల్‌లో టీచర్ ఫేస్ స్కాన్ చేస్తే, విద్యార్థుల ఫ్యూచర్ ఆటోమేటిక్‌గా సెట్ అవుతుందా?' అని తల్లిదండ్రులు భావిస్తున్నారు. టీచర్ల గోప్యత, డేటా సెక్యూరిటీపై కూడా ఆందోళనలు ఉన్నాయి. ఈ సవాళ్లను అధిగమించకపోతే ఈ టెక్ ప్రయోగం ఫ్లాప్ సినిమాగా మారే ప్రమాదం ఉంది.

# అతి మంచితనమే మా చేతకానితనంగా మారింది

### దెందులూరు ఎమ్మెల్యే కొఠారి అబ్బయ్య చౌదరి

**ఏలూరు జూలై 11, ( వెలుతురు)**



రాజకీయంగా అబ్బయ్య చౌదరి అనే వ్యక్తిని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. అబ్బయ్య చౌదరిని ఇబ్బంది పెడితే దెందులూరులో రాజకీయ పెత్తనం చేయవచ్చని చూస్తున్నారని దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరీ అన్నారు. దెందులూరు లో అబ్బయ్య చౌదరిని తప్పించే ప్రయత్నం జరుగుతుంది. అబ్బయ్య చౌదరి ఇంటికి వెళ్ళండి ముట్టడించండి వంటవార్పు చేయండి అని చింతమనేని పిలుపు ఇచ్చాడు. అబ్బయ్య చౌదరిని బెదిరించి హతమార్చాలని చూస్తున్నారు. రాజకీయాల్లో వచ్చింది మంచి చేయడానికి. కుటుంబాన్ని వదిలిపెట్టి మంచి ఉద్యోగాన్ని వదిలిపెట్టి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. ఐదు సంవత్సరాలు శాసనసభ్యుడిగా చేసే అవకాశం కల్పించారు . సంక్షేమం అభివృద్ధిలో ముందుకు వెళ్లాలని ప్రజల దీవెనతో కార్యకర్తల దీవెనతో అనేక కార్యక్రమాలు చేశాను. రాజకీయాల్లోకి డబ్బు సంపాదించాలని రాలేదు.. ఏ ఒక్కరి దగ్గర ఒక్క రూపాయి కూడా తీసుకొనే ఆలోచన మాకు లేదు. మమ్మల్ని నమ్ముకున్న కుటుంబాలకు అండగా ప్రజలకు సేవ చేయాలని రాజకీయాలలోకి వచ్చాం. అతి మంచితనమే మా చేతకానితనంగా మారిందని అన్నారు. టిడిపి వారికి సైతం మంచే చేసాము. కార్యకర్తలకు న్యాయం చేయలేకపోయాం వారిని ఆర్థికంగా. నిలబట్ట లేకపోయాం. ఈరోజు రాజకీయాలు చూస్తుంటే బాధ వేస్తుంది. కోట్ల రూపాయల వ్యాపారాలు వదిలి రాజకీయాల్లోకి వచ్చాము. నేను రాజకీయాల్లోకి వచ్చేటప్పుడు మా కుమారుడు వయసు సంవత్సరం. కుటుంబంతో సమయం కేటాయించకుండా పాదయాత్రని గడపగడపని నిత్యం ప్రజల్లోనే ఉన్నామం. నియోజకవర్గంలో 20 సంవత్సరాల తర్వాత అయినా అబ్బయ్య చౌదరి చేసిన మంచి ఏ మూలకు వెళ్లిన కనబడుతుంది. అబ్బయ్య చౌదరిని తప్పించాలని... వేదనకు గురిచేయాలని చూస్తున్నారు. మా ఇంటి పై రాళ్లు వేసి వంట వార్పులు పెట్టి... ఇబ్బందులు పెట్టారు. దెందులూరులో చెరువుల ఆక్రమిస్తున్నారు పొలాలు ఆక్రమిస్తున్నారు. రౌడీ షీటర్లను చెంచా గాళ్లను పంపించి తోటల్లోకి పంపి భయపెట్టాలని చూసారు. కొఠారి కుటుంబాన్ని అబ్బయ్య చౌదరిని రాజకీయాల్లో తప్పించాలని దుర్మార్గమైన ఆలోచన చేస్తున్నారు. 144 సెక్షన్ ఉన్నా కూడా... పోలీసులు ఆపుతున్నా మా కార్యకర్తలు.. మా ఇంటికి వచ్చి అండగా నిలిచారు. కొల్లేరు గ్రామల్లో దెందులూరు నియోజకవర్గం లోఏ ఒక్క వ్యక్తి దగ్గరైన అబ్బయ్య చౌదరి ఒక రూపాయి తీసుకాలేదు. ఏ ఒక్క కొల్లేరు గ్రామానికి గాని దెందులూరు నియోజకవర్గం ఎవరికి బాకీ లేను. ఏ కొల్లేరు వాసుకి హాని చేయలేదు వారికి మంచే చేశాను . పత్తి కోళ్ల లంకలో ఎంతోమంది మీద రౌడీషీట్లు ఉన్నాయి. గ్రామాలు వదిలి పారిపోయారు.. వారిని తీసుకువచ్చి సామరసంగా ప్రశాంత వాతావరణ సృష్టించామని అన్నారు. కొల్లేరు వాసులకు నేను బాకీ ఉన్నానని నిరూపిస్తే రాజకీయాలనుండి తప్పకుంటా....? కొల్లేరు ప్రాంతంలో వికృత రాజకీయ క్రీడ జరుగుతుంది..చింతమనేని ప్రభాకర్ కి అబ్బయ్య చౌదరికి జరుగుతున్న గొడవ ఇది. మా ఇంటికి ప్రభాకర్ అనేక సందర్భాల్లో వచ్చినవి , ఉన్నాయి. పిన్ని బాబాయ్ అంటూ మా అమ్మ నాన్న ను పిలిచేవాడు. మా నాన్నఒక హార్ట్ పేషెంట్ గాఇంట్లో ఉంటే... ఇళ్లపై రాళ్లు వేయించారు. కొల్లేరు వాసులను బెదిరించి మాపై ఉసి గెలుపుతున్నారు. కోటదిబ్బ వద్ద నిరసన తెలుపుతున్న ప్రతి ఒక్క అక్కని అడుగుతున్న మీకు గాని మీ గ్రామానికి గాని అబ్బయ్య చౌదరి బాకీ ఉన్నాడా....? దెందులూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున నిజనిర్ధారణ కమిటీ వేస్తున్నాము . మీరు కూడా ఒక కమిటీ వేయండి. అబ్బయ్య చౌదరి ఒక రూపాయి బాకీ ఉన్నాడో లేదోఈ నిజ నీర్ధారణ కమిటీ ముందు తెల్చండి. లేదు ధర్నాలే చేస్తాము అబ్బయ్య చౌదరిని హత మారుస్తామంటే.. చేస్తే చేసుకోండని అన్నారు. మా నాయకులను ఇబ్బంది పెడుతున్నారు చెరువుల ఆక్రమించారు మా పొలాలను ఆపారు. మా టైం వచ్చినప్పుడు చెబుతున్నాం ఎవరిని వదిలిపెట్టం. ఇప్పుడు మైకులు పట్టుకుని నాపై విమర్శలు చేస్తున్నవారు మా పార్టీ కార్యాలయాలకు వచ్చి మా పార్టీ కండవాలేసుకుని మాకు న్యాయం చేయండి అన్నవారే. అబ్బయ్య చౌదరి కొల్లేరు గ్రామాల్లో ఏ ఒక్క వ్యక్తికి ఏ ఒక్క గ్రామానికి బాకీ లేడు. అబ్బయ్య చౌదరి ఏ తప్పు చేయలేదు... నిజనిద్ధారణ కమిటీలో.. నిరూపించండి ఏ ఒక్క వ్యక్తి వద్దనైనా రూపాయి తీసుకున్నానని నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా నని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్పీ కూడా ఈ కమిటీలో భాగస్వాములు నిజాలు నిగ్గు తేల్చాలని కోరుకుంటున్నామని అన్నారు.

## రిపోర్టర్ దందా...

### వెలుగులోకి కొత్త కథనాలు

**ఖమ్మం, జూలై 11, ( వెలుతురు)**




ఆ పత్రిక తెలుగు రాష్ట్రాలలోనే సంచలనమైన వార్తలను ప్రచురిస్తుంది. ఆ పత్రికాధిపతి దమ్మున్న జర్నలిస్టుగా పేరుపొందాడు. అటువంటి పత్రికలో ఖమ్మం జిల్లాలో అగ్రికల్చర్ బీట్ చూసే రిపోర్టర్ దందాలకు పాల్పడ్డాడు. అది కూడా అలాంటి ఇలాంటి దందా కాదు.. ఏకంగా సైబర్ నేరానికి పాల్పడ్డాడు. కోట్లు వసూలు చేశాడు. చివరికి పోలీసులకు చిక్కాడు. అతడి వ్యవహారం గురించి దర్యాప్తు చేస్తున్న పోలీసులకు నిజంగానే చుక్కలు కనిపిస్తున్నాయి.కరీంనగర్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు ఖమ్మం జిల్లాలోని ఓ ప్రముఖ పత్రిక విలేకరిని అరెస్ట్ చేశారు. వాస్తవానికి అతడి అరెస్టు ఖమ్మం జిల్లాలో సంచలనం కలిగించింది. సదరు జర్నలిస్టు ఖమ్మం జిల్లాలోని ఓ పత్రికలో అగ్రికల్చర్ బీట్ చూస్తాడు. పేరుకు రిపోర్టర్ మాత్రమే.. అతడి దందాలు మాత్రం వేరే విధంగా ఉంటాయి. ఉదయం మొత్తం పడుకొని ఉంటాడు. రాత్రి మొత్తం మెలకువతో ఉంటాడు. ఇతడికి సపరేట్ గ్యాంగ్ ఉంటుంది. ఆ గ్యాంగ్ ఇతడు చెప్పిన పని చేస్తుంది.. ఇతడు చెప్పిన వ్యక్తిని ఆ గ్యాంగ్ ఏదైనా చేస్తుంది. అందుకే అతడంటే చాలామందికి హడల్. పైగా ఆ పత్రికలో పని చేసే పెద్ద తలకాయకు ఈ రిపోర్టర్ అత్యంత నమ్మకమైన వ్యక్తి. ఇతడి పై ఎన్ని ఆరోపణలు వచ్చినా.. ఎన్ని రకాలుగా విమర్శలు వచ్చినా ఆ పెద్ద తలకాయ ఆ విలేఖరిని కాపాడింది. అంతేకాదు కీలకమైన విభాగాలు అతడికి అప్పగించింది. దీంతో ఆ రిపోర్టర్ రెచ్చిపోయాడు.. విచ్చలవిడిగా దందాలకు పాల్పడ్డాడు. మేనేజ్మెంట్ వరకు వీటిని వెళ్లకుండా ఆ రిపోర్టర్ ను పెద్ద తలకాయ కాపాడింది.. పైగా ఆ రిపోర్టర్ తో సర్కులేషన్, యాడ్స్ చేయించడంతో మేనేజ్మెంట్ కూడా సైలెంట్ గా ఉండిపోయింది. ఎందుకంటే మేనేజ్మెంట్ కి కావాల్సింది సర్కులేషన్, యాడ్స్ మాత్రమే. బయట ఎన్ని దందాలు చేసుకున్న పర్వాలేదు. మేనేజ్మెంట్ కు ఇవ్వాల్సింది ఇస్తే సరిపోతుంది.చేస్తున్న దందాలు సరిపోవడం లేదని ఇటీవల ఆ విలేకరి సైబర్ నేరాలకు పాల్పడ్డాడు. ఇటీవల కరీంనగర్ జిల్లాలో రెండు సైబర్ నేరాలు నమోదయ్యాయి. ఆ నేరాలలో ఖమ్మం జిల్లాకు చెందిన ఈ రిపోర్టర్ ను కరీంనగర్ జిల్లా పోలీసులు నిందితుడిగా గుర్తించారు. బుధవారం అరెస్ట్ చేశారు. క్రిప్టో కరెన్సీ ఇప్పిస్తానంటూ సదరు రిపోర్టర్ కోట్లలో పలువురిని మోసం చేసినట్టు తెలుస్తోంది. కేవలం కరీంనగర్ మాత్రమే కాకుండా మహారాష్ట్ర లోనూ ఇతడు పై సైబర్ నేరాలు నమోదైనట్టు తెలుస్తోంది. ఆ కేసుల్లో ఇతడిని నిందితుడిగా చేర్చినట్టు కరీంనగర్ పోలీసులు చెబుతున్నారు. ఖమ్మం నగరంలోని మరో మూడు సైబర్ క్రైమ్ కేసుల్లోనూ ఇతడి పేరు ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఖమ్మం నగరంలో నమోదైన మూడు సైబర్ క్రైమ్ లలో ఇతడు ప్రమేయం ప్రత్యక్షంగా ఉందా? పరోక్షమైన పాత్ర పోషించాడా? అనే అంశాలపై దర్యాప్తు జరగాల్సి ఉంది.ఇతడు అరెస్టు అయిన నేపథ్యంలో.. ఇతడు గనుక ఆ వివరాలు చెబితే తమ ఉద్యోగాలతో పాటు.. తాము కూడా జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఆ పత్రికలో పనిచేస్తున్న ఇద్దరు ప్రముఖ వ్యక్తులు తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. ఆ ప్రయత్నాలు విఫలం అయినట్టు తెలుస్తోంది. ఇతడి సైబర్ నేరాలకు ఆ ఇద్దరు ముఖ్య వ్యక్తులు కూడా తమ వంతు సహకారం అందించారని తెలుస్తోంది. ఇతడు అరెస్టు అయిన తర్వాత వాళ్ళిద్దరూ తమ ఫోన్ లను స్విచ్ ఆఫ్ చేసుకున్నారని తెలుస్తోంది.. అయితే పోలీసులు సదరు విలేకరి కాల్ డాటా మొత్తాన్ని పరిశీలించి.. మరింత లోతుగా సమాచారాన్ని సేకరించి అవకాశం కనిపిస్తోంది. మరోవైపు సైబర్ క్రైమ్ పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేయాలని ఆ రిపోర్టర్ చేతుల మోసపోయిన వారు కోరుతున్నారు..

# ఆ 8 కుటుంబాలకు దిక్కెవరు...

**హైదరాబాద్, జూలై 11, ( వెలుతురు)**

సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో సిగాచీ పరిశ్రమలో సరిగ్గా పదిరోజుల క్రితం సంభవించిన భారీ పేలుడుతో 44మంది కార్మికుల ప్రాణాలు కోల్పోయారు. ఇంకా 16 మంది వేరు వేరు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. పోయిన ప్రాణాలు తిరిగి తీసుకురాలేరు. కనీసం కుటుంబ సభ్యులకు మృతదేహాలు అప్పగించడంలోనూ సిగాచీ యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించింది. నేటికీ ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన 8 మంది కార్మికుల మృతదేహాలు లభించలేదు. వారి ఆనవాళ్లు దొరకలేదు. కనీసం బూడిదైనా ఇవ్వండి మహా ప్రభో అంటూ పదిరోజులుగా ఫ్యాక్టరీ ముందు పడిగాపులు పడ్డ కుటుంబ సభ్యులు బరువెక్కిన గుండెలతో బోరున విలపిస్తున్నారు. చివరి చూపు చూడలేదు. అంతిమ సంస్కారలైనా చేస్తే, మా బిడ్డల ఆత్మశాంతిస్తుందని కళ్లు కాయలు కాచేలా ఎదురు చూసి, చూసి ఓపిక నశించి అలసిపోయారు. జస్టిన్, అఖిల్, వెంకటేష్, ఇర్ఫాన్ అన్సారీ, రాహుల్, శివాజీ, విజయ్, రవి ఇలా ఈ ఎనిమిది మంది సిగాచీ ప్రమాదం జరిగిన సమయంలో డ్యూటీలో ఉన్నారు. పేలుడు జరిగిన సమయంలో విధులు నిర్వహిస్తున్నట్లుగా కుటుంబ సభ్యులకు ఇచ్చిన సమాచారం ఆధారంగా స్పష్టమవుతోంది. అయితే పేలుడు తరువాత వీరి ఆచూకీ నేటికీ తెలియలేదు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కుటుంబ సభ్యుల డిఎన్ ఏ లు పలుమార్లు సేకరించినా ఫలితంలేదు. ఆ ఎనిమిది మంది మృతదేహాలు గుర్తించడం మా వల్లకాదంటూ తాజాగా క్లారిటీ ఇచ్చిన అధికారులు, కుటుంబ సభ్యుల ఆగ్రహాన్ని చల్లార్చేందుకు 15లక్షలు ముట్టజెప్పి మీ ఇళ్లకు వెళ్లండంటూ తాత్కాలికంగా చేతులు దులుపుకున్నారు. తిరిగి మూడు నెలల తరువాత మేమే పిలుస్తామంటూ చెప్పి పంపించారు.ఈ మొత్తం వ్యవహారంపై ఆచూకీ దొరకని మృతుల కుటుంబ సభ్యుల వాదన మరోలా ఉంది. మృతదేహాల వెలికితీతలో మొదటి నుంచి తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపిస్తున్నారు. సాధ్యమైనంత వేగంగా శిథిలాల తొలగింపు చేయాల్సి ఉండగా, నెమ్మదిగా తొలగింపు ప్రక్రియ జరగడంతో మృతదేహాల గుర్తింపు కష్టమవ్వడంతోపాటు, మాంసపు ముద్దలుగా విడిపోవడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పది రోజులైనా ఆచూకీ లభించకపోవడంతో ఇప్పుడు మావల్ల కాదంటూ చేతులెత్తేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదంలో మృతుల ఆచూకీ లభించలేదని సర్టిఫికేట్ ఇవ్వమని వారి కుటుంబ సభ్యులు అడిగినా పట్టించుకోవడంలేదు. మేము నిర్ధారించము, మూడు నెలల తరువాత రండి అప్పుడు చూద్దామంటూ తేల్చిచెప్పడం దిక్కుతోచని స్థితిలో ఆచూకీ దొరకని 8 మందికి చెందిన కుటుంబ సభ్యులు ఒక్కొక్కరుగా వెనుదిరిగి తమ సొంత రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు. సిగాచీ యాజమాన్యం ఘటనా స్థలానికి చేరుకోలేదు. డబ్బుతో ఏదైనా సాధ్యమే అన్నట్లుగా యాజమాన్యం తీరు కనిపిస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పరిహారం ప్రకటించాం. మృతదేహాల కోసం ఆలోచించాల్సిన పనేలేదు అన్నట్లుగా వ్యవహరించిందనే ఆరోపణలు వెల్లుతెత్తున్నాయి.ఐదు నెలల క్రితమే పెళ్లైన ఉప్పల్ కు చెందిన అఖిల్ ఫ్యాకర్టీలోకి వచ్చినట్లు భార్యకు మెసేజ్ పెట్టిన పదినిమిషాల్లోనే బ్లాస్ట్ జరిగింది. తండ్రికి ఏకైక ఆధారంగా ఉన్న జస్టిన్ ఇక తిరిగి రాడని తెలిసిన తండ్రి దిక్కుతోచని స్థితిలో బోరున విలపిస్తున్నాడు. శ్రీకాకుళం నుంచి ఉపాధి కోసం వచ్చిన వెంకటేష్ పరిస్థితి మరింత దయనీయం. తండ్రిని కంటికి రెప్పలా కాపాడుకునే వెంకటేష్ తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడనే వార్త టివిలో చూసి నిర్ఘాంతపోయారు. సిగాచీ వద్దకు వచ్చిన తండ్రి, కాళ్లరిగేలా తిరిగి , బిడ్డకోసం చూసిన ఎదురు చూపులు ఇంకా సిగాచీ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తునే ఉన్నాయి. నా బిడ్డ ఎముకలైనా ఇవ్వండయ్యా అని వేడుకున్నా ఆలకించేవారు లేరు.ఇలా సిగాచీ ప్రమాదంలో మిస్సైన మృతుల కుటుంబసభ్యుల హృదయవిదారక రోదనలు అంతులేనివి. ఇవన్నీ పట్టనట్లుగా వ్యవహించిన యాజమాన్యం చివరకు డబ్బు ఇచ్చి పంపుతున్నామంటూ వ్యవహరించిన తీరు, కనీసం అంతిమ సంస్కారాలు కూడా చేసుకునే అవకాశంలేని దుస్థితి, బాధితుల కుటుంబాలకు అంతులేని గుండెకోతను మిగల్చింది.




# పుల్వామా దాడికి... ఈ ఇ కామర్స్ ఊతం



**ముంబై, జూలై 11, ( వెలుతురు)**

ఆన్‌లైన్ షాపింగ్ మన జీవితంలో ఒక భాగమయ్యింది. ప్రతి రోజు ఆన్‌లైన్‌లో ఏదో ఒకటి బుక్ చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇప్పుడు కూరగాయలు, పాలు, పండ్లు వంటి వాటిని కూడా హోం డెలివరీ చేస్తుండటంతో.. వాటిని కూడా ఆన్‌లైన్‌లోనే బుక్ చేస్తున్నారు. అయితే సామాన్యులతో పాటుగా నేరస్తులు, ఉగ్రవాదులు సైతం ఆన్‌లైన్ డెలివరీ యాప్స్‌ని విరివిగా వాడుకుంటున్నట్లు తెలుస్తుంది. తాజాగా సంచలన విషయం వెలుగులోకి వచ్చింది.ఉగ్రవాదులు పేలుడు పదార్థాల కోసం ఈ-కామర్స్ వేదికలను వాడుతున్నారని ఎఫ్ఏటీఎఫ్ తెలిపింది. 2019 పుల్వామా దాడిలో పేలుడు పదార్థాలు కొనడానికి, 2022 గోరఖ్‌నాథ్ ఆలయ దాడిలో నిధుల కోసం డిజిటల్ మార్గాలను ఉపయోగించారని ఎఫ్ఏటీఎఫ్ పేర్కొంది. ఉగ్రవాదులు టెక్నాలజీని వాడుకుని డబ్బు సంపాదిస్తున్నారని, దాడి చేయడానికి కావలసిన వస్తువులు కొంటున్నారని ఎఫ్ఏటీఎఫ్ హెచ్చరించింది.ఉగ్రవాదులు డబ్బును ఒక చోటు నుంచి ఇంకో చోటుకు పంపడానికి, దాడికి కావలసిన వస్తువులు కొనడానికి ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లను వాడుతున్నారన్న విషయాన్ని మనీలాండరింగ్, టెర్రర్ ఫైనాన్సింగ్‌ను పర్యవేక్షించే సంస్థ అయిన ఎఫ్ఏటీఎఫ్ తెలిపింది. ఉగ్రవాద సంస్థలు డిజిటల్ టూల్స్ ద్వారా డబ్బు సంపాదిస్తున్నాయని, వాటిని వాడుకుని దాడి చేయడానికి కావాల్సిన వస్తువులను సమకూర్చుకుంటున్నాయని ఎఫ్ఏటీఎఫ్ వెల్లడించింది.2019లో పుల్వామాలో జరిగిన దాడి కోసం ఉగ్రవాదులు అమెజాన్ నుండి పేలుడు పదార్థాలు తెప్పించుకున్నారని ఎఫ్ఏటీఎఫ్ తెలిపింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది చనిపోయారు. జైష్-ఎ-మొహమ్మద్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడి చేసింది. అధికారులు వెల్లడించిన దాని ప్రకారం.. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు ఈ దాడిలో ముఖ్య పాత్ర పోషించాయి.2022లో గోరఖ్‌నాథ్ ఆలయంపై దాడి జరిగింది. ఈ దాడికి పాల్పడిన వ్యక్తి పేపాల్ ద్వారా రూ. 6.7 లక్షలు విదేశాలకు పంపాడు. అంతేకాకుండా, అతను తన వివరాలు ఎవరికీ తెలియకుండా ఉండటానికి వీపీఎన్ సేవలను ఉపయోగించాడు. ఎఫ్ఏటీఎఫ్ ఈ విషయాలను తన రిపోర్టులో తెలిపింది. 2019 పుల్వామా దాడిలో ఈ-కామర్స్ సాయంతో పేలుడు పదార్థాలను సేకరించారని, 2022లో గోరఖ్‌నాథ్ ఆలయంపై జరిగిన దాడి ఘటనలో ఐఎస్ఎస్ నిధులు సమకూర్చడానికి 'పేపాల్', వీపీఎన్‌లను ఉపయోగించారని ఎఫ్ఏటీఎఫ్ తన రిపోర్టులో వెల్లడించింది. ఇలాంటి చర్యలని అరికట్టడం కోసం ఈ కామర్స్ సంస్థలపై దృష్టి సారించాలని కేంద్రానికి ఎఫ్ఏటీఎఫ్ సూచించింది. మరి దీనిపై కేంద్రం ఎలా స్పందిస్తూందో చూడాలి అంటున్నారు.

# యువప్లేయర్ రాధిక విషాదాంతంలో ట్విస్ట్

**హైదరాబాద్, జూలై 11, ( వెలుతురు)**

భారత దేశంలో యువ టెన్నిస్ ప్లేయర్ గా రాధిక యాదవ్ సుపరిచితురాలు. ఈయన వయసు 25 సంవత్సరాలు. పలు దేశీయ, అంతర్జాతీయ టోర్నీలలో పాల్గొంది. తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది. వర్ధమాన క్రీడాకారిణి గా ఎదుగుతోంది. అటువంటి ఈ ప్లేయర్ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. రీల్స్ చేస్తుంది. తన అభిమానులకు ఎప్పటికప్పుడు టచ్ లో ఉంటుంది. అలాంటి ఈమె తన జీవితంలో దారుణమైన ఘటనను ఎదుర్కొంది. అది తన జీవితాన్ని ముగిస్తుందని కలలో కూడా ఊహించలేదు.రాధిక యాదవ్ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండడం ఆయన తండ్రికి మొదటి నుంచి ఇష్టం లేదు. పైగా ఆమె అలా చేయడం ఆయనకు ఏమాత్రం నచ్చడం లేదు. ఇదే విషయంపై అనేక సందర్భాలలో ఆమెతో చెప్పాడు. చర్చించాడు కూడా. సెలబ్రిటీవి సెలబ్రిటీ మాదిరిగానే ఉండాలని.. ఇలా చిల్లర రీల్స్ చేయకూడదని ఆమెను హెచ్చరించాడు. అసలే సెలబ్రిటీ.. ఆపై ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్ కావడంతో రాధికా యాదవ్ తండ్రి మాటలను పట్టించుకోలేదు. పైగా తనకు నచ్చినట్టుగానే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండడం మొదలుపెట్టింది. రీల్స్ చేసింది. చేస్తూనే ఉంది. ఇది ఆమె తండ్రికి ఇబ్బంది కలిగించింది. దీంతో ఆమెను అత్యంత దారుణంగా అంతం చేశాడు. హర్యానా రాష్ట్రంలోని గుర్ గ్రామ్ ప్రాంతంలో ఆమెపై దారుణానికి పాల్పడ్డాడు.. గాయాల తీవ్రతకు ఆమె అపస్మారక స్థితిలోకి చేరుకుంది. గాయాలు విపరీతంగా కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసింది. రాధిక ఉదంతం పోలీసులకు తెలియడంతో ఆమె తండ్రిని అరెస్టు చేశారు..రాధిక తండ్రి ఆమెను టెన్నిస్ వైపు ప్రోత్సహించినప్పటికీ పూర్తిగా స్వేచ్ఛనిచ్చేవాడు కాదు. టెన్నిస్ లో ప్లేయర్లు వెస్ట్రన్ కాస్ట్యూమ్ ధరిస్తారు. ఆ కాస్ట్యూమ్ ధరించడాన్ని రాధిక తండ్రి తప్పు పట్టేవాడు. అలా ఉండకూడదని ఆమెతో వాగ్వాదానికి దిగేవాడు. తండ్రి వ్యవహార శైలి నచ్చకపోవడంతో ఆమె కొన్ని సందర్భాలలో మాట్లాడటం మానేసింది. చివరికి కొన్ని టోర్నీలకు దూరంగా కూడా ఉంది. సోషల్ మీడియాలో రాధిక యాక్టివ్ గా ఉండడం అతనికి ఇష్టం లేకుండా పోయింది. మొదట్లో రీల్స్ చేయకూడదు అని అన్నాడు దానికి రాధిక ఒప్పుకోలేదు. మరోసారి ఆమెను బెదిరించాడు. అయినప్పటికీ రాధిక ఒప్పుకోలేదు. చివరికి ఆమెపై దారుణానికి పాల్పడ్డాడు. వాస్తవానికి ఒకతండ్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఇలా చేయడాన్ని సభ్య సమాజం జీర్ణించుకోలేకపోతోంది.కూతురు ఎదుగుదల చూసి ఏ తండ్రి అయినా సరే కానీ ఇతడేమో ఇలా వ్యవహరించాడు. రీల్స్ చేస్తే అతనికి వచ్చిన ఇబ్బంది ఏమిటో అర్థం కావడం ఆమె ప్రొఫెషనల్ గా టెన్నిస్ ప్లేయర్ పైగా.. ఎన్నో మ్యాచ్ లు ఆడింది . అలాంటి ప్లేయర్ పై కాల్పులు చేపట్టడం అత్యంత దుర్మార్గం. అతడి పైశాచికమైన ప్రవర్తన వల్ల ఓ యువ ప్లేయర్ కన్ను మూసింది. ఇది యావత్ టెన్నిస్ ప్రపంచానికి మాయని మచ్చ అని" నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు.

# మోహన్ భగవత్ 75 ఏళ్ల రిటైర్మెంట్ వ్యాఖ్యలు

**- మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు**

**- భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్**

**న్యూఢిల్లీ, జూలై 11, ( వెలుతురు)**

రాజకీయ నేతలు ఎవరైనా సరే 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలంటూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశ మవుతున్నారు. దీనిపై కాంగ్రెస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించే మోహన్ భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శలు గుప్పించింది. మోహన్ భాగవత్ గత బుధవారంనాడు నాగపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. రిటైర్మెంట్‌పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అభిప్రాయాన్ని ప్రస్తావించారు. 75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే.. మనం ఒక నిర్దిష్ట వయసుకు చేరుకున్నామని అర్థం. అప్పుడు మనం పక్కకు జరిగి.. వేరే వాళ్లు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని పింగ్లే వ్యాఖ్యలను భాగవత్ గుర్తుచేశారు. ఇది కాస్తా నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది సెప్టెంబరుతో ప్రధాని మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే



భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకుని వస్తున్న ప్రధాని మోదీకి ఎలాంటి స్వాగతం లభించిందో చూడండి..! ఈ ఏడాది సెప్టెంబరు 17 నాటికి మోదీకి 75 ఏళ్లు పూర్తవు తాయనే విషయాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ గుర్తుచేస్తున్నారు. కానీ, భాగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏళ్లు నిండుతాయనే విషయాన్ని మోదీ గుర్తు చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు. 'ఒక్క దెబ్బకు.. రెండు పిట్టలు' అంటూ ఎద్దేవా చేశారు. ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే మోదీ రి-టైర్మెంట్ గురించి చర్చ మొదలైంది. అప్పట్లో దీనిపై శివసేన (యూబీటీ-) ఎంపీ సంజయ్‌రౌత్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 10, 11 ఏళ్లలో మోదీ ఎన్నడూ ఈ కార్యాలయానికి రాలేదు. దేశ నాయకత్వంలో మార్పు రావాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటోంది. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని సంఘ్ భావిస్తోందని నాడు రౌత్ వ్యాఖ్యానించారు. అయితే, దీన్ని భాజపా కొట్టిపారేసింది. ఇప్పుడు భాగవత్ వ్యాఖ్యలతో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది.

# ఆపరేషన్ సింధూర్‌పై విదేశీ మీడియా దుష్ప్రచారం

**- భారత్‌పై పాక్ దాడికి ఒక్క ఆధారమైనా చూపగలరా**

**- లక్ష్యాలను ఛేదించడంలో భారత్ అసమాన ప్రతిభ**

**- ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో అజిత్ ధోవల్**

**చెన్నై, జూలై 11, ( వెలుతురు)**

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు. చెన్నైలోని ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో డోభాల్ మాట్లాడుతూ, పాకిస్థాన్ లోపలకు వెళ్లి విజయవంతంగా 9 ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు జరిపిందని, ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని చెప్పారు. ఉగ్రవాదులు ఎక్కడున్నారనే కచ్చితమైన సమాచారంతో ఈ దాడులు జరిపామని చెప్పారు. భారతదేశ ఇంటెలిజెన్స్, కార్యాచరణ కచ్చితత్వాన్ని ఈ మిషన్ చాటిచెప్పిందని అన్నారు. కేవలం 32 నిమిషాల్లో ఈ ఆపరేషన్ పూర్తి చేసినట్టు- చెప్పారు. భారతదేశ వ్యూహాత్మక ఆపరేషన్ విశ్వసనీయతను ప్రశ్నించే వారు భారత్ వైపు నష్టం జరిగిందని చెప్పే ఒక్క ఫోటోనైనా చూపించాలని





సవాలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని అన్నారు. సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను డోభాల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ అది చేసింది.. ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే అత్యంత కచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు. పాకిస్థాన్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని డోభాల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయ న్నారు. పాకిస్థాన్ సైన్యం దిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్-11 బాలిస్టిక్ క్షిపణులను భారత బలగాలు... గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400తో మధ్యలోనే సమర్థమంతంగా పేల్చివేశాయని తెలిపారు.

# మహారాష్ట్రలో భారీగా కేన్సర్ కేసులు

## 3 లక్షల మందిలో 15 వేల మంది

**ముంబై, జూలై 11, ( వెలుతురు)**

మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో వేలాది మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు కలకలం రేపుతున్నాయి. 'సంజీవని అభియాన్' ద్వారా నిర్వహించిన స్క్రీనింగ్‌లో ఈ విషయం వెల్లడైంది. దాదాపు మూడు లక్షల మందికి సర్వే చేయగా, 14 వేల మందికి పైగా కేన్సర్ లక్షణాలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. అయితే, హింగోలిలో ప్రత్యేక కేన్సర్ ఆసుపత్రి ఏర్పాటు ఆలోచన లేదని, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. దేశంలోనే అత్యధిక కేన్సర్ కేసులు నమోదవుతున్న రాష్ట్రాల్లో మహారాష్ట్ర రెండో స్థానంలో ఉంది.మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో వేలాది మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు బయటపడటం కలకలం రేపుతోంది. రాష్ట్ర ప్రభుత్వం 'సంజీవని అభియాన్' పథకం ద్వారా నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షల్లో ఈ విషయం వెల్లడైందని ఆరోగ్య శాఖ మంత్రి ప్రకాశ్ అబిత్కర్ అసెంబ్లీలో ప్రకటించారు. మార్చి 8 నుంచి 2,92,996 మందికి సర్వే చేయగా, 14,542 మందిలో కేన్సర్ వంటి లక్షణాలు కనిపించాయి. స్క్రీనింగ్ పరీక్షల అనంతరం ముగ్గురికి గర్భాశయ కేన్సర్, ఒకరికి రొమ్ము కేన్సర్, ఎనిమిది మందికి నోటి కేన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. కేన్సర్ నివారణకు ప్రత్యేక ఆసుపత్రి లేకపోయినా, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు





గోదావరి జిల్లా బలభద్రపురం గ్రామంలోనూ ఒకే ఏడాదిలో 200 మందికిపైగా కేన్సర్ బారినపడ్డారు.హింగోలి జిల్లాలో కేన్సర్ కేసులను గుర్తించడానికి అధికారులు సంజీవని పథకం ద్వారా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో వేలాది మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు బయటపడ్డాయి. 7000 మందిలో సర్వైకల్, 3,500 మందిలో బ్రెస్ట్, 2000 మందిలో నోటి కేన్సర్ లక్షణాలు ఉన్నట్టు గుర్తించారు. మంత్రి తెలిపిన వివరాల ప్రకారం.. మార్చి 8 నుంచి మొత్తం 2,92,996 మంది మహిళలకు సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో మహిళలకు కేన్సర్ లక్షణాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగారు. వారి సమాధానాల ఆధారంగా 14,542 మంది మహిళల్లో కేన్సర్ తరహా లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు.అయితే, హింగోలిలో మహిళల కోసం ప్రత్యేక కేన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేసే ఆలోచన లేదని మంత్రి స్పష్టం చేశారు. కానీ, వ్యాధి నిర్ధారణ కోసం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, స్క్రీనింగ్‌లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా, జిల్లా ఆసుపత్రులు, మెడికల్ కాలేజీ ఆసుపత్రుల్లో కేన్సర్‌కు చికిత్స అందిస్తామని మంత్రి చెప్పారు. టాటా మెమోరియల్ ఆస్పత్రి నుంచి శిక్షణ పొందిన 'కేన్సర్ వారియర్స్' ప్రతి నెలా నిపుణులతో కలిసి రెండుసార్లు 11 ఆస్పత్రులను సందర్శిస్తారని అసెంబ్లీకి తెలిపారు. ఎనిమిది జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ కీమోథెరపీ కేంద్రాలను ప్రారంభించామని, అన్ని జిల్లాల్లో వీటిని ఏర్పాటు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కాగా, ప్రపంచవ్యాప్తంగా కేన్సర్ మహమ్మారి వేగంగా వ్యాప్తిచెందుతుండటం ఆందోళనకు గురిచేస్తోంది., దేశంలోనే అత్యధికంగా కేన్సర్ కేసులు నమోదవుతున్న ఐదు రాష్ట్రాల్లో మహారాష్ట్ర రెండో స్థానంలో ఉంది. మొదటి స్థానంలో ఉత్తరప్రదేశ్ (2,10,958) నిలిచింది. దీని తర్వాత మహారాష్ట్ర (1,21,717), పశ్చిమ్ బెంగాల్ (1,13,581), బిహార్ (1,09,274) తమిళనాడు (93,536) రాష్ట్రాలు ఉన్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి..

# ఆగని ఒవైసీ కాలేజీల రచ్చ

**- ఇదేం లాజిక్ అంటున్నకమలం నేతలు**

**హైదరాబాద్, జూలై 11, ( వెలుతురు)**

ఆక్రమణలు లేని.. చెరువులు, నాలాలు కబ్జాకు గురికాని నగరంగా హైదరాబాద్ ను రూపొందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకొచ్చారు. హైడ్రా వ్యవస్థకు ఒక పోలీస్ స్టేషన్ కూడా ఏర్పాటు చేశారు. ప్రత్యేకమైన వాహనాలు.. సిబ్బందిని కూడా నియమించారు. ఒకరకంగా హైడ్రా అనే వ్యవస్థ హైదరాబాదులో కీలకంగా పనిచేస్తోంది. ఇప్పటికే అనేక ఆక్రమణలను నేలమట్టం చేసింది. ఇప్పటికే అక్రమ కట్టడాలను పడగొడుతూనే ఉంది. హైడ్రా చేస్తున్న పని వల్ల సమాజం నుంచి సానుకూల స్పందన వస్తోంది. ముఖ్యంగా సంవత్సరాల తరబడి ఆక్రమణలతో విసిగిపోయిన ప్రజలు హైడ్రా రాకతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా అక్రమ కట్టడాలను పడగొట్టడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. హైడ్రా వల్ల హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయిందని గులాబీ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం వల్ల హైదరాబాద్ నగరం సర్వనాశనం అవుతుందని మండిపడుతున్నారు.హైడ్రా కూలగొడుతున్న భవనాలు పేదలవేనని.. మధ్యతరగతి వారివి మాత్రమేనని.. పెద్దల జోలికి హైడ్రా వెళ్లడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఆమధ్య అమీన్పూర్ ప్రాంతంలో హైడ్రా




కొన్ని భవనాలను పడగొట్టింది. ఈ సమయంలో చెరువులను ఆక్రమిస్తే.. అడ్డగోలుగా భవనాలు నిర్మిస్తే చర్యలు తీసుకుంటామని హైడ్రా అధిపతి రంగనాథ్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే ఎంఐఎం అధినేత కాలేజీ వ్యవహారం తెరపైకి వచ్చింది. ఈ విషయాన్ని కాషాయ పార్టీ నాయకులు ప్రస్తావించారు. హైడ్రా అధిపతికి దమ్ముంటే పాతబస్తీలోని సూరం చెరువులో నిర్మించిన ఫాతిమా కాలేజీని పడగొట్టాలని సవాల్ విసిరారు. అయితే దీనిపై హైడ్రా అధిపతి రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన కొన్ని కీలక విషయాలను వెల్లడించారు.ఫాతిమా కాలేజీని ఓవైసీ నిర్వహిస్తున్నారు. అయితే ఇందులో పేద ముస్లిం పిల్లలకు ఉచితంగా విద్యను బోధిస్తున్నారు. అందువల్లే ఈ కాలేజీని కూల కొట్టకుండా ఉంటున్నామని హైడ్రా అధిపతి స్పష్టం చేశారు. ఎంఐఎం అధినేత తన కాలేజీని చెరువు లోతట్టు ప్రాంతంలో నిర్మించినప్పటికీ.. పేద ముస్లిం పిల్లల కోసం కేజీ నుంచి పీజీ వరకు ఈ కాలేజీ నడిపిస్తున్నారని హైడ్రా అధిపతి స్పష్టం చేశారు. పైగా ఈ కాలేజీలో ఎటువంటి ఫీజులు వసూలు చేయడం లేదని.. పదివేల మందికి పైగా ఇక్కడ చదువుకుంటున్నారని తెలంగాణ పేర్కొన్నారు. వెనుకబాటు తనం నుంచి ముస్లిం మహిళలకు ఓవైసీ కాలేజీ విముక్తి కల్పిస్తోందని రంగనాథ్ పేర్కొన్నారు. కాలేజీ కావడం వల్లే దీనిపై చర్య తీసుకోవడానికి ఆలోచిస్తున్నామని రంగనాథ్ పేర్కొన్నారు.మరోవైపు మజ్లీస్ నేతల నుంచి 1000 కోట్ల వరకు ఆస్తులను రికవరీ చేశామని పేర్కొన్నారు. 25 ఎకరాల సరస్సును ప్లాటుగా మార్చిన ఓవైసీ కుటుంబానికి చెందిన సన్నిహితుడి కట్టడాలను పడగొట్టామని రంగనాథ్ పేర్కొన్నారు. రంగనాథ్ చేసిన వ్యాఖ్యల పట్ల భిన్న స్పందనలు వినిపిస్తున్నాయి. ఫాతిమా కాలేజ్ విషయంలో ఉదారత చూపిన మీరు.. మిగతా పేదల విషయంలో ఎందుకు చూపించలేకపోయారని గులాబీ పార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఓవైసీ కాలేజీ మీద చూపించిన ప్రేమ రాళ్లు వేయించేలా చేస్తుందని హెచ్చరిస్తున్నారు..రంగనాథ్ చేసిన వ్యాఖ్యల పట్ల బీజేపీ నాయకులు కూడా మండిపడుతున్నారు. చెరువులో కాలేజీ కట్టి.. విద్యార్థులకు ఉచితంగా చదువు చెబుతున్నామంటే ఎలా? రేపటి నాడు చాలామంది ఇలాగే చెరువులో కట్టడాలు కట్టి.. ఉచితంగా చదువు చెబుతున్నామంటే ఒప్పుకుంటారా? దానికి హైడ్రా అధిపతి సమ్మతం తెలుపుతారా అంటూ బిజెపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఫాతిమా కాలేజీ మీద హైడ్రా అధిపతి క్లారిటీ ఇచ్చిన నేపథ్యంలో.. విమర్శలే అధికంగా వస్తున్నాయి. మరి దీనిపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందనేది చూడాల్సి ఉంది.

## తమన్ స్టూడియోలో ప్రభాస్ సందడి


### రాజాసాబ్సాంగ్స్ కంపోజింగ్‌పై ఆసక్తి

రెబల్ స్టార్ ప్రభాస్, మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజా సాబ్'. హార్రర్, కామెడీ, రొమాంటిక్ కథాంశంతో రానున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి బ్యానర్ పై విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ తమన్ మ్యూజిక్ సిట్టింగ్స్ లో దిగిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే తమన్ అందించిన సాంగ్స్ ప్రభాస్ కు నచ్చలేదని అందుకే స్వయంగా డార్లింగ్ దిగాడని కెమెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్. వాస్తవానికి రాజాసాబ్ సినిమాకు తమన్ ఎప్పుడో సాంగ్స్ కంపోజ్ చేసి ఇచ్చేసాడు. అందులో కొన్ని సాంగ్స్ ను షూట్ కూడా చేసారు. ఆ తర్వాత స్క్రిప్ట్ లో వచ్చిన కొన్ని మార్పుల కారణంగా ముందు కంపోజ్ చేసిన సాంగ్స్ అన్నిటిని పక్కన పెట్టేసారు. ఇప్పుడు మరలా తమన్ తో సాంగ్స్ ను కంపోజ్ చేపిస్తున్నారు. తమన్ అందుకోసం వర్క్ స్టార్ట్ చేసాడు. ఈ నేపథ్యంలోనే తమన్ స్టూడియోకు ప్రభాస్ వెళ్లి సరదాగా కాసేపు ఉండి వచ్చాడు. అంతే తప్ప వర్క్ నచ్చక కాదు. తమన్ సాంగ్స్ ఫినిష్ చేసాక సాంగ్స్ షూట్ చేసేందుకు షెడ్యూల్ ఎ÷-లాన్ చేస్తున్నారు మేకర్స్. తమన్ వర్క్ పట్ల మారుతీ చాలా అండ్ టీ-మ్ హ్యాపీ గా ఉన్నారు. జెట్ స్పీడ్ లో జరుగుతున్న రాజాసాబ్ ఈ ఏడాది డిసెంబర్ 5న థియేటర్స్ లో అడుగుపెట్టనున్నాడు.



## రేణూదేశాయ్ సర్జరీ గురించి నెట్టింట ఆసక్తి

2009లో పవన్ కల్యాణ్‌ను ప్రేమ వివాహం చేసుకున్న రేణు దేశాయ్, అకీరా నందన్, ఆద్య అనే ఇద్దరు పిల్లలకు తల్లయ్యారు. 2012లో వీరి వివాహ బంధానికి బీటలు వారాయి.. విడాకుల అనంతరం రేణు సినిమాలకు కూడా దూరమయ్యారు. అప్పటినుంచి తల్లిగా తన పాత్రను పోషిస్తూ పిల్లలకే ప్రత్యేక సమయం కేటాయించారు. అయితే రేణూ దేశాయ్‌కి సంబంధించిన ఓ వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. రేణూ దేశాయ్ తాజాగా తన ఇన్‌స్టా స్టోరీలో కూతురు ఆద్యతో దిగిన పిక్ షేర్ చేస్తూ.. సర్జరీ తర్వాత నా ముద్దుల కూతురితో కలిసి డిన్నర్ డేట్‌కి బయటకు వెళ్లాను అంటూ క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ పోస్ట్ తర్వాత రేణూ దేశాయ్‌కి సర్జరీ జరగడమేంటి, ఆమెకు ఏమైందని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఇక రేణూ దేశాయ్ దాదాపు 20 ఏళ్ల విరామం తర్వాత రవితేజ నటించిన 'టైగర్ నాగేశ్వరరావు' సినిమాలో నటించారు. హేమలత లవణం పాత్రలో కనిపించినా.. ఆ సినిమా ఫెయిల్ కావడంతో ఆమె మళ్లీ సినిమాలపై ఆసక్తి చూపడం లేదు. రేణు దేశాయ్ ఇప్పుడు జంతు హక్కుల కోసం పోరాడుతున్న ప్రముఖ సామాజిక కార్యకర్తగా మారారు. మూగజీవాల సంక్షేమానికి సొంతగా ఎన్జీవో కూడా ప్రారంభించారు. ఈ సంస్థకు ఉపాసన కొణిదెల అంబులెన్స్ సదుపాయం అందించడం విశేషం. ఇక ఇదిలా ఉంటే రేణ ఇటీవల రెండో పెళ్లిపై ఓపెన్ అయింది. అకీరా, ఆద్యే నన్ను పెళ్లి చేసుకోమని ప్రోత్సహిస్తున్నారు. నువ్వు ఎవరితో హ్యాపీగా ఉంటావో వాళ్లని పెళ్లి చేసుకో అంటున్నారు. మరో రెండేళ్లో నా పిల్లలకి పూర్తి అవగాహన వస్తుంది. అప్పుడు తప్పకుండా ఓ వ్యక్తిని పెళ్లి చేసుకుంటానని పేర్కొంది రేణూ.



## పెళ్లంటే జీవితకాలపు బాధ్యత

### నటి శృతిహాసన్ ఆసక్తికర విషయాలు వెల్లడి

తన వ్యక్తిగత విషయాల గురించి ఎప్పుడూ అభిమానులతో పంచుకునే నటి శ్రుతి హాసన్ పెళ్లి విషయంలోనూ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. పెళ్లిపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. వివాహం అనే ఆలోచన కూడా తనకు భయాన్ని కలిగిస్తుందన్నారు. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడ్డాను. ఆ గుర్తింపును ఓ కాగితం ముక్కతో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుంటుంది. వివాహ బంధాన్ని.. ఆ వ్యవస్థలో ఉన్న విలువలను నేను గౌరవిస్తాను. కానీ, వాటిని ధ్రువీకరించడానికి ఓ చట్టపరమైన కాగితం అవసరం లేదని నా అభిప్రాయం. నా జీవితంలో ఒకసారి నేను వివాహానికి చాలా దగ్గరగా వెళ్లాను. కానీ, అది ముడి పడలేదు. ఇద్దరు మనుషులు ఒక్కటవ్వాలంటే వారి అభిప్రాయాలు కలవాలి. అయినా, పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన విషయం కాదు. అది జీవితకాలపు బాధ్యతని అన్నారు. మరికొన్ని రోజుల్లో 'కూలీ'తో పలకరించనున్న ఆమె.. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. రజనీకాంత్‌తో కలిసి వర్క్ చేసిన అనుభవంతో పాటు తన కెరీర్ గురించి మాట్లాడారు. పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన 'గబ్బర్ సింగ్'లో అవకాశం వచ్చినప్పుడు కొన్ని కారణాల వల్ల నేను నటించలేనని చెప్పాను. హరీశ్ శంకర్ నన్ను ఒప్పించారు. ఆ పాత్రలో నన్ను కాకుండా మరో నటిని ఊహించుకోలే నన్నారు. కానీ, ఆ సినిమా నా కెరీర్ మొత్తాన్ని మార్చేసింది. నేను నటించిన ఎన్నో సినిమాలు మంచి సక్సెస్‌ను సాధించినప్పటికీ తొలి విజయాన్ని ఇచ్చింది మాత్రం తెలుగు పరిశ్రమే. పవన్ ఎప్పుడూ వ్యవసాయం గురించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి గురించే మాట్లాడుతుండేవారు. ఆయనకు రాజకీయ రంగం కూడా సరిపోతుంది.మా నాన్న, రజనీకాంత్ ఇద్దరూ తమిళ ఇండస్ట్రీకి రెండు కళ్ల లాంటి వాళ్లు. రజనీకాంత్ సూపర్ స్టార్. ఇన్ని రోజులు మా నాన్న దృష్టికోణంలోనే ఆయన నాకు తెలుసు. 'కూలీ' సినిమాలో ఆయనతో వర్క్ చేస్తున్నప్పుడు పూర్తిగా తెలుసుకున్నాను. సెట్‌లో ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. తన చుట్టూ ఉండేవాళ్లు కూడా సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. ఆయన ఎనర్జీకి ఎవరూ సరితూగరు. ఆయనతో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇండస్ట్రీలో ఎంతోమంది గొప్ప నటులు ఉన్నారు. ఎవరి ప్రత్యేకతలు వారికి ఉంటాయి. అమితాబ్ బచ్చన్ , కమల్ హాసన్, రజనీకాంత్.. వీరందరినీ ఒకరితో ఒకరిని పోల్చలేం అని శ్రుతి వివరించారు.



## సాయిపల్లవి సీతకి సరిపోదంటూ విమర్శలు

ఇండియన్ సినిమా హిస్టరీలో భారీ బడ్జెట్ తో రాబోతోంది రామాయణ మూవీ. రణ్ బీర్ కపూర్ రాముడిగా, యష్ రావణుడిగా, సాయిపల్లవి సీతగా కనిపిస్తున్నారు. నితేష్ తివారీ డైరెక్షన్ లో వస్తోంది. దాదాపు రూ.900 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను బాలీవుడ్ నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ నిర్మిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ సాయిపల్లవిని పనిగట్టుకుని కొందరు నార్త్ యూట్యూబ్ ఛానెళ్లు, కొందరు బాలీవుడ్ మీడియా వాళ్లు ట్రోల్స్ చేస్తున్నారు. సాయిపల్లవి సీత పాత్రకు సరిపోదంటూ తెగ పోస్టులు పెడుతున్నారు. కాజల్ రావణుడి భార్యగా, రకుల్ శూర్పనకగా నటిస్తున్నారంటూ ఒక ప్రచారం అయితే నడుస్తోంది. దీంతో కాజల్ లాంటి అందమైన భార్య ఉండగా రావణుడు అందంగా లేని సాయిపల్లవి కోసం పరితపించడం ఏంటని వెకిలి పోస్టులు పెట్టేస్తున్నారు. పైగా గో వధ చేసే వారిపై గతంలో సాయిపల్లవి సానుభూతి చూపించింది కాబట్టి ఆమెను సీత పాత్రకు తీసుకోవడం ఏంటని ట్రోల్స్ చేస్తున్నారు. కానీ సాయిపల్లవి సీత పాత్రకు న్యాయం చేస్తుందని ఆమె ఫ్యాన్స్ అంటున్నారు. ఎందుకంటే సీతమ్మ పాత్రలో చేయాలంటే అద్భుతమైన నటన వచ్చి ఉండాలని.. అది సాయిపల్లవికే ఉందంటున్నారు. పైగా ఇతర హీరోయిన్లలాగా సాయిపల్లవి ఎలాంటి ఎక్స్ పోజింగ్, బోల్డ్ పాత్రలు చేయలేదని.. కాజల్, రకుల్ అలాంటి పాత్రలు చేశారని చెబుతున్నారు. సీతమ్మ పాత్రలో చేయడానికి ఉండాల్సిన అన్ని అర్హతలు సాయిపల్లవికి ఉన్నాయంటున్నారు. అందం ముఖ్యం కాదని.. అభినయమే ముఖ్యం అంటూ ఆమెకు మద్దతు ఇస్తూ నార్త్ మీడియాను ఏకి పారేస్తున్నారు.







## రామాయణలో నుమంతుడిగా సన్నీ డియోల్

### తొలి భాగంలో కేవలం 15 నిముషాలు మాత్రమే

బాలీవుడ్ డైరెక్టర్ నితీశ్ తివారి రామాయణాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. 'రామాయణ' పేరుతో ప్రతిష్ఠాత్మకంగా ఇది రూపొందుతోంది. ఇటీవల ఇందులోని పాత్రలను పరిచయం చేస్తూ వీడియోను విడుదల చేయగా దానికి మంచి ఆదరణ లభించింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో హనుమంతుడి పాత్రలో బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ కనిపించనున్నట్లు- టీమ్ అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. రెండు పార్టులుగా రానున్న ఈ సినిమా మొదటిభాగంలో ఆయన పాత్ర నిడివి చాలా తక్కువగా ఉండనున్నట్లు- సమాచారం. 15 నిమిషాలు మాత్రమే కనిపిస్తారట. రెండో భాగంలో ఆయన పాత్రే కీలకం కానున్నట్లు తెలుస్తోంది. పార్ట్ 2లో ఎక్కువసేపు కనిపించనున్నారట. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ ఈ వార్త మాత్రం సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు- తెలుస్తోంది. జటాయువు పాత్రకు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అమితాబ్ బచ్చన్ వాయిస్ ఓవర్ ఇవ్వనున్నట్లు- సమాచారం. శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ సినిమా మొదటిభాగం వచ్చే ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకురానుంది. రెండో భాగం 2027లో విడుదల కానుంది.

## 18నుంచి అమెజాన్ ప్రైమ్‌లోకి కుబేర

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర' ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా జులై 18 నుంచి స్ట్రీమింగ్ కానుంది. గత కొన్ని రోజులుగా దీని ఓటీటీ- విడుదలపై ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటికి చెక్ పెడుతూ.. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ అమెజాన్ ఓ పోస్టర్ విడుదల చేసింది. దేశంలోనే అత్యంత సంపన్నుడైన గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ సీఈవో నీరజ్ మిత్ర (జిమ్ సర్బ్) ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా నిలవాలని కలలు కంటుంటాడు. ఆ కల కోసం ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సాగర్ ప్రాజెక్ట్‌ను వినియోగించుకోవాలనుకుంటాడు. రూ.లక్ష కోట్ల డీల్ కుదుర్చుకుంటాడు. ఆ మొత్తం డబ్బులో రూ.50 వేల కోట్లు బ్లాక్‌లో.. మిగిలిన డబ్బు వైట్‌లో ఇవ్వాలని నీరజ్‌కు సిద్ధప్ప షరతు విధిస్తాడు. ఈ పనిని సమర్థంగా చేయడం కోసం జైల్లో ఉన్న మాజీ సీబీఐ అధికారి దీపక్ తేజ్ (నాగార్జు)ను బయటకు తీసుకొస్తాడు. ఈ పని కోసం దీపక్ బిచ్చగాళ్లను ఎంచుకుంటాడు. ఈ పని పూర్తి కాగానే ఆ నలుగురు బిచ్చగాళ్లను చంపేయాలని నీరజ్ ప్లాన్ చేయగా.. వారిలో ఒకడైన దేవా (ధనుష్) తప్పించుకుంటాడు. మరి వీళ్ల చేతికి దేవా దొరికాడా? తన ఖాతాలో ఉన్న వేల కోట్ల డబ్బును దేవా ఏం చేశాడన్నది మిగిలిన కథ. శేఖర్ కమ్ముల మూవీ కావడంతో ఆసక్తి పెరిగింది. అయితేఅనుకున్నంతగా ఇది సక్సెస్ సాధించలేదన్నది వేరు విషయం.



# రష్యా నుంచి చమురు దిగుమతులు

**- ఓ రకంగా ప్రపంచ ఆర్థికానికి మేలు జరిగింది**

**- కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి**



**న్యూఢిల్లీ,జూలై11( వెలుతురు):**
రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్ ప్రపంచానికి మేలు చేసిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి తెలిపారు. ఓరకంగా భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మేలు చేసిందని అన్నారు. లేదంటే అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఆకాశన్నంటేవని తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం సాగిస్తున్న రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మాస్కో నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై అప్పట్లో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీనిపై భారత్ ఎప్పటికప్పుడు స్పష్టతనిస్తూనే ఉంది. తాజాగా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి దీనిపై మరోసారి స్పందించారు. రష్యా చమురును ఎన్నడూ ఆంక్షల పరిధిలోకి తీసుకురాలేదు. కేవలం దాని ధరపై మాత్రమే పరిమితి విధించారు. ప్రపంచ చమురు సరఫరా గొలుసు ఎలా ఉంటుందన్న వాస్తవం చాలామందికి తెలుసు. రష్యా నుంచి డిస్కౌంట్లో వచ్చిన చమురును భారత్ కొనుగోలు చేయడం వల్ల ప్రపంచ మార్కెట్లకు మేలే జరిగింది. లేదంటే చమురు ధరల మోత మోగేదని పురి అన్నారు. సాధారణంగా రష్యా రోజుకు 9 మిలియన్ బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తోంది. ప్రపంచంలోని అతిపెద్ద ముడిచమురు ఉత్పత్తిదారుల్లో మాస్కో ఒకటి. ఇక, ప్రపంచవ్యాప్తంగా రోజుకు 97 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా అవుతోంది. ఆంక్షల కారణంగా ఇందులో 9 మిలియన్ బ్యారెళ్ల సరఫరా ఒక్కసారిగా ఆగిపోతే.. ప్రపంచ వినియోగంలో 10శాతం తగ్గించు కోవాల్సి వస్తుంది. అది అసాధ్యం. అప్పుడు సరఫరా తగ్గడంతో బ్యారెల్ చమురు ధర 120-130 డాలర్లకు పెరిగేదని కేంద్రమంత్రి వివరించారు. ఎనర్జీ మార్కెట్‌ను అర్థం చేసుకోలేనివారే ఇలాంటి అంశాలపై మాట్లాడతారని ఆయన దుయ్యబట్టారు.

# బలూచీలో 9మంది ప్రయాణికుల కాల్చివేత

**లాహోర్,జూలై11( వెలుతురు):**
బస్సులో ప్రయాణిస్తున్న వారిలో తొమ్మిది మందిని కిందకు దించి దారుణంగా కాల్చి చంపారు. ఈ సంఘటన పాకిస్తాన్‌లోని అల్లకల్లోల బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో చోటుచేసుకుంది. ప్రావిన్స్‌లోని జోబ్ ప్రాంతంలో జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం ప్రయాణీకుల బస్సు నుండి పంజాబ్‌కు చెందిన తొమ్మిది మంది ప్రయాణికులను దింపి.. తిరుగుబాటు-దారులు కాల్చి చంపారని అసిస్టెంట్ కమిషనర్ జోబ్ నవీద్ ఆలం తెలిపారు. క్వెట్టా నుండి లాహోర్‌కు వెళు_న్న బస్సును ఆపి ప్రయాణికుల ఐడి కార్డులను తనిఖీ చేసి.. వారిలో తొమ్మిది మందిని కిందకు దింపి కాల్చి చంపారు. మృతులు పంజాబ్ ప్రావిన్స్‌లోని వివిధ ప్రాంతాలకు చెందినవారిగా గుర్తింపు. తొమ్మిది మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారని ఆయన అన్నారు.

# హెసిఎ అవకతవకలపై లోతైన విచారణ


**- నిందితుల కస్టడీకి సిఐడి పిటిషన్**


**హైదరాబాద్,జూలై11( వెలుతురు):**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో చోటుచేసుకున్న ఆర్థిక అవకతవకలపై సీబీఐ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు 14 రోజుల రిమాండ్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో నిందితులను మరింతగా విచారించాల్సిన అవసరం ఉందంటూ, తెలంగాణ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ)మల్కాజ్‌గిరి కోర్టులో కస్టడీ పిటిషన్‌ను దాఖలు చేసింది. సీఐడీ తమ పిటిషన్‌లో నిందితులను 10 రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని కోరింది. ఈ కస్టడీ పిటిషన్‌పై నేడు మల్కాజ్‌గిరి కోర్టు విచారణ జరిపనుంది. విచారణ అనంతరం కోర్టు తుది తీర్పు వెల్లడించనుంది. హెచ్‌సీఏ వ్యవహారాలపై విచారణ చేస్తున్న సీఐడీ, అసోసియేషన్ పేరుతో భారీగా అక్రమాలు చోటు-చేసుకున్నట్టు- గుర్తించింది. హెచ్‌సీఏకి వచ్చిన నిధుల దుర్వినియోగం, క్లబ్బులకు జరిగిన నిధుల కేటాయింపు, ఖర్చుల తీరును తేల్చే క్రమంలో అనేక అనుమానాస్పద అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రధానంగా హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు జగన్మోహన్ రావు ఈ అవకతవకలకు కీలక సూత్రధారిగా వ్యవహరించినట్టు- అధికారులు భావిస్తున్నారు. బీసీసీఐ, ఐపీఎల్ ఫ్రాంచైజీల నుంచి గత రెండు సంవత్సరాలలో హెచ్‌సీఏకి దాదాపు రూ. 300 కోట్లు- వచ్చినట్టు సమాచారం. ఈ మొత్తంలో ఎన్నికలు, క్లబ్‌లకు నిధుల మంజూరు, ప్రాజెక్టుల కేటాయింపులపై అనేక ప్రశ్నలు నిలుస్తున్నాయి. ఈ అంశాలపై స్పష్టత కోసం సీఐడీ నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించాలని కోరుతోంది. ఈ కేసు నేపథ్యంలో హెచ్‌సీఏలో ఉన్న లోపాలను సమూలంగా పరిష్కరించాలని, ఆటతో నడిచే వ్యవస్థలు పారదర్శకంగా ఉండాలని క్రికెట్ అభిమానులు ఆశిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఐ ఈఆలో అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఐఈఆ కేసు వివరాలు ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ రాసింది. రిమాండ్ రిపోర్టులు, వాంగ్మూలాలు ఇవ్వాలని లేఖలో సీఐడీని ఈడీ కోరింది. సీఐడీ నుంచి వివరాలు రాగానే కేసు ఈడీ నమోదు చేయనుంది.

# కొత్త పుంతలు తొక్కుతున్న ఆవిష్కరణలు

**- జపాన్‌లో అద్భుత ఇంటర్నెట్ ఆవిష్కరణ**

**టోక్యో,జూలై11( వెలుతురు):**
ఆవిష్కరణలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఎప్పుడు ఎలాంటి ఆవిష్కరణలు వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఏఐతో ప్రపంచం అంతా మారిందనుకుంటున్న వేళ అన్నింటా అద్భుతాలు ఆవిష్కృతం అవుతున్నాయి. బుల్లెట్ రైళ్లు, అత్యుత్తమ ఎయిర్‌పోర్టులు చూస్తున్నాం. రోబోలతో మొత్తం ప్రపంచ గతి మారుతోంది. వైద్యరంగంలోనూ ఆవిష్కరణలుకొత్త పుంతలు తొక్కిస్తున్నాయి. ఈ క్రమంలో అధునాతన సదుపాయాల్లో ముందుండే జపాన్ ఇప్పుడు మరో అద్భుతాన్ని ఆవిష్కరించింది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను ఆ దేశ పరిశోధకులు అభివృద్ధి చేశారు. సెకనకు 1.02 పెటాబిట్స్ స్పీడ్‌తో పనిచేసే ఈ ఇంటర్నెట్‌తో.. కేవలం రెప్పపాటులో నెట్‌ఫ్లిక్స్ లైబ్రరీలో ఉన్న డేటా మొత్తాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని నిరూపించారు. అమెరికాలో ఉన్న సగటు ఇంటర్నెట్ కనెక్షన్ల కంటే ఇది 3.5 మిలియన్ రెట్ల వేగవంతమైనదని అంటున్నారు. ప్రత్యేక ఫైబర్ ఆప్టిక్ కేబుల్ సాయంతో జపాన్ ఈ వేగవంతమైన నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసింది. ఇందుకోసం పరిశోధకులు ట్రాన్స్‌మిటర్లు, రిసీవర్లు, 19 లూపింగ్ సర్క్యూట్లను వినియోగించారు. ఈ లూపింగ్ సర్క్యూట్ ఒక్కోటి 86.1 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ లూప్స్ నుంచి సిగ్నళ్లు వెళ్లి డేటాను అందిస్తాయి. దీని సాయంతోనే సెకనుకు 1808 కిలోమీటర్ల దూరం వరకు డేటాను పంపించేందుకు వీలు లభిస్తుందని తెలిపింది. ప్రస్తుతానికి ఈ ఇంటర్నెట్ గృహ వినియోగదారులకు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కన్పించట్లేదు. ప్రభుత్వాలు, డేటా సెంటర్ ఆపరేటర్లు, టెలికాం






సంస్థలు దీన్ని వినియోగించు కునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 6జీ నెట్‌వర్క్, తర్వాతితరం సముద్రగర్భ కేబుళ్లకు ఈ జపాన్ ఇంటర్నెట్ ఓ మోడల్‌గా నిలవనుంది. జపాన్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ తమ వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఇక భారత్‌లోని సగటు ఇంటర్నెట్ స్పీడ్‌తో పోలిస్తే దీని బ్రౌజింగ్, డౌన్‌లోడింగ్ వేగం 16 మిలియన్ రెట్లు ఎక్కువని తెలిపింది. ఎన్‌ఐసీటీలోని ఫొటోనిక్ నెట్‌వర్క్ లాబొరేటరీ టీమ్, సుమితోమో ఎలక్ట్రిక్ అండ్ యూరోపియన్ పార్ట్‌నర్స్‌తో కలిసి జపాన్ ఈ ఇంటర్నెట్‌ను అభివృద్ధి చేసింది. ఈ ఇంటర్నెట్‌తో కేవలం ఒక్క సెకనులోనే ఇంగ్లీష్ వికీపిడియా మొత్తాన్ని 10వేల సార్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. సాధారణంగా ఈ వికీపిడియా స్టోరేజీ 100 జీబీ వరకు ఉంటు-ంది. ఇక, కొత్త ఇంటర్నెట్‌తో ఒక్క సెకనులోనే 8కే రిజల్యూషన్‌తో ఉన్న వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని జపాన్ పరిశోధకులు చెబుతున్నారు.

# ఇంధన సరఫరా స్విచ్‌లో ఆఫ్ అయ్యాయా

**- ఎయిరిండియా ప్రమాదంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం**







**వాషింగ్టన్,జూలై11( వెలుతురు):**
ఎయిర్ ఇండియా విమానం ఏఐ-171 ప్రమాదంలో ఇంధన సరఫరా స్విచ్‌లను ఆఫ్ చేసినట్లు సందేహాలను వ్యక్తంచేస్తూ అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. విమానం గాల్లోకి ఎగిరే సమయంలో స్విచ్‌లు సాధారణంగానే ఉన్నట్లు వాల్‌స్ట్రీట్ చెబుతోంది. అవి ఎలా ఆఫ్ అవుతాయనే విషయాన్ని నిపుణులు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. వీటిని ఉద్దేశపూర్వకంగా ఆపారా..? తిరిగి ఆన్ చేయడానికి ప్రయత్నించారా అనే అంశాన్ని వారు స్పష్టంగా చెప్పలేకపోతున్నారని వెల్లడించింది. స్విచ్‌లు ఆఫ్ అయితే మాత్రం ర్యాట్ ఎందుకు యాక్టివేట్ అయిందో చెప్పే అవకాశం ఉంది. అమెరికా అధికారుల అంచనాలను ఉటంకిస్తూ ఈ విషయాన్ని వెల్లడించింది. విమానంలోని జీఈ సంస్థకు చెందిన రెండు జెట్ ఇంజిన్లు సక్రమంగానే పనిచేస్తున్నట్లు పేర్కొంది. ఇంధనం సరఫరా చేసే స్విచ్‌లు ఆఫ్ అయి ఉంటాయని అమెరికా నిపుణులు అభిప్రాయపడుతున్నట్లు- పేర్కొంది. దీంతో టేకాఫ్ అయిన వెంటనే హఠాత్తుగా విమానం థ్రస్ట్‌ను కోల్పోయి ఉండొచ్చని పేర్కొంది. సాధారణంగా విమానం ఇంజిన్లను స్టార్ట్ చేయడం లేదా షట్‌డౌన్ చేయడానికి, కొన్ని అత్యవసర సందర్భాల్లో రీసెట్ కోసం వాడుతుంటారు. మరోవైపు భారత్‌కు చెందిన ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రస్తుతం దీనిపై దర్యాప్తు చేస్తోంది. ప్రాథమిక నివేదిక అతిత్వరలో విడుదల కావచ్చన్న అంచనాలు ఉన్నాయి. అమెరికా నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ ప్రస్తుతం భారత దర్యాప్తునకు సహకారం అందిస్తోంది. అయితే, భారత ప్రభుత్వం ఇతర దేశాలకు డేటాను షేర్ చేయడంలో అభిప్రాయబేధాలున్నట్లు- వాల్‌స్ట్రీట్ చెబుతోంది. ఈ ప్రమాదంపై అమెరికా అధికారులు ఆ పత్రికతో మాట్లాడుతూ విమానం మోడల్, లేదా జీఈ ఇంజిన్లతో దుర్ఘటనకు సంబంధం లేదని దర్యాప్తు సూచిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు ఎఫ్ఏఏ లేదా బోయింగ్, జీఈలు ఎటువంటి సర్వీస్ బులెటిన్‌ను విడుదల చేయలేదన్నారు. మరోవైపు వైమానిక రంగానికి చెందిన పత్రిక 'ది ఎయిర్ కరెంట్' కూడా ఈ ప్రమాద దర్యాప్తు మొత్తం ఇంధన కంట్రోల్ స్విచ్‌ల చుట్టూనే తిరిగినట్లు పేర్కొంది. దర్యాప్తు ముందుకుసాగే కొద్దీ చేరే కొత్త సమాచారంతో ఈ అంచనాలు, అభిప్రాయాలు మారుతుంటాయని వెల్లడించింది. ఈ ప్రమాదంపై ఇప్పటివరకు జరిపిన విశ్లేషణ, దర్యాప్తు ఆధారంగా ఏఏఐబీ ప్రాథమిక నివేదిక రూపొందించింది. దాన్ని కేంద్ర పౌరవిమాన మంత్రిత్వశాఖతో పాటు సంబంధిత ఇతర అధికారులకు సమర్పించినట్లు ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. జూన్ 12న ఈ దుర్ఘటన చోటుచేసుకోగా.. ఆ మరుసటిరోజే ప్రమాదంపై దర్యాప్తునకు ఏఏఐబీ ప్రత్యేక కమిటీని ఏర్పాటు-చేసింది. దీనికి ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ జీవీజీ యుగంధర్ నేతృత్వం వహిస్తుండగా.. ఏవియేషన్ మెడిసిన్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నిపుణులు, అమెరికాకు చెందిన నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు నిపుణులు సభ్యులుగా ఉన్నారు. ప్రమాదానికి గురైన విమానం నుంచి సేకరించిన బ్లాక్‌బాక్స్‌లను ఏఏఐబీ ల్యాబ్‌కు తరలించారు. అందులోని డేటాను విజయవంతంగా డౌన్‌లోడ్ చేసి ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు.

## వైద్య కళాశాల విద్యార్థినులకు వేధింపులు

**- బాధ్యులైన ఉద్యోగుల సస్పెన్షన్..**

**- క్రిమినల్ కేసులు నమోదు: కలెక్టర్ వెల్లడి**

**కాకినాడ,జులై 11( వెలుతురు):**
రంగరాయ వైద్య కళాశాలలో వైద్య కళాశాల విద్యార్థినులకు వేధింపుల కేసులో తోణ చర్యలకు దిగారు. బాధ్యులైన ఉద్యోగుల సస్పెన్షన్..వేటుపడింది. వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేశారు. రంగరాయ విద్యార్థినులకు లైంగిక వేధింపుల ఘటనలో బాధ్యులను సస్పెండ్ చేశామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టామన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌తో కలిసి కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 9న కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్‌కు ఓ విద్యార్థిని నుంచి మెయిల్ వచ్చింది. నలుగురు వేధిస్తున్నారని 50 మంది విద్యార్థినులు ఫిర్యాదు చేశారు. బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లో ఉన్న కల్యాణ్ చక్రవర్తిపై ఎక్కువ ఫిర్యాదులు అందాయి. వాట్సప్‌లో అసభ్య మెసేజ్‌లు, వ్యాఖ్యలు చేస్తున్నట్లు గుర్తించాం. కొంతమంది విద్యార్థులతో మాట్లాడి నప్పుడు కల్యాణ్ చక్రవర్తితో పాటు- జమ్మిరాజు, గోపాలకృష్ణ, ప్రసాద్ పేర్లు కూడా వచ్చాయి. వారిపైనా చర్యలు తీసుకున్నాం. వారిని సస్పెండ్ చేసిన అనంతరం విచారణ చేపట్టాం. కళాశాలలో గతంలో ఇలాంటివి జరిగాయా? అనే కోణంలో విచారించాం. వేధింపులపై మెయిల్ పంపిన విద్యార్థినిని అభినందిస్తున్నాంఅని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ఘటనపై శుక్రవారం ఉదయం నుంచి మూడు ఫిర్యాదులు అందాయని ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. వన్‌టౌన్ పీఎస్‌లో 2, టూటౌన్‌లో ఒక ఫిర్యాదు వచ్చిందన్నారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టినట్లు- తెలిపారు.

## కల్తీకల్లు బాధితుల్లో కిడ్నీ పేషెంట్లు

**- కిడ్నీలు పనిచేయని వారు 9మంది**

**- హెల్త్ బులిటెన్ విడుదల చేసిన నిమ్స్**

**హైదరాబాద్,జూలై11( వెలుతురు):**
కల్తీకల్లు కారణంగా చికిత్స పొందుతున్న బాధితుల హెల్త్ బులిటెన్‌ను నిమ్స్ వైద్యులు విడుదల చేశారు. చికిత్స పొందుతున్న వారిలో కిడ్నీ బాధితులు సంఖ్య పెరుగుతోందని.. కిడ్నీ పనిచేయని వారి సంఖ్య 9 మందికి చేరిందని తెలిపారు. మరో ఇద్దరు బాధితులకు కూడా డయాలసిస్ చేయాల్సి పరిస్థితి ఉన్నట్లు- వెల్లడించారు. చికిత్స పొందుతున్న వారిలో 11 మంది ఆరోగ్యంగా నిలకడగా ఉన్నట్లు- వైద్యులు వెల్లడించారు. ఇంకో 12 మందిని అబ్జర్వేషన్లో ఉంచి చికిత్స అందిస్తున్నామని బులిటెన్లో పేర్కొన్నారు. కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు- తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని(గురువారం) తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు- చెప్పారు. మంగళవారం కూకట్‌పల్లి పరిధిలోని పలు కల్లు కాంపౌండ్‌లలో కల్తీకల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.

**(ఆధ్యాత్మిక చింతన )**

# అహంకారమే పతన హేతువు !



**తిరుమల,జూలై11( వెలుతురు):**
ప్రతి వ్యక్తీ గొప్పవాడు కావాలని కలలు కంటుంటాడు. కొందరు విశేషంగా ధనం సంపాదించి, తాము గొప్పవారమనే భ్రమతో గర్విస్తారు. మరికొందరు హోదా లభించగానే అధికార దర్పం, అహంకారం ప్రదర్శిస్తారు. ఇది సహజం. కానీ, అందరికన్నా గొప్పవాడు కావాలని కొందరు ఆరాటపడతారు. అలా కావటానికి చేతనైన అన్ని రకాల విధానాలూ అనుసరిస్తారు. అడ్డదారులు తొక్కుతారు. అవినీతికి సిద్ధపడతారు. అనాయాసంగా, నిస్సంకోచంగా అబద్ధాలు ఆడతారు. ఇది కూడా ఆధిక్యతాభావం వల్లనే!కొందరు తమకంటే అందరూ తక్కువ స్థాయిలోనే ఉండాలని కోరుకుంటారు. తమకన్నా ఎవరు మించిపోతున్నా భరించలేరు. అసూయతో కుమిలిపోతారు. వారిమీద కక్షగా ఉంటారు. అవకాశం లభిస్తే, ఏదో విధంగా, తమకన్నా అధికులకు అపకారం చేస్తారు. వారికి కష్టనష్టాలు కలిగినప్పుడు, లోలోపల సంతోషపడుతూ, పైకి కపట సానుభూతి ప్రకటిస్తారు. దుర్యోధనుడికి సుయోధనుడు అనే మరొక పేరు ఉంది. నిజానికి అతడు అసూయాధనుడు. పాండవుల ఔన్నత్యాన్ని, ఆధిక్యతను సహించలేక పోతుండేవాడు. బాల్యం నుంచే పాండవుల పట్ల అసూయ, ద్వేషం కలిగి ఉండేవాడు. అసూయ అగ్ని వంటిది. ద్వేషమూ అంతే.ఏ కర్ర నిప్పు ఆ కర్రనే కాల్చినట్టు, ఎవరు అసూయాపరులో, వారినే అసూయాద్వేషాలు దహిస్తాయి. ఇది నిత్య సత్యం.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com